
# ఆంధ్ర సచిత్ర వారపత్రిక





28-7-78
75 పైసలు


యుగపురుషుడు
సినిమాస్కోప్ & ఈస్ట్‌మన్ కలర్
సి.అశ్వనీదత్ B.Sc.
కె.బాపయ్య

# ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.




# బూస్ట్

## మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మోసేందుకు ... ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి. అందుచేతనే ప్రతి ఉదయం మీరు బూస్ట్ సేవించాలి

... మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం ముఖ్యంగా పనిలోను, ఆటల్లోను అదనంగా శక్తిని వెచ్చించే ... ఇది కావాలి

దానికే బూస్ట్ తయారైనది ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారుచేసింది

సంపూర్ణమైన ... కలిపిన బూస్ట్ మీకు పరిపూర్ణంగా శక్తినిస్తుంది ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారాయింది

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకు ..., ఇటువంటి మరి ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి

అంతేకాదు బూస్ట్‌కి మీ కుటుంబమంతా కూడా ఇష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన ఉన్నాయి. బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు విచిత్రమైన మార్గం—ప్రతీ రోజూ

రెండు సైజులలో లభిస్తుంది

## 'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B-4575-TEL-1

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]

శుక్రవారం : 28-7-'78
కాళయుక్తినామ సం. ఆషాఢ బ. ...

**సంపుటము 71 : సంచిక 45**

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడిప్రతి వెల 75 పైసలు

**ఆంధ్రపత్రిక కార్యాలయము**
గాంధీనగరం, విజయవాడ—520 003


## విషయానుక్రమణిక

# ఉత్తరాలు

## అట్టమీద బొమ్మ

ఈవారం 7-7-78 ఆంధ్రపత్రిక వారపత్రిక ముఖచిత్రం నూతన నటి రాజీ ఎంతో సహజంగా అందంగా వుంది పెద్దకళ్ళు. ఎఱ్ఱని పెదవులు. తళుక్కుమనే తెల్లని పలువరుస, ఎత్తయిన వక్షోజాలు, దృఢమైన బాహువులు నున్నగా పాలరాతిలా వున్న పొత్తికడుపు. చిన్నగవ్వలో రాజీ (బొమ్మ) ఎంతో బాగుంది.

అంబవిల్లి కొండలరావు, (పార్వతీపురం.)

* * *

23-6-78 మీ (మా) ఆంధ్రపత్రికపైని ముఖచిత్రం సంగీతతో చూడముచ్చటగా ఉన్నది "మోహనరూపం" సీరియల్ బాగున్నది కథలు వరవాలేదు కార్టూన్‌లు ఎప్పుడు వస్తాయి. మిమ్ములను అభినందిస్తున్నాం పత్రికతో

వి. వెంకటేశ్వరరావు (పెద్దిపాలెము)

## సీరియల్

యమలేశ్వరపు ఉషారాణిగారు వ్రాసిన "వర్షం కురిసిన రాత్రి" పాఠకులకు మధ్య మధ్య కొంత ఇంట్రెస్టు కలిగించినా కథ ఎట్టెట్టుగా. అంతా ఆంగ్ల వుంది ప్రధాననాయకుడయిన మనోరంజన్‌ను. పిన్నిగారు, అన్నగారు అందరూ "కొంత మొద్దు" అని అదేపనిగా అనటం, అతను అంత గాంధీలా వహించటం మనోరంజన్ ఈ నటిన యుగంలో అసహజం, అతిశయోక్తి. మనోరంజన్ కోమలిని చెల్లెలుగా భావించటంలో అర్థం లేదు. అలా భావిస్తూ పలికి పదే పదే చూసినట్టు రచయిత్రి వ్రాయటంలో అర్థం లేదు. అందుకే ముగింపు పాఠకుల హృదయాల కింత తృప్తి కలిగించలేదు. పాఠకుల మనస్తృప్తిని మన్ననలను పొందాలంటే ఉషారాణిగారు వాస్తవానికి దగ్గరగా వుండేటట్లు తమ రచనలు చేయాలి.


రాజా అప్పారావు, (పాలూరు.)

* * *

30-6-78వ తేది ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం 'పుష్పవిలాసం' ఈ నాటి పత్రికకు వెలుగును ప్రసాదించింది. యమలేశ్వరపు ఉషారాణిగారు రచించిన సీరియల్ 'వర్షం కురిసిన రాత్రి' చివరివరకు చాలా రసవంతంగా సాగింది. రచయిత్రి మేము అనుకొన్నట్లుగానే సీరియల్ ముగించారు. నా అభినందనలు. ఈ వారం 'చిలుకలు', 'సరోజ' ఈ రెండు కథలు బాగున్నాయి. హైదరాబాదు నోటుబుక్కు శీర్షిక ద్వారా శ్రీ తిరుమల రామచంద్రరావుగారు చాల చక్కటి విషయాలు తెల్పుతున్నారు. రామలక్ష్మి గారి జవాబులు ఎప్పట్లాగా ఉన్నాయి—


వేమూరి వెంకటేశ్వర శర్మ (విశాఖపట్నం)

(50వ పేజీ చూడండి)



# తులసిపుష్పం

కొడాలి సాంబశివరావు




స్కూల్లో అడుగు పెడుతూనే "గుడ్ మార్నింగ్ టీచర్!" అంటూ ఎదురొచ్చిన తులసిని చూసి నవ్వుతూ విష్ చేసింది జలంధర. రోజు మాదిరి సంచి లోంచి గులాబి పువ్వు తీసి ఆమెకిచ్చాడు. పువ్వు అందుకుంటూ ఆప్యాయంగా నవ్వింది ఆమె. ఆ నవ్వుకు వాడు పరవశించి పోయాడు 'అబ్బ! టీచర్ ఎంత బాగా నవ్వుతుంది...' తేనెకన్న తియ్యగా, వెన్నెల కన్న చల్లగా నవ్వుతున్న టీచర్ కేసి తృప్తిగా చూశాడు తులసి.

"ఏది మరిచినా, పువ్వు తేవడం మాత్రం మర్చిపోవు—" ప్రేమగా వాడి నుదురు ముంబించింది. ప్రతి దినం క్రమం తప్ప కుండా వాడు పువ్వు తెస్తాడు. ఆ పువ్వు టీచర్ సిగలో అందంగా నిలుస్తుంది టీచర్ అలంకరించుకుంటే వాడికేదో సంబరం. జలంధర చాలా అందంగా వుంటుంది. గుండ్రని సిగలో గులాబీ నిలిస్తే మరింత అందంగా కనిపిస్తుంది వాడి కళ్లకు.

మొదట్లో ఓరోజు అడిగింది - 'రోజూ పువ్వు తెస్తున్నావు ఎక్కడివి?" అని.

"మా పెరట్లో పూస్తున్నాయి టీచర్. మా యింట్లో పెట్టుకునేవాళ్ళు లేరు. తాతయ్యే తీసికెళ్ళమంటాడు అదేం చిత్రమో మీ కోసమే అన్నట్లు రోజూ కో పువ్వు మాత్రమే పూస్తుంది."

వాడి మాటలకు ఆమె నిండుగా నవ్వుతుంది. గులాబీలంటే ఆమెకు అమిత మక్కువ. అవి తెచ్చిస్తున్న తులసి మీద కూడా అభిమానం పెరగ సాగింది క్రమ క్రమంగా.

ఓ రోజు మామూలుగా పువ్వు తీసుకుని టీచర్ కోసం స్కూలు గేటువద్ద నిలుచున్నాడు తులసి. ఆవేళ ఎందుకో టీచర్ రావడం ఆలస్యమయింది. ఫస్ట్ బెల్లు కొట్టేరు అందరూ అసెంబ్లీ హాలు వేపు వెళ్ళసాగరు. తులసి మాత్రం టీచర్ కొరకు ఎదురు చూస్తూ అక్కడే నిలబడ్డాడు. చాలా సేపు ఎదురుచూసి నిరాశపడిపోయాడు. మనస్సంతా దిగులుగా అయిపోయిందివాడికి. మరో రెండు నిముషాలు అలాగే రోడ్డు మీదకు చూస్తూ నిలుచున్నాడు. ఇంతలో వసంత టీచర్ అటుగా వచ్చి వాడిని చూసింది.

"ఎందు కిక్కడున్నావ్?" అని కోపంగా ప్రశ్నించి, ఏదో గుర్తుకు వచ్చిన దానిలా పెదవి నొక్కగ, క్రూరంగా నవ్వింది.

"ఓ .. నీ ప్రియురాలికోసం ఎదురు చూస్తున్నావా?" అంటూ పకపక నవ్వింది. ఆమె మాట్లాడే దేమిటో పదేళ్ళ తులసికి పూర్తిగా అర్థం కాలేదు. కాని జలంధర టీచర్ని గురించి ఏదో చెడ్డగా అంటుందని గుర్తించాడు. ఆమె నవ్వు చూసి అసహ్యమేసింది వాడికి—

'ఛీ ఎందుకలా పళ్ళు బయట పెట్టి వికారంగా నవ్వుతోంది? అదే జలంధర టీచర్ నవ్వితే ఎంత చల్లగా వుంటుంది!' జలంధర నవ్వినా, నడిచినా ఆమె ఏంచేసినా వాడి కళ్ళకు తృప్తిగా అందంగా వుంటుంది.

అదేదో జోక మాదిరి తన మాటలకు తానే పగలబడి నవ్వుతోంది ఆమె.

"ఏమిటి అంతగా నవ్వుతున్నావ్? మాకూ చెప్పు అదేదో - పాలు పంచుకుంటాం—" అంటూ మిస్ మరీచిక, శ్రీమతి అనసూయ అక్కడకు వచ్చారు.

వసంత నవ్వుతూనే తులసిని చూసింది.

"ఏమోయ్ తులసీనాథ్! నీ దేవత ఇంకా రాలేదా?"

"మహాతల్లికి ఎన్ని పెత్తనాలో! ఎంత మందితో పరిచయమో! తెమిలి రావద్దూ పాపం—" మిస్ మరీచిక వ్యంగ్యంగ అంది.

"చేసేది శివపూజలు దూరేది... అన్న సామెతలా పూజలూ పునస్కారాలు వెలగ బెడుతోంది స్పైగా"

"అదంతా లోకం కోసం చేసేనటన—"

"నిజమే! అసలు భాగోతం ఎవరికి తెలీనిది. నిన్న ఏమయిందంటే......"

"ఏంజరిగిందేమిటి! " శ్రీమతి అనసూయ మాటల్ని మధ్యలోనే అందుకుంది ఆసక్తిగా వసంత.

"మావారు ఓస్నేహితునితో కలసి పిక్చర్ కెళ్ళారట ఈ మహాతల్లి స్టైలుగా తయారయి ఎవడ్నో వెంటబెట్టుకుని వచ్చిందట సినిమాకు మావార్ని చూసి తప్పుకుందట మావారి కెందుకో అనుమానంకలిగి చూస్తే మధ్యలోనే "లేచి పోయిందట—" లేచిపోయిందన్న పదం నొక్కి పలుకుతూ చెప్పింది.

"అలగేం! ఇంతకూ అవిలాస పురుషుడెవరో?"

"ఎవడైతేనేం? మోజుతీర్చుకునేందుకు"

"అవున్లే పాపం! కట్టుకున్నవాడు మోసం చేస్తే లోకం గొడ్డుపోయిందా? గింతకుతగ్గ బొంత ఎవరో ఒకరు దొరుకుతూనే వుంటారు".

"మనకెందుకులే- వెళ్ళాంపదండి సెకండు బెల్ కూడా కొట్టారు." అంటూ ముందుకు దారి తీసింది శ్రీమతి అనసూయ.

"పదండి— " అంటూ చటుక్కున తులసి చేతిలోని పువ్వులాక్కుని వాసన చూస్తూ వెళ్ళిపోయింది వసంత. అనుకోని ఈ సంఘటనకు నిర్ఘాంతపోయాడువాడు. తన అమూల్యసంపదనెవరో దోచుకు పోతున్నట్టు విలవిల్లాడి పోయాడు.

"టీచర్! టీచర్..." అంటూ జాలిగా వెంట బడ్డాడు.

"ఏంటోయ్ వెధవగోల- బెల్లు కొట్టారు క్లాసుకు వెళ్ళు—" అని గదిమింది. అయినా విన్లేదు వాడు. "అది జలంధర టీచర్ కోసం తెచ్చింది మీకు కావాలంటే రేపు తెస్తాను. ఇవ్వండి టీచర్—" అంటూ ప్రాధేయపడ్డాడు

"బోడిపువ్వు తీసుకెళ్ళు" విసురుగా నేలకేసి కొట్టి చరాచరా వెళ్ళిపోయింది గులాబి రెక్కలూడి,ధూళిలోపడిపోయింది. అరికాళ్ళల్లో మేకులు దిగినట్టు అల్లల్లాడి పోయాడు తులసి. చటుక్కున పువ్వు అందుకుని మట్టి దులిపేడు ప్రయోజనం లేకపోగా మరిన్ని రెక్కలూడిపోయాయి. అందమైన జలంధర టీచర్ సిగలో గుబాళించవలసిన గులాబి ధూళిపాలైపోయింది. కన్నీళ్ళ పర్యంతరమయినాడు వాడు వసంత టీచర్ మీద పట్టరాని ఉక్రోషం—కోపం వచ్చేసాయి టీచర్ అన్న గౌరవం కూడా లేకుండా లోలోనే కసిగా తిట్టిపోశాడు. క్లాసుకు వెళ్ళ బుద్ధికాక, స్కూలు కెదురుగా బయట ఆవరణలో వున్న చెట్టుకింద కూర్చున్నాడు దిగులుగా. ఇవ్వాళ టీచర్‌కి పువ్వు ఇవ్వలేక పోయానే, అన్న దిగులు వాడిని క్రుంగ దీస్తుంది. టీచర్ ఎందుకు రాలేదో నన్న ఆదుర్దా కూడా మరో ప్రక్క పుండులా సలుపుతోంది.

మధ్యాహ్నం స్కూలు వదిలే దాకా చూసాడు. ఆదుర్దాను అణుచుకోలేక నేరుగా టీచర్ ఇంటికే వెళ్ళాడు "టీచర్...టీచర్! అంటూ నెమ్మదిగా తలుపు తట్టాడు. జవాబు రాలేదు. కొన్ని క్షణాలు తటపటాయించి, దగ్గరకు చేరవేసి వున్న తలుపుల్ని నెట్టుకునిలోనికివెళ్ళాడు. జలంధర మంచం పై పడుకుని ఏదో ఫోటోని తదేకంగా చూస్తుంది. ఆమెకళ్ళనిండానీళ్ళు! గుండెల్ని పిండేస్తున్న దుఃఖంతో వీగిపోతూ పిచ్చి చూపులు చూస్తోంది...

"టీచర్..." దగ్గరగా వెళ్ళి పిలిచాడు తులసి ఆమె ఉలిక్కిపడి తేరుకుంది వెంటనే కళ్ళు తుడుచుకుని నవ్వింది మృదువుగా— కాదు పిచ్చిగా—టీచరెందుకో ఏడుస్తుందని పసిగట్టాడు వాడు అప్రయత్నంగా వాడి చూపులు ఫోటోపై నిలిచాయి. దాన్ని చూసి ఆశ్చర్యంతో దిమ్మెరపోయాడు. అర్థం కాని వాడిలా టీచర్ కేసి చూసాడు. ఫోటో వాడికందించి లేచి కూరుంది ఆమె వాడి ఫోటోను వింతగా పరికించసాగేడు


'సందేహంలేదు అది తన ఫోటోనే! టీచర్‌కి తన ఫోటో ఎలా వచ్చింది? రూపు రేఖలన్నీ తనలాగేవున్నాయి. ఫోటోలో వున్న దుస్తులు తనెప్పుడూ తొడుక్కో లేదే? ఈ ఫోటోచూసి టీచర్ ఏడ్చింది ఎందుకు? ఎవరిదీ ఫోటో?' ఎన్నో ఆలోచనలు ఒక్కుమ్మడిగా దాడి చేసాయి వాడి మస్తిష్కంపై.

ఆమె నవ్వింది. వాడి ఆలోచనలు పసిగట్టిన దానిలా

"ఫోటో బావుందా?" తలూపేడువాడు.

"అచ్చు నీలానే వుంది కదూ!" అవును న్నట్టు తలాడించాడు.

"అది మా అబ్బాయి రవి ఫోటో—" భారమైన నిట్టూర్పు వెలువడింది ఆమె నుండి.



"అంటే, మీకు పెళ్ళయిందా టీచర్? మొగుడెవరు ఎక్కడున్నాడు?"

'తనకి తెలీకుండా టీచర్కి పెళ్ళెప్పు డయింది? ఈ ఫోటోలో వున్న అబ్బాయి టీచర్ కొడుకట. మరి టీచరెప్పుడూ ఒంటరిగానే వుంటుందే? ఎవరూ రారేమిటి? మొన్న టీచర్ ఎవరితోనో సినిమాకు వెళ్ళిం దట. ఎవరతను? తనెప్పుడూ చూడలేదే? పోనీ టీచర్ని అడిగితే? ఊహూం... బావుం డదు-' వాడి చిన్నారి బుర్రలో టీచర్ని గురించి ఎన్నో సందేహాలు- ప్రశ్నలు.

ఆ తరువాత వాడి సందేహాలు తీరుస్తూ తన కథ చెప్పింది వాడి కర్థమయ్యేవిధంగా—

* * *

కొన్ని కొన్ని జీవిత సత్యాలు అతి ఆల స్యంగా బోధపడతాయి. జలంధరకు కూడా శంకర్ విశ్వాసఘాతుకంతో ఎన్నో విషయాలు అవగాహన అయ్యాయి. తాను నడిచింది తప్పు మార్గమని అప్పుడే తెలిసింది. దిద్దు కోలేని తప్పిదం చేసింది తను. పూడ్చలేని అగాధం ఏర్పడింది అప్పటికే.

మనసా, వాచా నమ్మిన శంకర్ వెంట వచ్చేసింది కన్నవాళ్ళను కాదని. ఫలితంగా పదుగురిలో పలచనయింది. నమ్మినవాడు సర్వస్వాన్ని దోచుకుని పరాభవించేడు లోకా నికి లోకువయింది. ఎన్నో వికృత హాసాలు గునపాల్లా గుచ్చాయి. ఎన్నో వ్యంగ్యాలు అంతరంగాన్ని తూట్లు పొడిచాయి. మరెన్నో కళ్ళు వెంటాడి వేధించాయి. అయినా చెదిరిపోలేదు. పిరికి దానిలా పారి పోలేదు. ఎన్నో క్లిష్టతరమైన పరిస్థితు లకు ఎదురు నిలిచి పోరాడింది. ఎందుకు? జీవితంపై మమకారం చంపుకోలేక కాదు. తనలో రూపు దిద్దుకుంటున్న బిడ్డకోసం మాతృమూర్తిని కావాలన్న వాంఛతో! తన వలపు పంటను కనులారా కాంచాలని, ఆశతో ఎదురీదింది. జీవితంతో పోరాడింది.

మమతల్ని రంగరించి పోసింది కంటి పాపకన్న మిన్నగా కాచుకుంది. వాడి భవి ష్యత్తు జాజ్జ్వల్యమానంగా ప్రకాశించాలని కలలు గన్నది. తన చీకటి బ్రతుకున కాంతి రేఖగా భాసిస్తాడని కాంక్షించింది. విశ్రాం తిలేకుండా శ్రమించింది. కన్న తల్లి ప్రేమ సుధారసాన్ని అస్వాదిస్తూ చిట్టిపలుకులతో తప్పటడుగులతో, ఏపుగా పెరుగుతున్న ఆ బిడ్డను చూడలేక దుర్విధి కళ్ళల్లో నిప్పులు

# తులసి పుష్పం

చిమ్మరించుకున్నది భయంకర వికటాట్ట హాసం చేసింది. ఫలితంగా పదేళ్ల రవికి అప్పుడే నూరేళ్ళు నిండాయి.

కన్నతల్లి మమతల్ని త్రుంచుకుని- బంధ నాలను తెంచుకుని ఆమె ఎదలో బడబాగ్ని రగిల్చి- ఆమె జీవితం చీకటి ఎడారి చేసి వెళ్ళిపోయాడు రవి. కదిలిపోయిన స్మృతుల్ని మరచిపోదామనుకున్నది. కానీ, ఏ ఆశతో జీవించాలో తెలీలేదు. అయినా మొండిగా ప్రాణ మున్నంతవరకూ బ్రతకాలనుకుంది. ఈ జీవితంలో ఇంకెన్ని తమాషాలు జరుగ నున్నాయో చూద్దామనుకున్నది. దృఢ విశ్వ యంతో టీచర్ ట్రైనింగ్ పూర్తిచేసింది. మనసును విజ్ఞాన పథాలవేపు మళ్ళించింది. తనకు తెలిసింది పదుగురికీ పంచాలను కున్నది. అదే తన జీవిత పరమావధిగా

పై వారమే!

**రాగద్వేషాలు**

సీరియల్!

ఎంచుకున్నది. అందుకు ఆమె చిన్ననాటి నేస్తుడు జయంత్ ఎంతో దోహదంచేశాడు. అదే ఆశయంతో ముందుకు నడిచి ఉద్యోగం సంపాదించుకున్నది.

కానీ, ఎక్కడకెళ్ళినా తన దురదృష్టాన్ని ఎత్తి చూపుతూ — తన తప్పిదానికి శిక్ష వ్యత్తున్న— సూటి పోటి మాటలు, వ్యంగ్య విసుర్లు— అసహ్యకరమైన ఛలోక్తులు! విని విని మనసు— వెదడు మొద్దుబారి పోయాయి. రానురాను వాటికి అలవాటు పడిపోయింది. ఎవరేమనుకున్నా తనను కాదనుకుంది.

ఇలాంటి తరుణంలో— టీచర్గా ఆ స్కూల్లో చేరిన కొంది దినాలకు తులసిని చూసింది. హృదయం వేగంగా స్పందించింది! మదిలో ఏమూలనో దాగిన మాతృప్రేమ ఉప్పెనలా పొంగింది. తులసిలో తన కొడుకు

రవి పోలికలుండడం వలన మరింత అనురాగం ఏర్పడింది. దానికి తోడు తన కిష్టమైన గులాబి తెచ్చిస్తూ 'టీచర్' అంటూ అభి మానంగా వెంటపడే వాడి మమతకు కట్టు బడి పోయింది.

మాటలకందనిది, నిర్వచింప వదమెలేనిది వారి రాగబంధం

* * *

ఆరోజు యధాలాపంగా స్కూలుకు వచ్చింది జలంధర రోజులా గేటువద్ద తులసి కనిపిం చలేదు హెచ్. యం గది ముందు చాలా మంది టీచర్స్- పిల్లలు గుమిగూడి వున్నారు ఏమిటోనని అటుగా నడిచింది జలంధర.

గుంపు మధ్య బిక్కచచ్చి, అవమానంతో సిగ్గులో తలొంచుకుని నిలుచున్నాడు తులసి. ఓ నలభై ఐదేళ్ళ వృద్ధ స్త్రీ మొరటుగా వాడిచెవి మెలిపెడుతూ గట్టిగా లిట్టిపో స్తుంటే హెచ్. యం ఆమెను వారిస్తూ— "ఆండాళ్ళమ్మగారు! మీరూరుకోండి. వాడి విషయం నేను తేలుస్తాను. మరోసారి అలాంటి పనులు చెయకుండా దండిస్తాను. మీరు వెళ్ళిరండి—" అని అడ్డుకునే వాడి రెక్క పుచ్చుకొని తనగదిలోకి తీసికెళ్ళింది.

"మాయదారి చచ్చినోడు! చెట్టంతా నాశనం చేసాడు పీడిచేతులిరిగిపోను- పూచిన పువ్వుల్నా తెంపేశాడు. ఈ సారి ఆవేపుకురా కాళ్ళు రెండూ విరగ్గొట్టి పొయ్యిలో పెడ తాను..." తిట్టుకుంటూ వెళ్ళిపోయిందామె.

విషయమేమిటో సరిగ్గా బోధపడక నిర్విణ్ణురాలైంది జలంధర. ఇంతలో బెల్లు కొట్టడంతో ఎవరి క్లాసులకు వారు వెళ్ళి పోయారు. జలంధర కూడా అన్యమనస్కం గానే క్లాసుకు వెళ్ళింది. లెస్సన్ మొదలెట్ట బోయే సరికి హెచ్. యం గారి వద్దనుండి పిలుపొచ్చింది తన సందేహాల్ని ప్రక్కకునెట్టి లేచి వెళ్ళింది.

"కూర్చో—" కుర్చీచూపింది హెచ్. యం.

అప్పటికే స్టాఫంతా వచ్చి కూర్చున్నారు. తులసి సిగ్గుతో తలదించుకుని ఓ మూలగా కూర్చున్నాడు ఎందుకోవాడినలా చూస్తుంటే ఆమె మనస్సు కలుక్కుమంది 'వీడు చేసిన నేరమేమిటి? ఆమె తిట్టుకుంటూ వెళ్ళింది— ఎవరామె?' అని అనుకుంది.

"జలంధరా! వీడు నీకు బాగా తెలుసను కుంటాను—" హెచ్. యం ప్రశ్న. ఆమె

ఏందుకలా ప్రశ్నిస్తుందో అర్థం కాలేదు జలంధరకు. మౌనంగా తలూపింది.

"ప్రతిరోజూ వీడు నీకు గులాబి పువ్వు తెచ్చిస్తున్నాడు కదూ?"

'అవునన్నది. స్టాఫంతా తననే చూస్తున్నారు గుచ్చి గుచ్చి.

"ఆ పూలు ఎక్కడ నుండి తెస్తున్నాడో తెలుసా?"

"ఈ ప్రశ్నలు ఎందుకేస్తున్నారో తెలుసుకోవచ్చా?" ఎదురు ప్రశ్నవేసింది జలంధర.

"తగిన కారణముండబట్టే అడుగుతున్నాను. నీకోసం వీడు దొంగతనం చేసాడు. దీనికి సమాధానం?" తీక్షణతతో ఆమె కను బొమలు ముడిపడ్డాయి.

"ఏమిటి తులసి దొంగతనం చేసాడా! ఇంపాజిబుల్! వాడెన్నడూ అలాంటి పనులు చేయడు—" నమ్మలేక పోతుంది జలంధర.

"ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ విషయం నీకు తెలీదంటే మేము ఆశ్చర్యపోవాలిగానీ నీవెందుకంత తెల్లబోతావు?"

'అంటే ఏమిటి? నీకు తెలిసే దొంగతనం జరిగిందనా? తనకు తెలిసినంత వరకూ తులసి చాలా మంచివాడు. దొంగతనం చేయాల్సిన ఖర్మ వాడికేం పట్టింది? ఇంతకూ ఏం చేసాడు?' అని అనుకుని— "మీభావం నాకర్థం కాలేదు" పొడిగా అన్నది.

"అర్థమయ్యేలా విప్పి చెప్పమంటావా? అయితే విను. వీడికి తల్లిదండ్రులు లేరు. ఎవరో ముసిలివాడు పెంచుకుంటున్నాడు. అతను ముష్టి తెచ్చి వీడ్ని చదివిస్తున్నాడు. ఒక పూట తింటే మరో పూటకు తిండి లేనివాళ్లు. అలాంటి వాడు నీకు రోజూ గులాబి తెచ్చిస్తున్నాడు. ఎలా తేగలుగుతున్నాడో నీ వెప్పుడైనా ఆలోచించావా?" క్షణం ఆగి కోపంగా చూస్తూ "నీ వెందుకు ఆలోచిస్తావు? చక్కగా పువ్వు సింగారించుకుని స్టైల్‌గా ఫోజులు కొడుతున్నావు. ఇది దేవాలయం కన్న పవిత్రమైన స్థలమని, పెద్దల్ని చూసి పిల్లలు నేర్చుకుంటారన్న ఇంగితం నీ కున్నదా?" అని అన్నది.

జలంధర ముఖం మ్లానమయింది.

బాధ్యతగల ఉన్నతాధికారి అలా నీచంగా అసహ్యకరంగా, నిజా నిజాలు యోచించకుండా, ఎదుటి మనిషిని— సాటి వుద్యోగిని అన్న వివేకం లేకుండా స్టాఫు ముందు దుమ్మెత్తి పోస్తుందని ఊహించలేదు తను.

ఆమె మనస్సు మూగగా రోదించింది. గొంతు పెగల్లేదు ఎందుకో—కానీ, ఆత్మాభిమానం ఊరుకోనీలేదు— బుస్సున పొంగి పైకి వచ్చింది.

"నిజా నిజాలు తెలుసుకోకుండా నిందారోపణలు చేయడం వివేకవంతుల లక్షణం కాదు. తులసిని గురించిన వివరాలు మీరు చెప్పేదాకా నాకేమీ తెలీదు. పెరట్లో పూస్తున్నాయి పెట్టుకునే వాళ్ళు లేరని తెచ్చిస్తుంటే తీసుకున్నాను. పది పైసలు పెట్టి పువ్వు కొనుక్కోలేని గతిలేనిదాన్ని కాదు. వాడు అభిమానంతో తెచ్చిస్తుంటే కాదన

లేక తీసుకుంటున్నాను అంతకు మించి నాకేమీ తెలీదు. దొంగతనంగా ఎవరివో తెంపుకొస్తున్నాడని నేనెలా ఊహించగలను? వాడలా చేస్తున్నాడని నేనేమన్నా కల గన్నానా?'' తీవ్రంగా ప్రశ్నించింది. జలంధర మాటలు హెచ్. యంగారి కోపాన్ని రెచ్చ గొట్టాయి.

"వాడెవరో నీకు తెలీదంటే హాస్యాస్పదమే! కల్లబొల్లి మాటలతో కప్పిపుచ్చుతున్నావ్. వాడిని ఆపనికి పురిగొల్పింది నీవే! వాడిబుద్ధి పెడదారిన మళ్ళించి వాడిని చెడగొట్టింది నీవే. నీవు తెమ్మనందే వాడెందుకు తెస్తాడు? అంత అగత్యమెందుకు ఏర్పడుతుంది —దొంగ చాటుగా పూలు తెంపుకు రావడానికి? ఈనాడు ఇద యింది రేపు మరొకటి..."

"చాలించండి మీమాటలు!నిరాధారమైన మీ ఊహలతో ఎంత సంస్కార హీనంగా మాట్లాడు తున్నారో అర్థమవుతుందా? ఆడవారైవుండి పువ్వుల విషయంలో— నా మాట వినిపించుకోకుండా నన్నెందు కింతగా అవమాన పరుస్తున్నారో ఇప్పుడర్థమయింది. సరే, అవన్నీ నావ్యక్తిగత విషయాలు. వాడినినేనే తెమ్మన్నానో, లేక వాడే తెచ్చాడో-నాకూ—వాడికీ తెలుసు. మీలాంటి వాళ్లకు చెప్పినా అర్థం కాదు. నా విషయాల్లో జోక్యం చేసుకుని నిందించే హక్కు, అధికారం ఎవరికి లేదు. చెప్పండి—స్కూలుకి సంబంధించిన వరకు నా నేరమేమిటో?'' జలంధర మాటలకు హెచ్.యం దెబ్బతినే అయింది.

"నీతి నియమాలు లేనిదానవు. విద్యాబుద్ధులు నేర్పి మేధావులుగా తయారు చేయవలసిన పిల్లల్ని పెడత్రోవ పట్టించి వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నావ్. నీలాంటి వారికిక్కడ స్థానంలేదు. నిన్ను సస్పెండ్ చేస్తున్నాను—''

"మీకాశ్రమ అక్కర్లేదు. నేనే రిజైన్ చేస్తున్నాను. చివరిగా నాదొక్కమాట! మీవంటి బుద్ధిహీనురాలి వద్ద ఇన్నాళ్ళు పని చేసినందుకు సిగ్గుపడుతున్నాను. అవివేకంతోనూ, అహంకారంతోనూ, ఇంకెప్పుడూ ఎదుటివాళ్లను బాధించకండి. సంస్కారం నేర్చుకోండి. అప్పుడే మీరు ఉత్తమ ఉపాధ్యాయినిగా రాణించ గలేది.

# తులసిపుష్పం

నన్నే—'' చరచరా అక్కడనుండి లేచి వెళ్లిపోయింది జలంధర.

హెచ్. యం. గారి ముఖం పాలిపోయింది.

మిగతా టీచర్స్ ముఖాలు అదోలా మారి పోయాయి. వారి ముఖాల్లో తాండవించేది విచారమో, ఆనందమో, తెలీడం లేదు.

* * *

పై సంఘటన జరిగిన రెండో రోజు తులసి ఎప్పటిలా గులాబీ తీసుకుని టీచర్ ఇంటికి వెళ్లాడు. వాడిని చూస్తూనే కోపాన్ని నిగ్రహించుకోలేక పోయింది

**మూడు ముళ్లు**

— కాణిపాకం లింగన్న

ఒకటవ ముడి—
గంగా యమునల సంగమం.
రెండవ ముడి—
మన మిద్దరు మన కిద్దరు.
మూడవ ముడి—
త్రికరణ శుద్ధివైపు జీవన గమ్యం.
అద్వైత ప్రేమాను భూతికి,
స్త్రీ పురుష సమైక్యత,—
ఆత్మ పరమాత్మల
ఏకత్వ సాధన చిహ్నం.
అందుకే—
మూడు ముళ్ళు
జీవన సార్థక సాధనం.

జలంధర. 'వీడి వలననే గదా తను నల్గురిలో అవమానింపబడింది—' అన్న భావన ఆమెలోని వివేకాన్ని నశింప జేసింది.

"సిగ్గులేదూ! మళ్లీ ఎందు కొచ్చావు? ఎక్కడ దొంగతనంచేసి తెచ్చావు?'' తీక్షణంగా చూసింది.

వాడు దెబ్బతిన్న పక్షిలా బెదురుగా చూసాడు.

"టీచర్! మీరు కూడా నన్ను...''

వాడేదో చెప్పాలనుకున్నాడు. మధ్యలో అడ్డుకుంది. "నోర్ముయ్! రాస్కెల్...'' వాడి చెంప 'ఛెళ్లు' మంది, గిర్రున కళ్లలో నీళ్లు తిరిగాయి.

"దేన్నయినా సహిస్తానుగాని, దొంగతనాన్ని, అబద్ధాన్ని సహించలేను. వెధవపనులు చేసి నన్ను తలెత్తుకోకుండా చేసావు వెళ్ళు నీముఖం నాకు చూపించకు—'' ఆవేశంతో ఊగిపోయింది. ఆమె కళ్ళు జ్యోతుల్లా మండుతూ, క్రోధాగ్నిని రాలుస్తున్నాయ్.

ఆ విధంగా టీచర్ని ఎన్నడూ చూడ లేదు వాడు. దుఃఖం ఉప్పెనలా ముంచుకు వచ్చింది. జాలిగా గులాబిని చూస్తూ మెల్లని స్వరాన అర్థించాడు—

"టీచర్... ఇంకెప్పుడూ తేను. ఈ ఒక్కసారికే తీసుకోండి...''

"తీసికెళ్లి చెత్తకుండీలో పారెయ్యి. ఇంకెప్పుడూ ఈ వేపుకురాకు. వెళ్ళు... నీకే చెప్పేది...నీముఖం చూస్తేనే పాపం—'' వాడి మాటలు వినిపించుకోకుండా బయటకు గెంటి భళ్ళున తలుపేసేసింది.

ఆక్షణం నుండి ఎడతెరిపి లేని ఆలోచనలతో—ఉద్వేగంతో నలిగి పోయిందామె. గుండె నొప్పి ఎక్కువై మంచం పట్టింది. ఈ వారం దినాలు నిద్రాహారాలు లేకుండా క్రుంగి పోయింది. చిన్ననాటి మిత్రుడు జయంత్ రోజూ వచ్చి పోతున్నాడు. అతడూ ఆ ఊర్లోనే పని చేస్తున్నాడు. జలంధర అంటే అతనికి వల్లమాలిన అభిమానం. సొంత చెల్లిలా ప్రేమించు తున్నాడు. డాక్టర్‌కి చూపి మందులు తెచ్చాడు. ఏ మందులూ ఆమెనుమార్చలేకపోతున్నాయ్. మానసికంగా బాగా క్రుంగి నీరసించి పోయింది. జయంత్ ధైర్యం చెబుతూ ఓదార్చుతున్నాడు.

ఎన్ని మందులు తిన్నా, ఎన్ని శాంత వచనాలు విన్నా—అనుక్షణం ఆనాటి సంఘటన— తన దూషణ వాక్యాలు, తులసి జాలి చూపులు కళ్ళముందు కదిలి వెంటాడి వేధిస్తున్నాయ్. ఈవారం దినాలు తులసి ఆ వేపుకు రానేలేదు.

అలా పరుషంగా వాడిని నిందించి కొట్టినందుకు తన్నుతాను తిట్టుకుంది. వాడి పసి మనసు ఎంతగా తల్లడిల్లి పోతుందో నని దిగులుతో క్రుంగిపోసాగింది. ఆవేశం తగ్గాక తన్ను తాను విమర్శించుకుంది.

'వాడు దొంగతనంగా పూలు తేవాల్సిన అగత్యం ఏమి కల్గింది? తనకోసమేగదా! తాను పువ్వు తీసుకోనేమోనని అలా అబద్ధం కల్పించిచెప్పాడు. ఎందుకు? తను పువ్వు తీసుకోకపోతే వాడికెందుకు బాధ? తనమీద ఎంత అభిమానం లేనిదే వాడలా చేస్తాడు?

ఇలా జరగడానికి పరోక్షంగా తానే కారణం, మంచి మాటలతో చెప్పాల్సింది — అలా చేయడం 'తప్పని' వాడు తెలుసుకునేలా నచ్చ జెప్పాల్సింది తను తొందరపడింది. ఆ క్షణంలో ఏ మహమ్మారి తన నెత్తిన కూర్చుందో చేయి కూడా చేసుకుంది.'

ఆవేశం, వివేకాన్ని నశింప జేస్తుందన్న సత్యం ఆమె స్వానుభవంలో తెలుసుకుంది.

'తులసి ఏమయినాడు? ఆరోజు నుండి రానేలేదు. తను తిట్టినందుకు మనసు కష్టపెట్టుకున్నాడేమో? వాడికి ఎవరూ లేరట. ఎవరో ముసలాయన పెంచుకుంటున్నాడట. ఆ విషయం వాడెప్పుడూ చెప్పలేదు. తనూ అడగలేదు. చాలాసార్లు మాటల సందర్భంలో 'టీచర్... మీరు అచ్చం అమ్మలా వుంటారు' అని పరవశంగా చూసేవాడు తనవేపు. తను నవ్వి ఊరుకునేదే గానీ, వాడి మాటలోని లోతయిన భావాన్ని గ్రహించలేకపోయింది ఆలోచిస్తుంటే ఇప్పుడర్థమవుతుంది. వాడి చేతల్లోనూ, మాటల్లోనూ, వ్యక్తమైన మాతృప్రేమ! తల్లిప్రేమకు నోచుకోని అభాగ్యుడు. తనను చూసి 'అమ్మ'గా ఊహించుకుని వుంటాడు. అందుకేనా అంత ప్రేమగా పూలుతెస్తుంది? తులసీ...! ఎక్కడున్నావయ్యా? నేనెంత పాపాత్మురాల్ని వెన్నలాంటి నీ మనస్సును —మమతను గ్రహించలేక కర్కశంగా తూలనాడేను. నీ గుండెల్లో పొంగుతున్న మమకారం నాకు బోధపడలేదయ్యా ఇన్నాళ్లూ... నా పాపానికి నిష్కృతిలేదు. భగవాన్! నన్నెందుకంత కఠినురాలిగా చిత్రించావ్...' అని కన్నీరు మున్నీరుగా విలపించింది.

ఆపైన గుండెనొప్పితో స్పృహతప్పింది.

సాయంత్రం దీపాలు పెట్టేవేళ మగతగా కనులు తెరిచింది.

బయట ఎవరో పిలుస్తూ తలుపు తడుతున్నారు. నెమ్మదిగా లేచి తూలుకుంటూ వెళ్లి తలుపు తెరిచింది. ఎదురుగ్గా ఓ అరవైఏళ్ల వృద్ధుడు.

"ఎవరయ్యా నీవు?" కళ్లు చిట్లించి ప్రశ్నించింది జలంధర.

"మీరేనా జలంధర టీచర్" రుద్ధ కంఠంతో ప్రశ్నించాడా వృద్ధుడు.

"అవును" అర్థంగాక బదులిచ్చింది.

తన భుజంపై గుడ్డ కప్పి పడుకో బెట్టిన అబ్బాయిని దింపి క్రిందగా పడుకో బెట్టాడు. ఆమె విభ్రాంతితో చూడసాగింది ముఖంపై గుడ్డ తొలగించాడు అతను.

"తులసీ!!" కెవ్వున అరిచింది ఆముఖం చూడగానే.

"అవునమ్మా తులసే! మీతులసే!!మీరు కోపగించుకున్నారని బెంగతో తల్లడిల్లి మంచంపట్టి ప్రాణం తీసుకున్నాడు. తల్లి ప్రేమకు దూరమయి, మీపై మాతృ ప్రేమను పెంచుకుని, మిమ్మొక దేవతగా ఆరాధిస్తున్న వాడిని దొంగనుచేసి తిట్టి కొట్టి చంపారు—"

"వాడు దొంగ కాదమ్మా! ఆ అండాళ్ళమ్మే దొంగది. మా ప్రక్కింటావిడ ఆ అండాళ్ళమ్మ. చెట్లు పెంచుతుంటూ మా వాడిచేత నీళ్లు పోయించుకునేది. లంకంత పెరడులో నాటిన కూర పాదులకు, పూల మొక్కలకు నీళ్లు పోసేవాడు. 'ఒరే పూలు నీకేరా!' అంటే పొంగిపోయాడు. రోజా మీకు పూవు ఇచ్చాడు. మీపై ఆరాధన అర్థమైన అసూయాపరుల మాటలకు మసలున్న అండాళమ్మ స్కూలుకి వచ్చి వాడిపై రిపోర్టు చేసింది. వాడు దొంగన్నా బాధ పడలేదు. కానీ మీ మాటలకే వాడు చచ్చాడు—"

ఆ మాటలు ఆమెకు గునపాల్లా గుచ్చుకున్నాయ్.

గాయపడిన గుండెల్ని ఊపేశాయ్. అసలే బలహీనంగా వున్న ఆమెగుండె గుబగుబలాడింది. ఆమె కేమీ కనిపించడంలేదు— వినిపించడంలేదు.

"బాబూ... తులసీ!!" ఒక్కసారి బిగ్గరగా అరిచి, నిర్జీవంగా వున్న తులసిపై వాలిపోయింది జలంధర.

"తులసీ! బాబూ...ఎక్కడ నీవు? వస్తున్నా...ఆగు. నేనూ వస్తున్నా-కన్నా ఆగు. ఈ అమ్మ నీకోసం వస్తుంది తండ్రీ ఆగు"...

'అమ్మా! ఇక్కడే.. ఇక్కడేవున్నాను. నీవెంటే —నీనీడలా—'

విధి వేరు చేసినా, ఆ రెండు హృదయాలు కలుసుకున్నాయ్ ఆలోకంలో—



## ఛాంపియన్ మహిళ

29 ఏళ్ల సోవియట్ యువతి స్వెత్లానా సవిత్స్కాయా విమానయానంలో కొత్త ప్రపంచ స్పీడు రికార్డు స్థాపించింది. సోవియట్ ఇ-133 జెట్ విమానంలో చేసిన వెయ్యి మైళ్ళ ప్రయాణంలో ఈ కొత్త రికార్డు సృష్టించింది. 200 కిలోమీటర్ల దూరాన్ని గంటకు 2333 కిలోమీటర్ల సగటు వేగంతో విమానాన్ని నడిపి, ఆ తదనంతరం గంటకు 2600 కిలోమీటర్ల వేగాన్ని పుంజుకుని [illegible] వేగాన్ని అధిగమించింది.

విమానాన్ని వేగంగా నడపడంతోపాటు ప్యారాషూటింగ్, ఎయిరోబాటిక్స్, జెట్ ప్రొపెల్డ్ ఫ్లైయింగ్‌లలో కూడా ఎన్నో విజయాలు సాధించింది, కొత్తకొత్త రికార్డులు సృష్టించింది.

16వ ఏట స్వెత్లానా ఫ్లైయింగ్ క్లబ్‌కి దరఖాస్తు పెట్టుకున్నప్పుడు, 'నువ్వు మరీ చిన్నపిల్లవు' అని సభ్యత్వం ఇవ్వలేదు. అయినా ఆమె తన పట్టుదల వదలలేదు చిన్నతనం నుంచి విమానంలో పైలెట్ సీటులో కూచొని ఆకాశంలో విహరిస్తున్నట్టు కలలు కనేది. చివరికి ఆమె కలలు ఫలించాయి. ఆమె నడిపిన మొదటి విమానం సి.ఎస్-2. ప్యారాచూట్ జంపింగ్‌లో ఆమె అనతికాలంలో అత్యంత ప్రతిభ సంపాదించింది.

బ్రిటన్‌లోని హాలావింగ్టన్ ఎయిర్ బేస్ నుంచి ప్రపంచ విమానయాన ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. అందులో స్వెత్లానా పాల్గొంది. అప్పటికి ఆమె వయస్సు 21. వున్న అనుభవం 300 గంటల విమానయానం. ఈ పోటీలో అమెరికాకు చెందిన మహిళా ఛాంపియన్ ఎమ్ గఫినెసు అవలీలగా ఓడించి స్వెత్లానా ప్రపంచ మహిళా ఛాంపియన్ పదవిని సంపాదించింది. *







[illegible]



## 28–7–1978 శుక్రవారం మొదలు 3–8–1978 గురువారం వరకు

# వారఫలం

—మహేష్

**మేషం :–** ప్రయోజనసంగల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం :–** వృత్తివ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ముందు ఉపయోగించగల వ్యక్తులను కలుసుకొంటారు. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

**మిధునం:–** మీ తాలూకు వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఉద్యోగంలో కార్య భారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

**కర్కాటకం:–** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**సింహం:–** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాంస్కృతిక కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు–దైవ కార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

**కన్య:–** అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల:–** ఫలితంలేని శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో రావలసిన డబ్బు అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాలలో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:–** భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. భాగస్వామ్య వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళనకు గురికాగలరు. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

**ధనుస్సు:–** అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

**మకరం:–** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

**కుంభం:–** మీ మంచి తనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. స్త్రీలకు–బంధుమిత్రులను కలుసుకొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

**మీనం:–** రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ కార్యక్రమాలు [illegible] ఉంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

## గమనిక

మా పాఠకులు, రచయితలు తమ రచనలు, ఉత్తరాలు పంపేటప్పుడు తపాలా రేట్లు జూన్ 1 నుంచి మారినవి అన్న విషయం గుర్తించాలి. ఉదాహరణకి "బుక్ పోస్టు" రేటు యిప్పుడు యిరవై పైసలు. ఈ విషయం గమనించ కోరుతున్నాము. —సం.

## పెద్దకథ రెండవ భాగం



హరికృష్ణ ఇబ్బందిగా బుర్ర గోక్కున్నాడు "చంపేశారు! నా పాటలు ఏవీ కూడా రికార్డెడ్‌గా అంటూ గాసి లేవు. కంపోజ్ చేస్తున్నప్పుడు ఎదురుగుండా ఏం కనబడితే... అంటె ఏ పిన్ ఏ కాయితం మీద పడితే ఆ కాయితంమీద రాసేస్తాను. అది పూర్తవగానే దానిమీద శ్రద్ధ పోతుంది. అలాగే ఎన్నోకాయితాలు పోయాయి. ఒక్కోసారి శద్ద ఎక్కువైతే ఆ కాయితాలు ఎక్కడ తుడిచేస్తారోనని నా రూం తుడవనివ్వను కూడా. ఒక సారి అలాగే రూం నిండా చెత్త పేరుకుపోతే మా అమ్మగారు ఒళ్ళు మండి శుభ్రంగా దులిపించేశారు."

"అయితే పొద్దున్నే మీ రూమ్ తుడిచే కొత్తమనిషి వస్తే బోలెడు సాహిత్యం స్వంతం చేసుకోవచ్చన్నమాట" హాస్యంగా అంది ప్రేమ.

"అదేం లేదండోయ్. నాగది అసలు రోజూ తుడవనివ్వనుగా నేను. ఎవర్నీ అసలు కాలు పెట్టనీయను. అందుకే అది ఎప్పుడూ భూతాల గదిలా ఉంటుంది."

హరికృష్ణ హఠాత్తుగా లేచాడు. "బాబోయ్! కొంచెం సేపేనన్నారు. గంట సేపైగా కూర్చుండిపోయాను" అన్నాడు వెళ్ళటానికి ఉద్యుక్తుడవుతూ.

ప్రేమకు అసంతృప్తిగా అనిపించింది "రమ్మనగానే లోపలికి వచ్చినందుకు చాలా థాంక్స్. మీకెప్పుడు రావాలనిపిస్తే అప్పుడు రావచ్చు. మా ఇంటి తలుపులు మీ కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి"

హరికృష్ణ సూటిగా చూశాడు; "ఓ విషయం చెప్పమన్నారా? నేను ఎవరింటికి సాధారణంగా వెళ్ళను. అలాంటిది మొదటి సారిగా మీ ఇంటికి వచ్చి ఇంతసేపు నాకు తెలీకుండానే కూర్చుండిపోయాను. ఇంత చనువుగా, ఇంత దగ్గరగా ఎవరితోనూ మాట్లాడిన గుర్తు లేదు. అసలు నిలకడలేని నన్ను ఇంతసేపు కూర్చోబెట్టగలిగారంటే మరి అది మీ గొప్పతనమై ఉండాలి. నాకు వీలైనప్పుడల్లా తప్పకుండా వస్తాను. మరి ఇంక సెలవిప్పిస్తే..."

హరికృష్ణ వెళ్ళిపోయాడు.

ఎవరు ఎందుకు ఎప్పుడు పరిచయం అవుతారో, ఆ పరిచయ ప్రభావం జీవితం మీద ఎలాంటిదో ఒక్క కాలానికే తెలుసు.

హరికృష్ణ పరిచయం ప్రేమ జీవితంలో విశిష్టమైన మార్పు తీసుకువచ్చిందనే చెప్పాలి. హరికృష్ణను చూడకముందు పాటల వల్ల అంకురించిన అభిమానం, అతన్ని చూశాక పరిచయం ఏర్పడ్డాక మొలకెత్తి కొమ్మలువేసి పూలు పూయసాగింది. ఆ దినదినం ప్రేమ హృదయం మొగ్గగా ఉన్న

బి. సాయిప్రభ

# ప్రేమించు ముక్కలై...

ప్రేమ సుమాన్ని, పువ్వుగా వికసింపచేసి స్వర్గాన్ని చవి చూపిస్తోంది. ప్రేమ అనే ఆ భావం మనసులోకి రానంతవరకూ పర్వాలేదు. కాని అది ప్రవేశించాక ఆపటం ఎవరితరం?

తనకు తెలీకుండానే హరికృష్ణ రాక కోసం ఎదురు చూడటం ప్రేమ దినచర్యలో ఒక భాగం అయింది. ఆ దారిని వెంట వెళ్ళటం సంభవిస్తే హరికృష్ణ కూడా ప్రేమ ఇంటిముందు రావటం అలవాటు చేసుకున్నాడు. సాయంత్రం 5-30 అయినా కాలేజిలోనుండి ఏవో ప్రయోగాలు చేస్తూనో, లైబ్రరీలో చదువుతూనో ఉండిపోయే ప్రేమ ఇప్పుడు క్లాస్ అయిపోగానే హరికృష్ణ ఎక్కడ వచ్చి వెళ్ళిపోతాడోనని ఎక్కడా ఆగకుండా హడావిడిగా ఇంటికి పరిగెత్తుకుని వచ్చేస్తోంది.

ప్రేమలోని ఈ మార్పుకి సుధారాణి పరిహాసం చేస్తోంది "నన్ను పూర్తిగా మర్చిపోయావు ప్రేమా! యూగాట్ నా

ఫ్రెండ్స్. విసిహ్స్, త్వరలో గుడ్‌న్యూస్ చెప్తావనుకుంటాను.''

ప్రేమ నవ్వి ఊరుకుంది.

జెట్ వేగంతో పరుగెడుతున్న ప్రేమ జీవితంతో పందెం వేసుకుని కాలం కూడా పరుగెత్తుతోంది. పాత కాలెండర్లు మార్చి కొత్త కాలెండర్లు తగిలించారు. కాలంతో పాటు ప్రేమ, హరికృష్ణల స్నేహం కూడా బాగా అల్లుకుపోయింది. పేరు పెట్టి సంబోధించేవరకు వచ్చింది వాళ్ళ ఆత్మీయత ప్రతిరోజూ కొన్నిగంటలు కూర్చుని కబుర్లు చెప్పుకోకపోతే పిచ్చెక్కినట్లుంది ప్రేమకు. ఒక్క రోజు ప్రేమ కనబడకపోతే ఏదో కోల్పోయినట్లనిపిస్తుంది హరికృష్ణకి.

అతను గాయకుడు, ఆమె శ్రోత. ఆమె చిత్రకారిణి అతను విమర్శకుడు. ఆమె రచయిత్రి, అతను పాఠకుడు!

పోయిన సంవత్సరం కాలేజ్ డే సెలబ్రేషన్స్‌కి ప్రేమ వేయించిన డ్రామాలు, డాన్సులు చాలా పేరు తెచ్చుకున్నాయి. అందుకని ప్రిన్సిపాల్ ఈ సంవత్సరంకూడా ఆ బాధ్యత ప్రేమ మీద పడేసింది. ఆ హడావిడిలో తిరుగుతున్న ప్రేమకు హరికృష్ణని రోజూ కలవటానికి వీలుపడటం లేదు

''మా కాలేజ్ డే సెలబ్రేషన్స్‌కి తప్పకుండా రావాలి హరీ! అందులో నీకు నచ్చే ఐటమ్ ఒకటుంది'' రెండు రోజుల తర్వాత కలుసుకున్న హరితో అంది ప్రేమ.

ఇద్దరూ విశ్రాంతిగా పార్కులో ఉన్న గడ్డిమీద కూర్చున్నారు.

''ఏమిటబ్బా అది? కొంపదీసి నా పడవ పాట వేయిస్తున్నావేమిటి?''

ప్రేమ అవునన్నట్లు తల ఊపింది.

# ప్రేమించు ముక్తికై

''ఏమిటీ! నా పర్మిషన్ తీసుకోకుండానే? కోర్టులో దావా పడేస్తాను.'' హరి బెదిరింపుగా చూసాడు.

''అప్పుడు నువ్వే నా లాయర్‌వి.'' ప్రేమ నవ్వింది. ''పోవోయ్! నాక్కూడా నీదగ్గర పర్మిషన్ కావాలిట. చెపుతున్నాడు'' ప్రేమ దబాయించింది.

స్నేహపూర్వకంగా ప్రేమ చేతిని తన చేతిలోకి తీసుకుని నొక్కాడు. హరి; ''ఆ హక్కు నీకు ఎప్పుడో వచ్చింది ప్రేమా!''

హరి అలా దగ్గరగా మాట్లాడినప్పుడల్లా ప్రేమ హృదయం రెక్కలు కట్టుకుని గాలిలోకి ఎగిరిపోతుంది అలా జీవితాంతం ఆ చేతిలో అలా ఉండిపోతే?... ఎంత బావుంటుంది?

''ఒక్కోసారి నా కనిపిస్తుంది ప్రేమా! నువ్వంటే నాకెందుకింత ఇష్టమా అని''

''బావుంది నీ ప్రశ్న పుష్పాలకు సువాసన ఎందుకు వస్తుంది? చందుడు వెన్నెల ఎందుకు కురిపిస్తాడు. ఈ గాలి ఎందుకు వీస్తోంది?... ఈ ఏరు ఎందుకు పారుతోంది?... వీటన్నింటికీ సమాధానాలు దొరికితే నువ్వు నన్నెందుకు అభిమానిస్తున్నావో అర్థమవుతుంది.''

''ఒక్కటిమాత్రం నిజం ప్రేమా! నీ పరిచయం అయ్యాక నేను ఒంటరితనం పూర్తిగా మర్చిపోయాను. ఇదివరకు టైం పాస్ చేయటం చాలా కష్టంగా ఉండేది. ఇపుడు దాన్ని గురించి ఆలోచించే తీరికే లేదు''

ప్రేమ నవ్వుతూ ఆ మాటలు వింటూ ఉంటుంది.

ప్రేమ కాలేజ్ డే సెలబ్రేషన్స్ చూసి తన పాట అంత బాగా డాన్స్ వేయించి నందుకు హరి మెచ్చుకున్నాడు. ''అంత బాగా పాడతావని నాకు తెలీదు సుమా! నాకేం? .. ఇవాల్టి నుండి రోజూ నాకు పాట పాడి వినిపించాలి'' అన్నాడు.

ప్రేమ మనస్సు ఒక్కసారి స్పందించింది. ఆ భాగ్యం కోసమే నేను కలలు కంటోంది. ఆ రోజు కోసమే నేను నిరీక్షిస్తోంది. ప్రేమ బరువుగా అనుకుంది. రోజులు శరవేగంతో గడుస్తున్నాయి

ఆ రోజు శ్రావణ పౌర్ణమి రాఖీపండుగ. ప్రతి సోదరికీ ముఖ్యమయిన రోజు. ప్రేమకు ఆ రోజంటే చాలా ఇష్టం. ఏ భావకూ, ఏ భావానికీ అందని పవిత్రమైన అనుబంధం అది. ఎవరూ వర్ణించలేని అపురూపమైన గాంధర్వం అది. ఎన్ని సంపదలిచ్చినా కొనలేనిది సోదర వాత్సల్యం.

ప్రతి సంవత్సరం రాఖీలు పట్టుకుని తెల్లవారేసరికి యూనివర్సిటీకి వెళ్లి చక్రపర్తికి, వాసుకి కట్టటం అలవాటు ప్రేమకు. ఆ రోజంతా ప్రేమతోనే ఉంటాడు చక్రపర్తి. ఆ రోజు క్లాస్ టెస్ట్ పేపర్లు బకాయి ఉండిపోయాయి. తిరిగి తిరిగి సాయంత్రం దిద్దటం కష్టం. రేపు ఇచ్చెయ్యాలి తప్పకుండా! ఒక గంటలో అయిపోతాయి ఎంత సేపు!

గంటలో గబగబా పేపర్లు దిద్దేసి రాఖీలు పట్టుకుని జోళ్ళు వేసుకుని బయటికి వచ్చింది ప్రేమ. హరికృష్ణ మెట్లు ఎక్కుతున్నాడు.


''ఏమిటోయ్! ఉరమని పిడుగులా ఈ వేళప్పుడు వచ్చావు?''

''ముందు లోపలికి పద! ఎక్కడికి బయలు దేరావు ఇంత పొద్దున్నే?'' తిరిగి అదే ప్రశ్న వేసాడు హరి.

ప్రేమ లోపలికి నవ్వింది. ''ఇవాళ రాఖీ కదా! అన్నయ్యకు రాఖీ కట్టటానికి బయలుదేరాను ఆనవాయితీ తప్పించి ఇప్పటికే గంట లేటయాను ఇంతలో తమరు వేంచేసారు మరి కొంచెం ఆలస్యం కావటానికి.''

... హరి కుర్చీలో కూర్చుని వెనక్కి చేర

నా కార్టూన్లు స్వీకరించనిచో తిప్పి పంపండి! వచ్చే సంవత్సరం మళ్లీ పంపిస్తాను"



బడ్డాడు. ప్రేమ కూడా హరికి ఎదురుగుండా కూర్చుంది, హరి చెప్పబోయే మాటలకి సిద్ధంగా ఎదురు చూస్తూ.

"ప్రేమా!" హరి ఏదో చెప్పబోయి ఆగిపోయాడు.

"ఏమిటి హరీ! ఎందుకు సందేహం? చెప్పు"

హరి తడబడ్డాడు. "ప్రేమా! నేను... నేను.. నిన్ను ఒకటి అడగటానికి వచ్చాను."

అతను అడగబోయేది తల్చుకునేసరికి ప్రేమ మనస్సు వశం తప్పింది శరీరమంతా మత్తు పాకినట్టుగా అయింది. రెక్కలు చాచుకుని గాలిలో ఎగురుతున్నట్టుగా అను భూతి చెందింది.

"చెప్పు! హరీ!" మృదువుగా అంది ప్రేమ. హరి రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు.

"ప్రేమా! నీకు తెలుసుకదా... నేను మొదటి నుండీ కూడా ఒంటరిగా పెరిగాను. నాకు అభిమానం, ప్రేమ అంటే ఏమిటో తెలీదు. ఏ అన్నదమ్ముల్ని చూసినా, అభిమానంగా తిరుగుతున్న ఏ అన్నా చెల్లెళ్ళని చూసినా నాకు అసూయగా ఉండేది. మా స్నేహితులందరికీ కూడా చెల్లెళ్ళున్నారు. నాకు మిత్ర బృందం కావల్సినంత మంది ఉన్నారు. కానీ నాకు స్నేహితుల దగ్గర నుండి లభించే ప్రేమ కూడా అసాధారణంగా ఉండేది. నేనేదో గొప్పవాడి నన్నట్టు... నేనెక్కడో అందలంమీద ఉన్నట్టు మాట్లాడే వారు అందరూ. సహజమైన వాత్సల్యం ఎవరి దగ్గర దొరుకుతుందా అని నేను మథన పడేవాణ్ణి.

ప్రేమా! ఆ రోజు గుర్తుందా? క్లబ్‌లో మనం మొదటిసారిగా కలుసుకున్నపుడు నిన్ను చూడగానే నాకు నువ్వంటే తెలీని అభిమానం కలిగింది. నీతో ఎలాగయినా పరిచయం పెంచుకోవాలనిపించింది. నాకు తగని మొహమాటం. అదృష్టవశాత్తు నువ్వే మన స్నేహాన్ని కలిపావు. ప్రేమా! నువ్వే ని అంతట నాకు దగ్గర కాకపోతే నేను ఖచ్చితంగా ఏ స్నేహం పొందలేక పోయేవాడి నేమో! ప్రేమా! నిన్ను చూసిన ప్రతిక్షణం నాకేమనిపిస్తుందో తెలుసా! నీలాంటిచెల్లెలు నాకుంటే ఎంత బావుంటుందని..." హరి మాటలు కుతూహలంగా వినటం మొదలు పెట్టిన ప్రేమ చివరి మాటలు వినగానే నెత్తిన పిడుగు పడ్డట్టయింది నిర్ఘాంతపడి హరి మొహంలోకి చూసింది. హరికి నా మీదున్నది ఇలాంటి అభిమానమా? భగవాన్...

హరి ప్రేమ మొహంలో వచ్చిన మార్పు గమనించే స్థితిలో లేడు తన ధోరణిలో తను చెప్పుకు పోతూనే ఉన్నాడు "... ... నిజంగా దేవుడు దయామయుడు ప్రేమా! మా స్నేహితులందరూ వాళ్ళ చెల్లెళ్ళ గురించి ఎంతో గొప్పగా చెప్తూ ఉంటే నాకు ఉక్రోషం వచ్చేది నాకు కూడా ఎవరైనా తోబుట్టువుంటే ఎంత బావుండేది అని వాపోయే వాడిని ప్రేమా! రోజూ నేను చేసిన ఆ ప్రార్థనే నీ రూపం దాల్చింది. కొంచెం ఆలస్యంగానైనా దేవుడు నాకు నీలాంటి చెల్లిని ప్రసాదించాడు. ప్రేమా! నా దగ్గర నీకు చనువుంది కదూ! నా మీద నీకు అభిమానం ఉంది కదూ! నీకు రాఖీ కట్టవా ప్రేమా! రాఖీ కూడా నేనే తెచ్చుకున్నాను..." వేడికోలుగా అంటూ కుడిచేయి ముందుకు చాచి పట్టుకున్న హరి ప్రేమను అప్పుడు చూశాడు పరిశీలనగా. ప్రేమ నుదురు చేత్తో పట్టుకుని ముందుకు ఒరిగిపోతోంది. హరి గభాల్న ముందుకు వంగి ప్రేమను పట్టుకున్నాడు.

"అరెరె! ఏమిటయింది? ప్రేమా... ప్రేమా...!" తన చేతుల్లో స్పృహతప్పి పోయిన ప్రేమని తట్టి పిలిచాడు.

గంట తరవాత ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో కళ్ళు తెరిచింది ప్రేమ

"ప్రేమా!" హరి ఆదుర్దాగా పిలిచాడు. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూండగా ఆ పిలుపు వచ్చినవైపు శూన్యంగా చూసింది ప్రేమ.

"ఏమయింది ప్రేమా? ఎలా ఉంది?"

ప్రేమ పెదవులు వణికాయి.

"పడుకో! పడుకో! చాలా నీరసంగా ఉన్నావు. నేను వెళ్ళి కాఫీ తెస్తాను." హరి వెళ్ళిపోయాడు.

ప్రేమ మనస్సులో సముద్రపు హోరు మొదలయింది. అగ్నిపర్వతాలు పగులుతున్నట్టుగా ఉంది. ఆ బాధ భరించలేనట్టుగా కణతలు రాసుకోసాగింది ప్రేమ. ఇంతకాలంగా హరికి తన మీదున్నది సోదర ప్రేమా? తనకి అర్థం కాలేదెందుకు? తనూహించుకున్నది ఏమిటి? జరుగుతున్నది ఏమిటి? ఎన్ని కలలు కంది? హరితో కలిసి

---

## మోటారు సైకిల్

బొంబాయి నుండి మధ్య ప్రాచ్యా యూరోపాలగుండా లండన్‌కి మోటార్ సైకిల్‌పై ఐదుగురు సాహసగాళ్ళు వెళ్ళి రావటానికి నిర్ణయించారు. రానూ పోనూ దూరం 24,000 కి. మీ. సుమారు 3 నెలల్లో పూర్తవుతుంది. బొంబాయిలోని ఒక ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు శ్రీ రామేశ్వరభట్ [55], బొంబాయిలో ఒక కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న శ్రీ శ్రీకాంత్ దేశ్‌పాండే [27], బొంబాయిలోని ఒక వ్యాపారస్తుడు శ్రీ వీరేంద్ర [26] సి ఎ విద్యార్థి శ్రీ అనిల్ మెహ్తా ... ఈ మోటార్ సైకిల్ ప్రయాణంపై కోరికవున్న జతగాళ్ళు కావాలని ఒక పేపరులో ఉత్తరాల శీర్షికలో పడినది చూసి, ఆ ఉత్తరం

---

## ప్రేమించు

ఎన్ని స్వర్గాలు నిర్మించుకుంది? అంతా క్షణంలో తల్లక్రిందులయింది. హరికి తన మీద అభిమానం ఉంది. కాని అది తనూహించిన రూపంలో కాదు.

ప్రేమ గుండెల్లోని బాధ అంతా కన్నీళ్ళుగా జారిపోసాగింది.

"ప్రేమా!" చక్రవర్తి గొంతు విని చటుక్కున కళ్ళు తెరిచింది ప్రేమ.

"ఏమిటమ్మా ఇది? ఏమయింది?" ప్రేమ పక్కలో కూర్చుని ప్రేమ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

చక్రవర్తిని చూడగానే ప్రేమ బాధ రెట్టింపయింది. చక్రవర్తి చేతిలో మొహం దాచుకుని ఒక్కసారిగా బావురుమంది.

ఎప్పుడూ నవ్వుతూ గంభీరంగా ఉండే ప్రేమ ఏడవటం చూసి చక్రవర్తి కంగారు పడ్డాడు.

"ఏంటయిందమ్మా! అమ్మకు టెలిగ్రామ్ ఇవ్వనా?"

వద్దని తల తిప్పింది ప్రేమ. ఎంత బతిమాలినా ప్రేమ నోటినుండి ఒక్క మాట కూడా రాలేదు

చక్రవర్తి మౌనంగా ఉండి పోయాడు. ఇంతలో హరికృష్ణ ఓ చేతిలో ఫ్లాస్క్, ఓ

## విహార లండన్‌కి

రాసిన వ్యక్తిని పేరు కలిసి ఈ సాహస యాత్ర జూన్ మూడవ వారంలో మొదలు పెట్టారు. ఈ ప్రయాణానికి 15 రోజుల ముందు వరకు ఒకరికి ఒకరు తెలియదు. ఇందులో ఒకతనికి మోటార్ సైకిల్ నడపటం కూడా 10 రోజులు ముందు వరకు రాదు. కాని ఈ పదిరోజులలో 500 కి. మీ. చొప్పున రెండు ప్రయాణాలు చేశాడు. ఈ సాహస యాత్రవల్ల అక్కడి ప్రజలు, వారి సంస్కృతి, అతిథి సత్కార పద్ధతులు, దైనందిన జీవిత విధానాలు తెలుసుకొనవచ్చునని, ఉద్యోగాలు చేసుకొనేవారు ఇటువంటి యాత్రలవల్ల తక్కువ ఖర్చుతో కొన్ని దేశాలను చూడవచ్చునని వీరిలో ఒక సభ్యుడు చెప్పారు. [—వి.ఆర్.భట్]

## ముక్తికై

చేతిలో పళ్ళబుట్ట పట్టుకుని లోపలికి వచ్చాడు.

చక్రవర్తిని చూసి నవ్వాడు. "హలో! మీకెలా తెలిసింది? ఎలా వచ్చారు.?" చక్రవర్తి హరికి తెలుసు.

"ఇవాళ రాఖీ కదా! పొద్దున్నే వచ్చేస్తుంది ప్రేమ. ఎందుకు రాలేదు చెప్మా అని రూంకి వెళ్ళాను. అక్కడ ఇంటి వాళ్ళు జరిగింది చెప్పారు."

హరి నిష్ఠూరంగా అన్నాడు. "ఎంత సేపూ ఇతరుల మీదే దృష్టి తప్ప తన ఆరోగ్యం సంగతి పట్టించుకోదండి. ఎంతసేపూ కాలేజీ... కాలేజీ... ఇంకెవరూ ప్రపంచంలో ఉద్యోగం చెయ్యనట్లుగా..."

చక్రవర్తి మాట్లాడలేదు. ఆ మార్పుకి కారణం శారీరక బలహీనతకాదు. ఆకారణం ఏమిటో ప్రేమ చెపితేతప్ప గత్యంతరం లేదు.

హరిఏవో కబుర్లుచెపుతూ కూర్చున్నాడు. చక్రవర్తి, ప్రేమ శ్రోతలుగా మిగిలి పోయారు.

చక్రవర్తి అన్నాడు, "మీరు చాలా సేపటి నుండీ ఇక్కడే ఉండి పోయారులా ఉంది. మీరు కావాలంటే ఇంటికి వెళ్ళి భోంచేసి రండి. యు టేక్ రెస్ట్ ఫర్ సమ్ టైం."

హరి ఒక్కక్షణం ప్రేమ వైపు చూసి లేచాడు. "ఆల్‌రైట్ భోజనం చేసి నీకు కారియర్ తెస్తాను. అనవసరంగా మాట్లాడి హైరాన పడకు. తెలిసిందా? మీరున్నారు కదా! కాపలా కాయండి. ఈ పిల్లని అసలు నమ్మకూడదు. క్షణంలో టోకరా ఇచ్చేస్తుంది."

ఎందుకో జేబులు తడుము కుంటున్న హరికి చేతికి రాఖీ తగిలింది. అప్పుడే గుర్తు వచ్చినట్టుగా దానిని బయటికి తీసి పట్టుకున్నాడు.

"ప్రేమా! రాఖీ కట్టవా? మళ్ళీ మర్చిపోతాను. నేను నా జీవితంలో ఇంత వరకూ ఎవరినీ ఏమీ కోరలేదు. నా మొదటి కోరిక విఫలం కాదనే నా నమ్మకం."

హరి కళ్ళలోని ప్రాధేయత గమనించి ప్రేమ మనస్సు విలవిల లాడింది. ఏదో చెప్పబోయి చెప్పలేనట్టు ఆగిపోయింది. ఒక్కసారి హరి వైపు చూసింది. హరికళ్ళు నిర్మలంగా, నమ్మకంగా చూస్తున్నాయి. హరి స్థిరంగా పట్టుకున్నాడు రాఖీ కట్టమన్నట్టు. ప్రేమకు ఏంచెయ్యాలో తోచలేదు. రాఖీ కడితే తన ప్రేమకు శాశ్వతంగా మూత పడినట్టే. కానీ నిన్ను ప్రేమిస్తున్నాను హరి! నీతో జీవితం పంచుకొనే అవకాశం నాకియ్యి అని ఎలా చెప్పాలో అర్థం కాలేదు. ఒకవేళ తను సాహసించి చెప్పగలిగినా హరి దానికి అంగీకరించ నున్నది స్పష్టంగా తెలుస్తోంది. తను చెప్పినందువల్ల నష్టం ఏమిటంటే తనకు నెయ్యిమైళ్ళ దూరంలో ఉంటా ననటానికి ఏమీ సందేహంలేదు. అపుడు కళ్ళతో చూసే అదృష్టం కూడా ఉండదు. ఏది ఏమయినా హరిని చూడకుండా తను బతకగలగటం అన్నది అసాధ్యం. అది తెలిసిపోతోంది. హరి కోరిక కాదనే శక్తి లేనప్పుడు, తన కోరిక తీరనప్పుడు అతని కోరికయినా తీర్చటం మంచిది. ఒకరైనా సంతృప్తిగా ఉంటే అదే పదివేలు.

ప్రేమ దృఢంగా నిర్ణయించుకుంది. ప్రేమ రాఖీ కడుతూంటే హరికళ్ళల్లో కోటి జ్యోతులు వెలిగింది వెల్లి విరిసింది. ఓడిపోవటం ఖాయం అని నిర్ణయించుకున్నపుడు హఠాత్తుగా అఖండ విజయం లభించిన చక్రవర్తిలా అతని మొహం వెలిగిపోయింది. ప్రేమ చేతిని అందుకుని మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు హరి. "ఇదే నేను ఇవాళ నీకిచ్చే రాఖీ బహుమానం" అని వెళ్ళిపోయాడు. హరి వెళ్ళి పోంగానే రెండు చేతుల్లో మొహం దాచుకుని బావురుమంది ప్రేమ.

చక్రవర్తికి అసలు సంగతేమిటో అర్థ మయింది. వెక్కి వెక్కి ఏడుస్తున్న ప్రేమను చూస్తూ అన్నాడు, "నే నెన్నిసార్లు చెప్పా నమ్మా నీకు? అతని అసలు ఉద్దేశం తెలుసు కోనిదే గాలిమేడలు కట్టొద్దని.. అన్నీ జాగ్రత్తగా ఆలోచించి చేసే నువ్వు ముఖ్యమైన ఈ విషయంలో మైకంలో ఎందుకు పడి పోయావో నాకు అర్థం కావటం లేదు."

ప్రేమకు హరితో ఉన్న పరిచయంవిన్నాక చక్రవర్తి కొత్తలో చాలా ఆనందించాడు. ఇన్నాళ్ళికి ప్రేమకు నచ్చిన వ్యక్తి దొరికాడు కదా అని. కాని అనుకోకుండా కథ అడ్డం తిరిగింది.

ఈ సంఘటన ప్రేమ జీవితం మీద చాలా దెబ్బ తీసింది. ప్రేమతో రాఖీ కట్టించుకున్నాక, హరి తరచు రావటం మొదలెట్టాడు. ఏ భావం లేకుండా ఒక్కసారిగా సోదర వాత్సల్యం రమ్మంటే ఎలా వస్తుంది? ఈ సంఘర్షణ భరించలేక ఎన్నో రాత్రులు ప్రేమ వెక్కి వెక్కి ఏడ్చింది.

అతని మాటలు వింటుంటే, హరిని ఎదురుగుండా చూస్తూంటే ప్రేమకు తన బాధ ఎక్కువైనట్టుగా అనిపిస్తోంది. హరితో జీవితం పంచుకునే అదృష్టం లేదు, అణు వణువు క్షణం క్షణం అతని నీడలా ఉండి పోవాలన్న కోరిక ఈ జన్మకు తీరదు అని తల్చు కున్నకొద్దీ ప్రేమకు పిచ్చెక్కినట్టయి పోయేది, ఒక్కొక్కప్పుడు హరిమీద అభిమానం పెరిగి ఆవేశం కలిగేది. కాని విలక్షణ మైన ఈ ప్రేమను భరించటం తనకు సాధ్యం కాదు. అని అతనుగా, అలనే తనుగా గ్రహించుకున్నా ఫలం కాదు. ఆ మార్గం శాశ్వతంగా మూసుకుపోయింది. అది తలచుకున్నప్పుడల్లా ప్రేమకు చచ్చి పోవాలన్నంత వేదన కలిగేది.

ప్రేమలో జరిగే ఈ సంఘర్షణ హరికి తెలియదు. తను ఏ రకంగా కాని ఎదుటి వారి అభిప్రాయం తెలుసుకుండా గ్రహించేశక్తి హరికి లేదు.

హరి ఒకరోజు హడావిడిగావచ్చి అడిగాడు "ప్రేమా! ఏమిటి నెల్లాళ్ళ సెలవు పెట్టా

వుటు? ఏమైనా విశేషమా! ఇంటి కెళ్తున్నావా?''

''ఏం లేదుహరీ! ఒంట్లో బావులేదు. కొన్నాళ్ళు రెస్టు తీసుకుందామని...''

హరి ప్రేమను పరిశీలనగా చూసాడు. ''అవును నిజమే. నేను గమనించలేదు కాని చాలా చిక్కిపోయావు. రోజూ రెండు పూటలా పళ్ళరసం తాగు. టానిక్స్ తీసుకో. గంటకోసారి హార్లిక్స్ తీసుకో. బికాం—ప్లెక్స్ ఇంజక్షన్ తీసుకో. నెల్నాళ్ళు తిరిగే సరికి లావుగా బలంగా తయారవు. వచ్చే మా బావగారిని ఒకే ఒక మొట్టికాయతో ఠంగ్‌మనిపించేలా తయారవ్వాలి''.

మెడికల్ ప్రెస్క్రిప్షన్ చదివినట్టుగా చదువుతూ ఉంటే ప్రేమకు నవ్వువచ్చింది.

హరి కోపంగా చూసాడు. ''నీకు నవ్వుగానే ఉంటుంది. నీ దగ్గర కూర్చుని పట్టకారుతో నీ గొంతులో పోయకపోతే చూడు. నా సంగతింకా నీకు తెలీదు.''

ప్రేమ నవ్వింది. ''నా ఆరోగ్యం పాడవుతే నీకేం? నా ఆరోగ్యం పాడుచేసుకోవటానికి నాకు అన్ని హక్కులూ ఉన్నాయి.''

''బాగుచెయ్యటానికి నాకు సర్వాధికారాలూ ఉన్నాయి.'' హరి హఠాత్తుగా అన్నాడు. ''ప్రేమా! నువ్వు నవ్వి ఎన్నాళ్ళయిందో తెలుసా! ఇదివరకులా లేవు ఎలాగయినా! నువ్వు ఎప్పుడూ నవ్వుతూ వుండు ప్రేమా! నీ నవ్వుతో ఎదుటి వారికి ఎంత శక్తి వస్తుందో తెలుసా? ఐ షుడ్ సి యూ ఆల్వేస్ ఇన్ హాపీ మూడ్స్ మై డియర్!''

ప్రేమ గంభీరంగా అయిపోయింది.

# ప్రేమించు ముక్తికై

సాయంత్రం వేళ విశ్రాంతిగా వాలుకుర్చీలో పడుకున్న ప్రేమ అడుగుల చప్పుడుకి కళ్ళు తెరిచింది.

''ప్రేమా!'' సుధారాణి లోపలికివచ్చింది. ఆవిడ వెనక పదిహేను సంవత్సరాల కుర్రాడున్నాడు.

''దీపూ!'' ప్రేమ పిలిచింది.

ఆ కుర్రాడు పిలుపు వినిపించిన వైపుగా తడుముకుంటూ వచ్చాడు. ప్రేమ చేతులు పట్టుకుని బావురు మన్నాడు. ప్రేమ ఖాదీ చేతులు ప్రేమగా నిమిరింది.

''ఏడవకు దీపూ! నీకేం భయంలేదు. నువ్వు నా దగ్గరే ఉందువుగాని. నేను బతికున్నంత కాలం నీకు దిగులక్కర్లేదు.''

''ఏమిటిది ప్రేమా! ఇంత లాంగ్ లీవ్ తీసుకున్నావు?'' సుధారాణి అడిగింది.

ప్రేమ పేలవంగా నవ్వింది; ''లీవ్ తర్వాత రిజైన్ చేదామనుకుంటున్నాను సుధా!''

సుధారాణి ఎగిరిపడింది, ''వాట్? నీకేమైనా మతి పోయిందా? ఇంకో ఏడాది పోతే హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్ అవుతావు తెలుసా? ఉన్నవాళ్ళలో సీనియర్‌ని.''

''నాకు ఉద్యోగమంటే ఇంటరెస్టు పోతోంది సుధా! అంత రెక్‌లెస్‌గా ఉద్యోగం చేయటం నాకిష్టంలేదు.''

''వాట్‌ఈజ్‌దిస్ ప్రేమా! కారణం లేకుండా ఎందుకిలా నిర్ణయించుకున్నావు? ఈరువాత ఉద్యోగం దొరకటం ఎంత కష్టమో తెలుసా నీకు?''

''నేను ఉద్యోగం చేయదల్చుకోలేదు సుధా! నాకున్న డబ్బు చాలు. నాకు రాను రానూ జీవిత మంటే విరక్తి కలుగుతోంది. మా అన్నయ్య గోదావరి జిల్లాలో గోదావరి ఒడ్డున ఆ మధ్య స్థలం కొన్నారు. అది నా పేర రాయమని అడుగుదామను కుంటున్నాను. అక్కడ ఓ చిన్న కుటీరం లాంటిది వేసుకుని ఉంటాను. నాకు సాయం దీపూ ఉంటాడు.''

సుధారాణి తెల్లబోయింది; ''పెళ్లి లేకుండా అలా ఒంటరిగా ఎన్నాళ్ళో బతక లేవు ప్రేమా! ఎప్పటికయినా అది నీకు తెలుస్తుంది. ఎప్పుడో ఒకప్పుడు నీ ఒంటరితనానికి బాధ పడాల్సి వస్తుంది.''

ప్రేమ మాట్లాడలేదు ఎవరు చెప్పినా అదే కాని తన మనస్సు ఎవరి మీదా లగ్నం కావటంలేదు.

సుధారాణి చాలాసేపు కూర్చుని వెళ్ళిపోయింది. ఎవరి నిర్ణయాలతో పనిలేని కాలం మరో రెండు నెలలు ముందుకు జరిగింది.


హరి ఎదుట కూర్చుని నిర్వికారంగా మాట్లాడ గలగటానికి ప్రేమ తనశక్తినంతా కూడదీసుకుంది. మనుషుల సాంగత్యంలో పొందలేని విశ్రాంతి వేదాంతంలో లభించింది. ప్రేమ మనస్సులోని విషాదపు తెరలు ఒక్కొక్కటే కరిగించినట్టుగా తొలగిపోసాగాయి.

రామకృష్ణ మిషన్‌కి వెళ్ళి నడిచి వస్తున్న ప్రేమ పక్కగా ఓ నీలం రంగు ఫియట్ కారు వచ్చి నింపాదిగా ఆగింది. ఎవరా? అని చూస్తున్న ప్రేమకు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న హరి కనిపించాడు నవ్వుతూ ఎప్పుడూ పైజమా లాల్చీలో సింపుల్‌గా వుండే హరి ఫుల్ సూట్‌లో ఉన్నాడు.


''ఏమిటండోయ్ చెల్లెమ్మగారూ! నడిచి వస్తున్నారు? ఎక్కడ నుండి?'' ఫ్రంట్ డోర్ తెరుస్తూ అన్నాడు.

ఆ పిలుపుకి ఉలిక్కి పడ్డట్టయింది ప్రేమ. క్షణంలో సర్దుకుని లోపలికి వచ్చి కూర్చుంటూ అంది; ''బావుంది రోజా

(36 వ పేజీ చూడండి)



సీరియల్



# మోహనరూప

మాదిరెడ్డి సులోచన

( గత సంచిక తరువాయి )

''

"అమ్మా! నీకు చెప్పతగినవాడిని కాను నాన్న చేసిందానికి సై అంటే ఈ సంసారం గతేం కాను ఈ దానధర్మాలు తగ్గించలేవా!" అసహనంగా అడిగాడు ఇంద్రమోహన్.

"అదికాదురా " చెప్పలేకపోయింది

"పాతివ్రత్య భంగం కాదూ!" చందు అరిచాడు

"చందూ! నువ్వు ముందు నోరు మూస్తావా! అమ్మా, ఈ అర్థంలేని ఖర్చులు యెందుకు చెప్ప చందు చదువు ఉంది అటు పూర్ణ పెళ్లి ఉంది" అన్నాడు అనునయింపుగా

"ఆయన నాకే చెబుతాడు, నువ్వా నన్నే అంటావు ఆడదాన్ని నేను ఏం చేయగలనురా?"

"ఆడదాన్ని ఆడదాన్ని అంటూ యెందుకు నిన్ను నువ్వు కించపరుచుకుంటావ్! నువ్వు తలుచుకుంటే ఈ ఇంటిని సక్రమంగా నడుప గలవమ్మా" అన్నాడు

"ఏమో నాయనా! నా రాతిట్లా ఏడ్చింది"

"నీ రాత కాదే నీలాంటి మెతకమనిషి కడుపులో పుట్టిన మా రాత ఏడ్చింది" అన్నాడు విసుగ్గా

అప్పుడే రామలింగం వచ్చాడు ఇంట్లోకి అతను అందరిని ఒకసారి పరికించి చూచాడు

"ఏమేయ్! పున్నయ్య, రాఘవులు భోజనానికి వస్తున్నారు ఆ రాఘవులుకు బండ పచ్చడంటే చాలా ఇష్టం "

"నాన్నా! ఒక్కసారి పెన్ను, పేపర్ తీసుకుని వీధిలోకి వెళ్లండి యెవరెవరికి ఏమేమి ఇష్టమో వ్రాసిపెట్టండి నా పెళ్లికి వండించి పెడదాం "

"యెందుకురా ఆ వెటకారం?"

"మీరు మీ మంచితనం గురించే తాపత్రయ పడుతున్నారుగాని, రేపు అన్న విషయం ఆలోచిస్తున్నారా?"

"ఏందిరా! నన్నే ప్రశ్నించే పాటివాడి వయ్యావా! ఆరు నెలలు జీతం పంపగానే కొమ్ములు మొలిచాయా! తండ్రితో ఇలాగేనా మాట్లాడేది?"

"నాన్నా! నేనేం అపర శ్రీరామచంద్రుడిని, పరుశురాముడిని అంతకంటేకాను ఈ రోజు సంతర్పణలు ఇలా ఉంటే చందు చదువు, పూర్ణ పెళ్లి చేసినట్టే "

"నీ సంపాదనతో పూర్ణ పెళ్లి అయినట్టే కట్నం తీసుకుని చెల్లికి ఇవ్వవోయ్!" అన్నాడు కోపంగా

"నేను ముష్టి యెత్తుకుంటానన్నయ్యా..." చందు రోషంగా అరిచాడు

"నోరు ముయ్యి నడమంత్రపు సన్యాసీ!" రామలింగం తన కోపం చిన్నకొడుకుపై చూప బోయాడు

"నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో నాన్నా! దేశంలో కొందరు బుద్ధిహీనులయి కట్నం అడుగుతుంటే, మరికొందరు నాలాంటి బలహీనులయి అడుగుతున్నారు? ఏం చేస్తాం"

"ఇంతకీ నువ్వనేది ఏమిటి?"

"నీ మంచితనం నిరూపించుకోవటానికి రోజూ ఇద్దరిని ఇంటిమీదికి తెచ్చి మేపకుమని అంటున్నాను రోజూ నల్గురికి హోటల్లో అరువు పెట్టించకుమని అడుగుతున్నాను" అన్నాడు బాధగా

"ఏం కాలమొచ్చిందిరా! నల్గురికి పెట్టి తృప్తిపడేవారము ఇప్పుడు నా చిన్ని బొజ్జకు శ్రీరామరక్ష అన్నట్టు తయారయింది" అన్నాడు నిట్టూరుస్తూ

"నాన్నా! కాలం మారిందని యెందుకు గ్రహించవు " అన్నాడు విసుగ్గా

"కాలం కాదురా! మనుష్యులు, మనసులు అంతా కర్మ ఏం చేస్తాం?" అన్నాడు నిస్సహాయంగా చూస్తూ.

"వ్యవసాయం చెయ్యండి ఈ అనవసర కాలక్షేపం తప్పుతుంది"

"ఆమాత్రం నాకు తెలియకనా! రెండు సంవత్సరాలుగా వర్షాలు లేవు యెలా చేస్తారు?"

"నీటి వనరులనుబట్టి పంట వేసుకోవాలి కూరగాయలు వెయ్యండి"

"గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట ఆ మూడు వందల సంపాదనకేనా ఇంత మిడిసిపాటు" రామలింగం గంయిమన్నాడు

ఇంద్రమోహన్ క్షణం ఆలోచించాడు తండ్రిపై ఆఖరు అస్త్రం ప్రయోగించాలి, లాభం లేదనుకున్నాడు

"నాన్నా! కనీసం పూర్ణ పెళ్లి అయ్యేవరకయినా నా మాట వింటే సరేసరి లేకపోతే అడ్రసు లేకుండా పారిపోతాను ఆఁ.."

"యెవడ్నిరా బెదిరించేది!"

"బెదిరింపు కాదు, నిజం ఈ రోజే చూస్తాను ఆ పనిలేని కబుర్లరాయుళ్లు గనక ఇంటికి వస్తే అంతే సంగతులు!" విసుగ్గా బయటి గదిలోకి వచ్చాడు

"అన్నయ్యా! విశ్వం అన్న రెండుసార్లు కబురు చేశాడు" చందు చెప్పాడు

"వీడొకడు జిడ్డు, అనుమానాల గొడ్డు " విసుక్కుని చెప్పులు వేసుకున్నాడు

చందూ అన్న వెనుక బయలుదేరాడు

"ఏమిట్రా!"

"పంచాయితీ ఆఫీసులో ఏవో ఉద్యోగలున్నాయట వెడతా నన్నయ్యా"

"అలాగే పెళ్లికూడా కావాలా?"

"నేను తమాషాకు అనటంలేదు ఇంటర్‌లో

**జరిగిన కథ-5:** స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్టీవ్‌సన్, చక్రిలు విహారయాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ డి.పి ఎల్‌లో ఇంటర్వ్యూకి వెళ్ళగా, మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావలతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు కానుకలన్నా కోరలేదన్న కారణంగా తనకు, తన చెల్లెలు పూర్ణకు కుండమార్పిడి సంబంధం విఫలమవడం, ఉద్యోగ ప్రయత్నంలో మోసగింపబడడంవల్ల ఇంద్రమోహన్ నిరాశా నిస్పృహలకు లోనవుతాడు రూప తండ్రి విదేశాలకు వెళ్ళిన సమయంలో ఇంటి వ్యవహారాలు చూసే ఉద్యోగం చేస్తూ ఆమె నడవడి కనిపెట్టటానికి ఇంద్రమోహన్‌ను పంపుతాడు విశ్వం రూప దూరపు బంధువైన శోభన్, ఇంద్రమోహన్‌లతో చనువుగా ఉండటాన్ని క్లినిక్ ప్రారంభోత్సవానికి వచ్చిన విశ్వం గమనిస్తాడు



చేరి నాల్గు నెలలు అయింది ఇంతవరకు ఒక్క పుస్తకం కొనలేదు ''

''అదేం ? నేను విడిగా వంద రూపాయలు పంపానుగా !''

చందు మాట్లాడలేదు తల వంచుకుని నడిచాడు

''ఒరేయ్! మాట్లాడవేంరా! అందరూ మౌనవ్రత మొకటి నేర్చుకున్నారు నా ప్రాణానికి !'' కసిరాడు

''నాన్న కంటే అమ్మ ఏం తీసిపోలేదు పిన్ని కూతురికి పెళ్లిలో చదివించింది'' అన్నాడు చందూ

''నేను సాగర్ నుండి మంచి నిర్మల్ పెయింటింగ్ బహుమతిగా పంపానుగా !''

''అలాంటి బహుమతులు స్నేహితులకు ఇవ్వాలి వీళ్ళ బంధువులు ఇంతా చేస్తే పిన్ని ఏం చేసిందో తెలుసా ! అందరికీ చీరలు, సారెలు పెట్టి, వివాహమయిన పదిహేను రోజులకు పేరిగాడిచేత రెండు రవికెల గుడ్డలు పంపింది అదికూడా తన తరఫున కాదు బేబి అత్తవారు పెట్టారట ''

''వచ్చేటప్పుడు ఇస్తే నామోషి అటనా ?''

''నాకేం తెలుసు ! అలాంటి వారింటికి అసలు వెళ్లటం దేనికంటే వినదు ''

''నువ్వు లిస్ట్ ఇవ్వు పుస్తకాలు పంపుతాను విడిగా ఇరవై రూపాయలు పంపుతాను నీ ఖర్చులకు వాడుకో ''

''నీ జీతంలో ఇవన్నీ పంపి ''

''షటప్ ! పెద్ద మొనగాడు బయలుదేరాడు పెద్దవారు ఎలాగు చెబితే వినరు నువ్వయినా వాస్త వినరా తండ్రీ ''

''అది కాదన్నయ్యా ! పచ్చడి మెతుకులు తిన్నా యాభై, అరవై రూపాయలు అవుతున్నాయి కదా అందుకు !''

''అక్కడ మా యజమాని అమృతమూర్తిరా! అమృతంలాంటి భోజనము వస్తుంది ''

''విశ్వం అన్నయ్య కాబోయే భార్యేనా !''

''అవున్రా ! ఆవిడ ఋణం యెలా తీర్చుకుంటామో తెలియదు వాళ్ల నాన్న రాగానే పర్మనెంటు ఉద్యోగమిప్పిస్తానని వాగ్దానం చేసింది ''

''అన్నయ్యా! నువ్వు నన్ను తిట్టనంటే...''

''ఇప్పుడేదో నిన్ను తిట్టి, నరికి పోగులు పెట్టినట్టు, ఏమిటా నస ! చెప్పరాదూ !''

''మీ స్నేహితుడు చక్రం లేడూ ! అతను ప్రక్కనున్న ఊర్లో చికెన్ ఫీడ్ మిక్సింగ్ మెషీన్ పెట్టాడన్నయ్యా ఆదివారం అయితే అతను, విశ్వం అన్నయ్య అసలు స్పృహలో వుండరు ఆడవారు కూడా వస్తారని అంటున్నారు–''

''చాల్లే ... నువ్వెళ్లి చదువుకో పో. '' అతడిని కసిరి పంపాడు ఏమాత్రం చనువిచ్చినా అక్కడికి వచ్చి ఆరాలు తీస్తారు తెలిసీ తెలియని వయసు అది విశ్వం ఎందుకల్లా దిగజారిపోయాడు ! త్రాగడం తప్పుకాదు, కాని స్పృహలోలేకుండా త్రాగటం తప్పన్నర అనుకున్నాడు

''ఇప్పుడం బాబు సె క్రం గా రి వద్ద కెళ్లిండయ్యా మీకోసం సూసి, సూసి తిట్టుకున్నారు '' వాకిట్లోనే పనివాడు చెప్పాడు

''అలాగా '' జీతగాడిని అడిగి చక్రం అడ్రసు తెలుసుకుని వెళ్లాడు పొలం దగ్గర రేకుల షెడ్డుంది దాని ప్రక్కన కుటీరంలా కనిపిస్తే అక్కడికి వెళ్లాడు విశ్వం గ్లాసు నిండుగా ఒంపుకుని నోటి దగ్గరకు తెచ్చాడు బీరో, బ్రాందో ఇంద్రమోహన్‌కు తెలియలేదు

''ఊఁ నువ్వు చేస్తున్న వ్యాపారం ఇదన్నమాట'' ఇంద్రమోహన్ తిరస్కారంగా చూచాడు గుమ్మంలో చేతులు కట్టుకుని నిల్చున్నాడు

''ఇంద్రా ! ఎప్పుడొచ్చేవురా ! ఇక్కడికెలా వచ్చావ్ ?''

''రెండు కాళ్లతో నడిచివచ్చానుగాని, ఏమిటీ పిచ్చివేషం ?''

''ఒరేయ్! ఒట్టురా, నాకసలు ఇష్టంలేదు ఆ చక్రిగాడు అలవాటు చేశాడు ''

''ముందటి ఎళ్ళు రెండూ రాలగొడతాను ! పిరికివెధవ చక్రిగాడు గడ్డి పెడతాడు తింటావా !''

''తింటాడురా ! తప్పేంవుంది ! ఏనుగు లాంటి జంతురాజమే గడ్డి తింటుంది'' చక్రం వచ్చాడు

''చక్రం ! నీ బుర్ర వక్రం అని ఎప్పుడో చెప్పాను ఏం కష్టాలొచ్చాయిరా త్రాగి మరిచి పోవటానికి ''

''కష్టాలు నీకు రానీ ! కష్టాలు వస్తేనే త్రాగుతాం అని అన్నామా ఏం ?'' అన్నాడు దర్పంగా

''నేను చూచిన సినిమాలు, చదివిన కథలూ అన్నీ గుర్తుచేసుకున్నాను అంతా ఏదో మరిచి పోవటానికే త్రాగి పట్టున్నారు'' అన్నాడు ఇంద్రమోహన్

''ఒరేయ్ ! నువ్వు కాస్త రుచిచూడరా.. ''

''ఆ రుచి నాకెప్పుడూ చేదుగానే వుంటుంది కిక్కుకోసం త్రాగినా ధైర్యంగా త్రాగుతానుగాని చక్రం నెపం పెట్టను ''

''ఏమిట్రా వాగుతున్నావ్ ! చెప్పిన పని ప్రక్కకుపెట్టి అసలు నిన్ను నాగార్జునసాగర్‌లో ఉద్యోగం ఎందుకు పెట్టాను ?''

'' ''

"మాట్లాడవేంరా! ఆ రూప శోభన్‌తో నవ్వుతూ, తుళ్ళుతూ తిరిగితే చూడమనా! నాకు తెలుసురా నీ ఎత్తు..."

"తెలువకేం? నీది ఫైవ్‌నైన్ అయితే నాది ఫైవ్‌ఎలెవెన్ అని దెబ్బలాడేవాడివి. ."

"తెలివి నీ సొమ్మే అనుకుని ప్రక్కదారి పట్టించకు మాటలు నా అవసరం తీరిపోయింది నా గురించి నీకెందుకు దిగులు! రూపాదేవిని నెత్తిన పెట్టుకుంటే ఉద్యోగం సురక్షితంగా వుంటుంది" అన్నాడు సీరియస్‌గా.

"ఆహా! ఏం సత్యం చెప్పాడమ్మా మగాడు. సత్యహరిశ్చంద్రుడిని చంపిపుట్టాడు."

"ఒరేయ్ ఇంద్రా! వాడసలే కుమిలి పోతున్నాడు..." చక్రం ఏదో చెప్పబోయాడు.

"నువ్వు నిప్పు అంటించాక, కుమిలిపోతాడు, కమిలిపోతాడు నువ్వు కాసేపు నోరుమూసుకో" ఇంద్రమోహన్ అరిచాడు.

"నిజంరా ఇంద్రా! ఈ గుండెలమీది నిప్పును భరించలేను వద్దు అని వదులుకుందామంటే లక్షల ఆస్తి, డాక్టర్ పెళ్ళాం .."

"విశ్వం! ఒక్క మాట వింటావా!" దగ్గరగా వెళ్లి విశ్వం చేతిలోని గ్లాసు లాగి శబ్దం అయ్యేటట్టు బల్లమీద పెట్టాడు.

"ఒక్కమాటకాదురా వందయినా చెప్పు పాటలు మానేసి, మాటలే వింటున్నాను" విశ్వం ముద్ద, ముద్దగా అరిచాడు.

"రూపాదేవి విలక్షణమయిన స్త్రీ! ఆమె గురించి వెర్రి, మొర్రి ఆలోచనలు పెట్టుకోకు. శోభన్‌తో తిరిగిందే అనుకుందాం. అతడిని చేసుకోవటానికి ఎందుకు వెనుకాడుతుంది. నిన్ను చేసుకుంటానని అనుకుని మరొకరిని చేసుకునేటంత చంచలస్వభావురాలు కాదురా"

"నీకేం తెలుసోయ్ ఆడవాళ్ల నైజం! వెరయిటీ కోరుకుంటారు" దర్పంగా చెప్పాడు చక్రం

"ఒరేయ్! నాతో తన్నులు తినాలనుంటే నోరువిప్పరా నాల్గు తన్ని మూడు కొసరేస్తాను. ."

"వాడిమీద విరుచుకు పడదామంటే కుదురదబ్బాయి నాపట్ల ఏమాత్రం విశ్వాసమున్నా ఆ రూపాదేవి దినచర్య డైరీలో వ్రాయి. తెలిసిందా!"

"తెలిసింది..."

"ఇంకా రెండు నెలలుంది అప్పటివరకు నిజం తెలుసుకోవాలి. పిచ్చివేషాలు వేశావంటే ఉద్యోగం పోతుంది. ."

"చెప్పక్కరలేదు. ఇచ్చిన డబ్బు తిరిగి ఇచ్చెయ్యమని ఒత్తిడి చేస్తావ్. అల్లరి పెడతావ్..."

"ఏందిరో నిష్ఠూరం..." చక్రం అడ్డువచ్చాడు.

"మంచి మనిషికో మాటన్నారు" చుర, చుర చూచి, వెనుతిరిగాడు ఇంద్రమోహన్.

తనలాంటి పరిస్థితి పగవాడికికూడా వద్దు. ఏది ఏమయినా రూపాదేవిని అవమానిస్తూ, ఆమెపై నిఘా వెయ్యలేడు అంతకన్నా ఏదో వంకన ఉద్యోగమే మానెయ్యాలి. అతను ఇంట్లోకి వచ్చాడు.

"పుత్తడి బొమ్మా! పూర్ణమ్మా! విన్నావమ్మా నామాట. నా నోట్స్‌లో ఫుల్‌స్టాప్, కామాలాంటి తప్పులు కనిపించినా నా తల బస్సు క్రింద పెట్టేస్తాను. సినిమాల్లోల్లాగా 'చందూ తమ్ముడా' అంటూ అరిచి గీపెట్టినా లాభం వుండదు."

"అయితే నేను నీ నోట్స్ కాపీ చెయ్యను..." పూర్ణ లేచింది.

"ఎంత ధీరుడివిరా తమ్ముడూ! ఫుల్‌స్టాప్, కామాలు తప్పులుపోతే బస్సు క్రింద తల పెడతావా! యింకా తిండి దండగ, యిప్పుడే వెళ్ళమ్మా..." అన్నాడు చెవి మెలివేస్తూ.

"నీకు తెలియదన్నయ్యా! గతిలేక ఈ పూర్ణమ్మతో కాపీ చేయించుకుంటాను అర్ధసంక్తిలో అరవై తప్పులు రాస్తుంది."

"నాకు మతిలేక తమ్ముడి చదువు పాడవుతుందని వ్రాస్తానుగాని, వీడికి 'మ'కు 'య'కు బేధం తెలియదన్నయ్యా..."

ఇంద్రమోహన్‌కు కళ్ళలో నీరు తిరిగింది హాయిగా, నిశ్చింతగా చదువుకోవలసిన పిల్లలు! ఎన్ని బాధ్యతలు ... మాట్లాడక గదిలోకి వెళ్ళిపోయాడు.

రెండురోజులు ద్వైనీభావాలతో సతమతమవు తున్నాడు. ఒకవైపు కుటుంబం! రెండోవైపు వ్యక్తిత్వం. ఏం చేయాలి?

"అన్నయ్యా..." నవ్వు ఆపుకుంటూ వచ్చింది పూర్ణ.

"ఏమిటే. ."

"ఎవరో ఓ కుర్రాడు, హనుమంతుడికి తమ్ముడిలా వున్నాడు. పేరడిగితే శోభన్ అంటాడు. అతనికి తగిన సత్కారం చెయ్యాల నా అభిమాన హీరో..."

ఆమె మాటలు పూర్తిగా వినకుండా ఒక్క అంగలో బయటికి వచ్చాడు. బయట వేసిన పాత బెంచిపై దిక్కులుచూస్తూ కూర్చున్నాడు శోభన్

"హల్లో శోభన్! ఏమిటిలా వచ్చావ్?"

"మొన్న వస్తామన్నారట నిన్నటి సాయంత్రం వరకు చూచి మేడమ్‌గారు నన్ను పంపారు. మీ ఆరోగ్యం దెబ్బతిన్నదేమోనని ఆవిడ కంగారు" అన్నాడు శోభన్.

ఆ ఒక్క మాటతో ఇంద్రమోహన్ నిర్ణయాలు సడలిపోయాయి. అతను తనను తాను తిట్టుకున్నాడు. పని మధ్యలో ఆపితే యెలా!

"పూర్ణా! కాఫీ పట్టా ... అరగంటలో బస్సు వుంది" అన్నాడు కంగారుగా తన కుటుంబ సభ్యులను పరిచయం చేశాడు. అరగంట అక్కడున్న శోభన్‌కు అరమరికలులేని ఆప్యాయతలు చూస్తే అక్కడే వుండిపోవాలనిపించింది

అతను బయలుదేరుతుండగా రామలింగం వచ్చి కొడుకును ప్రక్కకు పిలిచాడు.

"ఇంద్రా! వాళ్ళు సావిత్రికి నువ్వు నచ్చావుట ఆ అమ్మాయి అలిగిందట పూర్ణ వివాహం అయ్యేవరకు ఆగుతారట. కావాలంటే కట్నం అడ్వాన్స్‌గా యిస్తారట."

"ఎవరా సావిత్రి? నాకేం అర్థంకావటం లేదు"

"ఆరోజు మనము పెళ్లిచూపులకు ఊరు వెళ్ళాం చూడన్నయ్యా. ." పూర్ణ అన్నది మెల్లగా

"మైగాడ్! ఆ అమ్మాయి పేరు సావిత్రా! నాన్నా, ఇప్పు సావిత్రి, సుమతి ఎవరూ వద్దు తరువాత ఆలోచిద్దాం..."

"వాళ్ళు ఆగొద్దూ! కావాలంటే యాభై వేచ్చి నీకంటే మించివాడినే తెస్తారు ఏదో అమ్మాయి సరదాపడిందని .."

"వాళ్ళమ్మాయి పడింది సరదా! వాడు యిష్టపడొద్దూ! కట్నకానుకలు అడగటంలేదు ఏదో లోపం అని ఈరోజు పిల్ల నిష్ఠా మనగానే మీరు ఉబ్బిపోయారా! అక్కరలేదు" అన్నది జయమ్మ

ఇంద్రమోహన్ బయట నిలబడిన శోభన్ అవస్థ గమనించి ఆ విషయాలు వదిలేయమని తల్లికి, తండ్రికి చెప్పి బయటపడ్డాడు. శోభన్ తిరిగిచూచాడు

"ఏమిటి శోభన్?"

"మీ చెల్లెలు అచ్చం మీలాగే ఉంటుంది కదూ!"

"పూర్ణ సంగతా! అందరు అంటారుగాని నేను యెప్పుడూ పరీక్షగా చూడలేదు..." అన్నాడు ఇద్దరూ బస్‌స్టాండ్‌వైపు వెళ్లారు హడావుడిగా

## 12

ప్రక్కింటి అమ్మాయికి బ్లీడింగ్ అయిందని వచ్చారు పరీక్ష చేయటానికని, ఆమెను తీసుకుని నర్సింగ్‌హోమ్‌కి వచ్చింది కాపలాదారుడు తలుపు తీశాడు ఆ అమ్మాయిని పరీక్ష చేసింది

"అబార్షన్ అవుతుంది, ఆంటీ! రాత్రికి ఇక్కడే ఉండండి" అన్నది రూపాదేవి.

చేయవలసిన ఏర్పాట్లు చేసి బయటకు వచ్చింది

"నువ్వు వెళ్లిపోతావా రూపా?"

"లేదు ఆంటీ! ఒకసారి చుట్టూ తిరిగి వస్తాను" అన్నది ఆమె ఇంద్రమోహన్ గది ముందుకు వచ్చి టక్కున ఆగిపోయింది

"ఉత్ప్రేరకం అంటే అందరికి అర్థం అయింది కదూ! తనంతట తానుగా రసాయన చర్యలో పాల్గొనదు పాల్గొన్న రసాయన పదార్థాలను ఉత్తేజపరిచి, రసాయన చర్యకు దోహదం చేస్తుంది"

"అర్థం అయిందండీ." మరో కంఠం పలికింది.

"పాఠం చెప్పేటప్పుడు శ్రద్ధగా వింటే మళ్లీ చెప్పాల్సిన అవసరం ఉండదు మేం ఏనాడు ట్యూషన్ ఎరగం"

"లేదు సార్! రేపు చదువుకు వస్తాం"

"గుడ్! అలా ఉండాలి." వాళ్ళు గుడ్‌నైట్ చెప్పి బయటికి వచ్చారు ముగ్గురు కుర్రవాళ్లు. వాళ్ల వెనుకాలే వచ్చిన ఇంద్రమోహన్ రూపమ చూచి టక్కున ఆగిపోయాడు.

"డిస్టర్బ్ చేశానా!" మర్యాదగా అడిగింది

"మీరు, యింతరాత్రి !" ఆశ్చర్యంగా చూచాడు

చెప్పింది రూప

"తొమ్మిది నుండి పదిగంటల వరకు ట్యూషన్ చెబుతున్నాను" అన్నాడు అపరాధిలా

"అలాగా !" అన్నది ఆసక్తి, అవసరమూ అర్థంచేసుకోలేకపోయింది అతను బట్టలు మార్చుకోలేదు తను క్లినిక్ నుండి ఎనిమిది నలభై అయిదుకు వెళ్లింది పదిహేను నిమిషాల్లో అన్నీ లాక్ చేయించాడా !

"మీతో వీలు చూచుకుని ఇవాళో రేపో చెప్పాలనే అనుకుంటున్నాను. మా పరిస్థితులు చాలా దిగజారిపోయాయి కనీసం తమ్ముడి చదువయినా సక్రమంగా సాగాలని ఆకాంక్ష "

"నాతో చెప్పాల్సిందేం లేదు మీరు కష్టపడుతున్నారు "

"రండి..." అతను కుర్చీపై గుడ్డ వేసివేశాడు

"ఇది మీ కుర్చీ..." అన్నాడు నవ్వుతూ అతని మంచంమీద పద్దు పుస్తకాలున్నాయి

"అవేమిటి ?"

"పద్దు పుస్తకాలండీ ! నాకు సరుకులిచ్చే కొట్టు అతను లెక్కలు చూచిపెట్టమన్నారు "

"అష్టావధానం చేస్తున్నారన్నమాట ." నవ్వింది

"పొట్టకోసం .." నసిగాడు

"ఏమిటోనండీ ! డబ్బు లేకపోతే, లేదు, లేదు అంటాము అవసరానికిమించి వుంటే అడ్డమయిన అలవాట్లు అబ్బుతాయి" అన్నది నిట్టూరుస్తూ

ఉలిక్కిపడ్డాడు విశ్వం విషయము తెలిసిందా ఏం ?

# మోహనరూప

"శోభన్ వాళ్లకు బాగా డబ్బుంది కుటుంబం మొత్తంలో కాస్త జ్ఞానం వున్నవాడు చదువుకున్నవాడు ఒక్కడే అతని అన్నకు లేని అలవాట్లు లేవు పేకాడుతూ బ్రతుకుతాడు అక్కలంతే మనిషికో ప్రేమ కథ నాన్నంటే అపార్థాలు, విషాదాలు, చూస్తే కంపరం అనుకోండి "

"మీ దగ్గర అవసరానికి మించిందే వున్నది మీరలా తయారయ్యారా! పెంపకంలో వుంటుంది" అన్నాడు

"ఆ! నిద్ర ముంచుకువస్తుంది వాచ్‌మన్‌ను పంపి ఓ కప్పు టీ తెప్పించాలి " నోటి దగ్గర చిటికె వేసింది

"ఒక్క కప్పు టీ భాగ్యానికి వాచ్‌మెన్‌ను పంపాలా ! నిమిషములో చేసిస్తాను" అన్నాడు

"పాలెక్కడివి ?" అన్నది ఆవులిస్తూ

"పౌడర్ యెప్పుడూ రడీగా ఉంటుంది "

"పౌడరు పాలా ?" కాస్త వికారంగా ముఖం పెట్టింది

"ఏమండోయ్ ! మనకు వచ్చే పాలు నికార్సయిన గేదె పాలని భ్రమపడుతున్నారా ఏం ?" స్టౌ వెలిగించాడు

"నిజమే కళ్లముందు కలుపడుగా ." నవ్వింది అతడిని చూస్తుంటే ఆమెలో తనకు తెలియని కలవరం బయలుదేరింది తీరుగా ఉండే రూపమే కాదు తీరుగా ఉండే మాట, అందరిని ఒకే రకంగా చూడగల్గిన సంస్కారము వచ్చే వారంతా అతడిని వరసపెట్టి పిలుస్తారు 'అన్నా' 'బాబాయ్', 'అబ్బాయ్', 'బిడ్డా', 'సంతులూ', 'కాంపౌండరూ' అని రకరకాలుగా పిల్చినా చిరునవ్వుతో జవాబిస్తా[illegible] అతడు బీదవాడయి పుట్టటమే నేరమన్నట్టుంది

"తీసుకోండి మళ్లీ గుర్తుకు వస్తే ఇంద్ర మోహన్ టీ చెయ్యాలి అంటారు" అన్నాడు టీ కప్పు అందిస్తూ తనూ గ్లాసులో ఒంపుకున్నాడు

"మా పుణ్యమా ! మీరు యెత్తిన అవతారాలు చాలవని వంటవాడి అవతారం యెత్తుతారా ఏం ?"

"వంటవారే టీ, కాఫీ చెయ్యాలని ఉందా ! " మంచం వారగా కూర్చున్నాడు

'చాలా తియ్యగా ఉంది "

"పంచదార యెక్కువయిందా ?"

"కాదు మీ అభిమానం "అన్నది నవ్వుతూ అవును, కాదు అనలేదు ఇద్దరూ మౌనంగా టీ త్రాగారు

"మీరు భోజనం చేసి ఒకసారి అటు వస్తారా" లేచిందామె

"ఇప్పుడే వస్తాను పదండి" అన్నాడు అరిగిపోయిన ఆకు చెప్పులు వేసుకుని

అక్కడ రోగి విపరీతంగా మూల్గుతున్నది ఆమె ఏదో ఇంజక్షన్ ఇచ్చింది ఆమె పల్స్ వగైరాలు చూచివచ్చి కూర్చుంది

"శోభన్‌ను పిలువనా !"

"అక్కరలేదు నాకు ఇంతవరకు ఇలాంటి కేసు తటస్థపడలేదు మీరు భోజనం చేసి పడుకోండి "

"ఫరవాలేదు " స్టూలు లాక్కుని కూర్చున్నాడు

"మీ విశ్వం జావా కొన్నారట కదా "

"అలాగా ! ఈసారి నా సమస్యలే నాకున్నాయి వాడితో ఎక్కువగా గడపలేకపోయాను" అన్నాడు విశ్వం ఉన్న స్థితి ఊహించుకుని బాధపడుతూ

"ఒక్క విషయం చెబుతారా ?"

# చెవిటివాళ్లకోసం ప్రత్యేక విద్యా విధానం

ప్రపంచంలో శబ్దానికి అత్యంత ప్రముఖ స్థానం ఉంది భాష రూపంలో భావాన్ని వెలువరించేది శబ్దం ఆ శబ్దాన్ని విననోచుకోని పిల్లలు ప్రతి 300 మందికీ ఒకరు చొప్పున పుడుతున్నారు వినికిడిశక్తి లోపంవల్ల వారికి మాటకూడా కరువవుతుంది అలాంటి పిల్లల్ని చిన్న వయస్సులోనే గమనించి తగిన చికిత్స, శిక్షణల ద్వారా వారికి వాక్కుని ప్రసాదించడం ఎంతైనా అవసరం

మదరాసులోని "షానవాజ్ స్పీచ్ అండ్ హియరింగ్ ఇన్‌స్టిట్యూట్"లో వినికిడిశక్తి లోపం ఉన్న పిల్లల కోసం "స్పీచ్ థెరపీ స్కూల్ ఫర్ ది డెఫ్"ని నిర్వహిస్తున్నారు ఈ స్కూల్‌లో బాలబాలికలకు సంవత్సరంన్నర వయస్సు మంచీ చికిత్స, శిక్షణ యిస్తారు అత్యంత ఆధునాతనమైన ఎలక్ట్రానిక్ సాధనాల సహాయంతో, నిపుణులైనవారు వినికిడి, వాక్కులకు సంబంధించిన దోషాలను పరీక్షించి, రోగ నిర్ణయం చేసి తగిన చికిత్స, శిక్షణ యిస్తారు

శ్రీ మెహబూబ్ షా నవాజ్ ఈ సంస్థకు డైరెక్టరు ఈయన మైసూర్‌లో ఎం ఎస్‌సి పాసై, "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్"లో తర్ఫీదు పొంది పట్టా పుచ్చుకున్న యువకుడు మదరాసులో ప్రముఖ ఇ ఎన్ టి (చెవి, ముక్కు, గొంతు వ్యాధుల) నిపుణులు డాక్టర్లు రామలింగం, సుబ్రహ్మణ్యంగార్ల వద్ద వాక్కు, వినికిడికి సంబంధించిన సమస్యలపై ముఖ్య సలహాదారుగా కొన్ని సంవత్సరాలు పని చేసారు స్వయంగా మద్రాసులోనే స్పీచ్ థెరపీ అండ్ హియరింగ్ క్లినిక్‌ని నిర్వహించారు తమతో మాట్లాడటానికి వచ్చినవారితో నిమిషానికి 300 మాటల వేగంతో సంభాషించగలగటం శ్రీ షానవాజ్ ప్రత్యేకతలలో మరొకటి.

మదరాసు అమింజికరైలోని 82, అయ్యావు నాయుడు కాలనీలో ఉన్న ఈ స్కూలులో మొత్తం 7 భాషలలో (ఇంగ్లీషు, తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, మలయాళం, ఉర్దూ) చికిత్స, శిక్షణ విధానం లభ్యమవుతుంది

అందులోనే ఉండే పిల్లల కోసం అన్ని వసతులు, సౌకర్యాలు కల హాస్టలు ఉంది పిల్లల్ని జాగ్రత్తగా చూడటానికి శిక్షణ పొందిన నర్సులు,




ఆయాలు ఉన్నారు ఆటల ద్వారా మాట్లాడటం నేర్చుకోడానికి ప్రత్యేక విద్యుదయస్కాంత సాధనాలు అమర్చు కల ఆటస్థలం, పిల్లల పార్కు ఉన్నాయి

వినికిడిశక్తి లేని పెద్ద పిల్లలకు ఉన్నత పాఠశాల, వృత్తి శిక్షణ కేంద్రం కూడా ఈ స్కూలుకి అనుబంధంగా ఉన్నాయి

వాక్కు, వినికిడి శక్తికి సంబంధించిన అన్ని సమస్యలకూ ఈ షానవాజ్ సంస్థ చక్కని సమాధానం చెబుతుంది ●

# పెరుగుతున్న సంవత్సరాలు కాల్షియం-శాండోజ్® సంవత్సరాలు










పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి12తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

## కాల్షియం-శాండోజ్®

### గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/25D TEL/Rev.

# జి. వి. జి. పేజీ

***శివాజీ శ్రమ***

''పద్మిని అమెరికా వెళ్లిపోయినప్పట్నించీ నేను నటించే చిత్రాల్లో తగిన హీరోయిన్‌ను ఎన్నుకోవడం మహా కష్టమైపోతోంది,'' అని నిస్పృహను వెల్లడి చేసిన శివాజీ గణేశన్ స్వయంగా నిర్మించే ''టిప్పు సుల్తాన్'' చిత్రంలో ప్రధాన పాత్రధారణ కోసం తొలి సారిగా బోడి గుండు చేసుకోబోతున్నాడు.

***శ్రీ భాస్కర చిత్ర 4వ చిత్రం***

పి. సుశీల : ''మీ మంచితనానికి చేస్తున్నాను
మరోసారి వందనం.
ఎస్. పి. బి : ఆఁ... అవునా ?
అది వందనమో శ్రీ చందనమో
హృదయాలు పొందిన
స్పందనమే.''

మాస్టర్ వేణు సంగీత దర్శకత్వంలో సి. నారాయణరెడ్డి గీతం జెమినీ స్టూడియోలో ధ్వనిముద్రిక చేయబడడంతో బి. ఎ. సుబ్బారావు దర్శకత్వంలో ఎ. పుండరీకాక్షయ్య నిర్మించే కొత్త వర్ణచిత్రానికి జూన్ 16న ప్రారంభోత్సవం జరిగింది. ఆ పాటకు ముందు మధ్యాహ్నం సరిగ్గా 2 గం. 40 నిమిషాలకు బి. వి. మోహన్‌రెడ్డి (కర్నూలు) నిర్ణయించిన సుముహూర్తంలో ఒక శ్లోకం పై గాయనీ గాయకులతో రికార్డ్ చేయబడింది. ఎన్. టి. ఆర్., వాణిశ్రీ, జగ్గయ్య, గుమ్మడి ప్రభృతులు పాల్గొనే ఈ చిత్రం షూటింగ్ జూలై 31న ప్రారంభమై, ఆగస్ట్-సెప్టెంబర్ నెలల్లో పూర్తవుతుంది. గొల్లపూడి సంభాషణలకర్త. గోఖలే శిల్ప దర్శకుడు. పేరాల సుబ్రహ్మణ్యం సహకార దర్శకుడు. కందస్వామి కూర్పు, ఎ. బి. ఎల్. ప్రసాద్ నిర్మాణ నిర్వహణ, డి. బ్రహ్మం ప్రొడక్షన్, సి. నా. రె. గీతాలు గల ఈ వర్ణచిత్రం ''ఆస్తులు అంతస్తులు కంటే అనురాగమే గొప్పదని నిరూపిస్తుంది'' అని తెలియజేశారు ఉత్తమాభిరుచులు, ఉన్నతాశయాలు గల నిర్మాత అట్లూరి పుండరీకాక్షయ్య.



'వయసు పిలిచింది'లో శ్రీప్రియ, రజనీకాంత్

''తెలిస్తే చెబుతాను అడగండి.''

''మీకంటే యెక్కువ యెవరికి తెలుస్తుంది ? మీ స్నేహితుడు యెలాంటివారు ?''

''అదేం ప్రశ్న! స్నేహపాత్రుడు. మావాడి గురించి అనుమానం ఎందుకు వచ్చింది ?''

''అనుమానం మనిషి అనుకుంటాను. మనుష్యులు మంచివారయినా మనసులు, వయసు చెడ్డవిట. జాగ్రత్తగా ఉండమని హెచ్చరించాడు'' అన్నది.

''ఓ అదా ! మొదటినుండి వాడికి స్త్రీలు పువ్వులాంటివారు, జాగ్రత్తగా ఉండాలనే పాలసీ ఉందండి. అందుకే వ్రాసి ఉంటాడు.''

''మా వృత్తిలో పలురకాల మనుష్యులతో మెలుగవలసి ఉంటుందని తెలియదా !''

''తెలుసు, వాడి తాపత్రయం వాడిది...'' అతని మాట పూర్తికాకముందే రోగి మూల్గులు వినిపించాయి. ఇద్దరూ గదివైపు వెళ్లారు. అరగంట తరువాత అబార్షన్ అయింది. కావల్సిన సహాయం చేసి, రూపాదేవి కారెక్కింది.

''గుడ్ నైట్...'' ఆమె కారు వెళ్లేవరకు అక్కడే ఉండి, వచ్చి భోజనం చేసి నిదుర పోయాడు.

మర్నాడు లేచి టీ త్రాగుతుండగానే రూపాదేవి వచ్చింది.

''మీ టీ కోసం వచ్చానని అనుకునేరు. అర్జంటుగా మనం దగ్గర్లో షూటింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలి.''

''మీరు టీ అడక్కపోయినా ఇచ్చే బాధ్యత నాకుంది...'' సగం గ్లాసు టీ ఆమెకిచ్చి బట్టలు వేసుకున్నాడు.

''గుడ్ ! అర నిమిషంలో తయారయ్యారు. శోభన్ ఆడవారికంటే యెక్కువ అలంకరించుకుంటాడు.'' ఇద్దరూ వచ్చి బయట నిలబడిన వ్యాన్లో యెక్కారు.

''డ్యూయెట్ సాంగ్ పిక్చరైజేషన్ అట.

## మోహనరూప

నీళ్ల కవతల ఉండి, రైజింగ్‌సన్ తీసుకుందామనుకుంటే, హీరోయిను పడిపోయిందట.'' అక్కడకి వచ్చినతను చెప్పాడు. వీళ్లు వెళ్లేసరికే జనం జాతరలా ఉన్నారు.

''ఇంత ప్రొద్దున్నే వీళ్లకెలా తెలిసింది !'' ఇంద్రమోహన్ ఆశ్చర్యపోయాడు.

''సినిమా షూటింగులంటే ఇలాంటి న్యూసెన్స్ వుంటుందని మిమ్మల్ని రమ్మన్నాను...'' అన్నది. అందరూ వున్నచోటికి వెళ్ళారు. త్రొక్కిసలాటగా వుంది. దాదాపు లాక్కుపోయినట్టే తీసుకుపోయాడు ఇంద్రమోహన్. జనాన్ని కంట్రోల్ చెయ్యటం మహ కష్టమయిపోయింది.

''సార్ ! మీరింకోవైపు వెడితేగాని, వీళ్ళు కదలరు.'' ఇంద్రమోహన్ హీరోకు సలహా యిచ్చాడు. అతను కదిలాడు. జనం కదిలారు. అక్కడే వేసిన టెంట్ దగ్గరకు వెళ్ళారు. హీరోయిన్ తల్లి స్ప్రూన్‌తో పళ్ళరసం పడుతుంది.

రూపాదేవి వెళ్ళి, ఆమెను పరీక్షించి, కొన్ని ప్రశ్నలు అడిగింది.

''నిన్న ఆహారంలో ఏదయినా మార్పున్నట్టు అనిపించిందా ?''

''మామూలుగానే తీసుకున్నాను. గోంగూర పచ్చడి మాత్రం కాసింత ఎక్కువ తిన్నాను.''

''ఏది నాలుక చూపండి.''

చూపింది. రూప క్షణం ఆలోచించింది. ఆమెకు కంగారుపడవల్సిందేం కనిపించలేదు.

''ఈరోజు విశ్రాంతి తీసుకోండి. రేపటికి లేచి తిరుగుతారు. విశ్రాంతి లేమివల్ల వచ్చింది'' అన్నది. ఏవో మందులు వ్రాసిచ్చింది.

''వస్తానుమరి అవసరం అనుకుంటే మనిషిని పంపండి.'' రూప లేచింది. రాణి తల్లి కాఫీ త్రాగి వెళ్ళమని పట్టుపట్టింది.

''అవునండీ ! యింత శ్రమపడి వచ్చారు. కాఫీ అయినా తీసుకోకపోతే ఎలా ?'' అన్నది.

''బయట మా మేనేజరుగారున్నారు...''

''పిలిపిస్తాను...'' తల్లిగారు కాఫీకి ఆర్డరువేసి, ఇంద్రమోహన్‌ను పిలిపించింది.

ఇంద్రమోహన్ రాణిని చూచి తెల్లబోయాడు. రాణి చిరునవ్వుతో పలకరించింది.

''మీ పిచ్చిడి అయిపోయిందనుకుంటాను.''

''ఆఁ ... లేదు. ఆరోగ్యం బాగాలేదు ... మీరెలా వున్నారు ?'' కంగారుగా అడిగాడు. తన ముఖంలోని భావాలు ఎవరు చూడవద్దనుకున్నాడో వాళ్ళు చూడనే చూచారు.

''మిగిలినవాళ్లంతా స్టేట్స్‌లోనే వున్నారా?'' రాణి ప్రశ్న కాదు ఇంద్రమోహన్‌పాలిట మరో ఆటంబాంబు వేసింది.

''కొందరున్నారు... కొందరొచ్చారు. తీరికగా తరువాత మాట్లాడుదాం. కాఫీ త్రాగారా ? విశ్రాంతి కావాలి మీకు...'' ఒకటికి ఒకటి మాట్లాడాడు.

''ఇంద్రమోహన్‌గారు పరిచయమే నన్న మాట.'' రూప తల పంకించింది. కాఫీ వచ్చింది. అతనికి కషాయంలా తోచిందా కాఫీ. మాట తప్పించాలని చూచాడు.

''వీరు, వీరి ఫ్రెండ్స్ మొదటిసారి అమెరికా నుండి వచ్చినప్పుడు కలిశారు...''

రాణి చెప్పే విషయాలు వింటుంటే ఆమె గొంతు టపీమని నొక్కాలనిపించింది. ఆరోగ్యం బాగా లేనప్పుడు విశ్రాంతి తీసుకోరాదూ ! పూర్వాపరాలు వెల్లడించడం దేనికో ! సెలవు తీసుకుని వచ్చి, వ్యాన్లో కూర్చున్నాడు. ఇద్దరూ నర్సింగ్‌హోమ్ చేరారు. రూపాదేవి గంభీరంగా ఉండిపోయింది.

''రూపాదేవిగారూ...''

''గారె, వడ ఏం లేవు. నాకు క్లినిక్ టైము'' ఆమె చర, చర ఇంట్లోకి వెళ్లిపోయింది. తనూ పెట్టె బేడ సర్దుకుని వెళ్లిపోదాం అనుకున్నాడు. గదిలోకి వచ్చి కూలబడిపోయాడు.

*[ఇంకా వుంది]*

## ప్రేమ - పగ

రమణరావు ఒక బల్లమీద కృష్ణుడి పోజులో పడుకొని కునుకుతీస్తున్నాడు. రాజా లోపలికొచ్చి చూసి, ''బాబాయ్!'' అంటూ విజిల్ వేశాడు. రమణయ్య చివుక్కున లేచి, ''బావా! ఎప్పుడు వచ్చితి వీవు?'' అని పద్యం అందుకున్నాడు.

''బాబాయ్! ఆపు! యింతసేపూ నేను నీకు కనిపించలేదన్నమాట?'' అన్నాడు రాజా.

''విజిల్ వినిపించింది. నాటకం అనుకొని పాడేశాను. సరేగాని, ఏమిట్రా ఈ రాక?''

''ఇంటినుంచే వస్తున్నాను బాబాయ్. కొన్నాళ్ళపాటు యిక్కడే వుంటాను.''

''సమస్త ధన కనక వస్తు వాహనాలుండి— నీవు నా యింట వుండుటయా — కుచేలు డింటికి కృష్ణుడు వెళ్ళినట్లు?''

''నువ్వు కుచేలుడి వెందుకు అవుతావులేగాని— బయట సైన్ బోర్డుమీద నీ పేరుకు ముందేదో తగిలించుకున్నావేమిటి?''

''అదా? మా బిరుదు — రంగమార్తాండ రమణారావు.''

''ఎవరిచ్చారు?''

''ఇప్పుడున్నవారందరికీ ఎవరిచ్చారు? ఇల్లు కుదవబెట్టి, ఒక చిన్న సభ పెట్టి, నేనే తగిలించుకున్నాను.''

సున్నితమైన హాస్యంతోపాటు గంభీరమైన ఇతివృత్తం గల అమృతా ఫిలిమ్స్ ''ప్రేమ — పగ''లో ''ప్రేమలో రగిలిన పగ — పగలో ప్రకాశించిన ప్రేమ ... ఈ రెండిటి ఘర్షణ చక్కగా రూపొందించబడింది,'' అని తెలియ జేశారు ఈ చిత్ర కథకులు, ఈ చిత్రాన్ని సమర్పించే ఎం. బాలయ్య, బి. ఏ ... ఆయనతో పాటు మురళీమోహన్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, మాడా, సత్యేంద్రకుమార్, మిక్కిలినేని, సారథి, సావిత్రి, లత, రూప పాల్గొన్నారు. అప్పలాచార్య సంభాషణలకర్త. ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. నిర్మాతలు: అలవర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు.

## కటకటాల రుద్రయ్య

శాంతిని సముద్రతీరానికి తీసుకెళ్ళి, ఆలోచనలో పడ్డాడు అర్జున్. ఏమిటా ఆలోచన అని అడిగింది శాంతి.

''ఎలా మొదలుపెట్టాలా అని.''

''కథా?''

''నిజం.''

''నిజానికి ఆలోచన ఎందుకు?''

''నిప్పులాంటిది గనుక.''

''ఫర్వాలేదు — చెప్పండి.''

''కొన్నేళ్ళక్రితం రాజా అనే వ్యక్తి జైలు నుంచి తప్పించుకు పారిపోయాడు. ధర్మరాజు అనే వ్యక్తిని హత్యచేసి, ప్రభుత్వం కళ్ళు కప్పి - ప్రభుత్వం కళ్ళముందే తిరుగుతున్నాడు.''

''ఇంకేం? పట్టుకోవచ్చుగా?''



'పదహారేళ్ల వయస్సు'లో ......................

''నువ్వొక దొంగ — నిన్ను అరెస్ట్ చెయ్యమని ఎవరైనా చెప్పారనుకో. ఆధారాలు లేకుండా నిన్ను అరెస్ట్ చేయగలనా?''

''కరెక్ట్.... అయితే ఆధారాలు సంపాదించండి.''

''అందుకేగా నిన్నిక్కడికి రప్పించింది?''

''నేనేం చెయ్యగలను?''

''నువ్వే చెయ్యగలవు. కావలసిన ఆధారాలు నువ్వే సంపాదించగలవు. కారణం — అతను నీ అన్న.''

''నో!'' అని గట్టిగా అరచి, లేచింది శాంతి.

కాబోయే భర్త — స్పెషల్ ఆఫీసర్ అర్జున్ (రామకృష్ణ), తన అన్న రాజా (కృష్ణంరాజు)ను అనుమానిస్తూ, తననే ఆధారాలు తెమ్మన్నందుకు కలవరపడిపోయింది శాంతి (జయచిత్ర). దాసరి నారాయణరావు కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో వడ్డే శోభనాద్రి నిర్మించే ''కటకటాల రుద్రయ్య'' స్కోప్ వర్ణ చిత్రానికి నిర్వహణ: వడ్డే రమేష్.


## హెలెన్‌కు కలిగిన విస్మయం

''అల్లావుద్దీన్ — అద్భుతదీపం'' తమిళ చిత్రం శ్రీ సత్యా స్టూడియోస్‌లో తయారౌతోంది. అందులో నర్తకిగా బుక్ అయిన హిందీ తార హెలెన్ మేకప్ వేసుకొని, ఫ్లోర్‌లోకి అడుగెట్టగానే భారీ సెట్టును చూసి, ''అబ్బ! తమిళ చిత్రానికి యింత పెద్ద సెట్టా? గిట్టుబాటవుతుందా!'' అని ముక్కుమీద వేలు వేసుకుందట.

'కటకటాల రుద్రయ్య'లో......................




EVEREADY®
LEAKPROOF
EVEREADY
అత్యుత్తమ విలువ!
రూ.1.95 మాత్రమే
(పన్నులు అదనం)



ల్వర్ ఎవరెడి
కాలం శక్తితో సుస్థిరమైన విద్యుత్ శిఖరం
సిల్వర్ ఎవరెడి విన్యాసంలో మీరు కూడా పాల్గొనండి.
భారత దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న
లీక్ ప్రూఫ్ బ్యాటరీ. అత్యుత్కృష్టమైన ఎవరెడి
సాంకేతిక నైపుణ్యమే దీనికి పునాది--
సిల్వర్ ఎవరెడి. 3 సైజులలో
UNION CARBIDE
లింటాస్-EVRS-4-2639 TL



'రాజపుత్ర రహస్యం'లో



'సింహబలుడు'లో

# * జి. వి. జి. పేజీ *

### రాజపుత్ర రహస్యము

విదేశీ వీరులను జయించిన కారణాన ఆ రాజ్యానికి అతిథిగా వెళ్లిన గజేంద్రుడు (ఎన్ టి ఆర్) అక్కడ్నించి బయలుదేరే సన్నాహంలో వుండగా — రాకుమారి ప్రియదర్శిని (జయప్రద) "రాజ్యంలో వీరులందరికీ తలమానికం అనిపించుకున్నారు మరుక్షణంలో నాకు దూరమవుతున్నారు," అంది బాధతో

"మనమెంత దగ్గరో — ఈ దూరం అనుక్షణం గుర్తు చేస్తూంటుంది," అన్నాడు గజేంద్రుడ

"త్వరగా వస్తారుగా ?"

"రావడానికి నీ దగ్గర్నించి వెళ్తేగా ? మహారాజు పంపే ఓ రాయబారి వెళ్తున్నాడు మనస్సు పోగొట్టుకున్న ప్రియుడు — ప్రియదర్శిని మనస్సులోనే భద్రంగా వుంటాడు," అంటూ గజేంద్రుడు పయనమయ్యాడు

ఎస్ డి లాల్ దర్శకత్వంలో వై లక్ష్మయ్య చౌదరి, సి ఎస్ రాజు నిర్మించిన "రాజపుత్ర రహస్యము" సినిమాస్కోప్ వర్ణ చిత్రానికి గొల్లపూడి రచన, మహదేవన్ సంగీతం, విన్సెంట్ ఛాయ, ఎలం - వాలి శిల్పం, కోటగిరి గోపాలరావు కూర్పు శాఖలను నిర్వహించారు సమర్పణ వై. నాయుడమ్మ.

### రాధాకృష్ణ

అత్యుత్తమ చిత్రం కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆంధ్ర ప్రేక్షకులకు దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన అన్నపూర్ణ కళానికేతన్‌వారి "రాధాకృష్ణ" వర్ణచిత్రం సంపూర్ణ సంతృప్తి నివ్వగలదని రష్షెస్ చూసిన వారందరి ఏకాభిప్రాయం కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో యద్దనపూడి సులోచనారాణి విరచిత నవలకు సత్యానంద్ సంభాషణలు, కొసరాజు, దాశరథి, సి నారాయణరెడ్డి, వేటూరి గీతాలు, ఎస్ రాజేశ్వరరావు సంగీతం, ఎ విన్సెంట్—కె ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, ఎం ఎస్ మణి కూర్పు తెర వెనుక హంగులు శోభన్‌బాబు, జయప్రద, చలం, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య మాడా, భానుప్రకాష్, సూర్యకాంతం, రమాప్రభ, గిరిజ తారాగణం సహ నిర్మాతలు కొసరాజు భానుప్రసాద్, పి గంగాధరరావు

### విజయకాంతి పిక్చర్స్

పి సుబ్రహ్మణ్యం స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తమ్మా మరిరెడ్డి, ముత్యాల నాగేశ్వరరావు నిర్మించే తొలి చిత్రానికి పూర్ణా పిక్చర్స్ జి విశ్వనాథ్ క్లాప్, మురళీమోహన్ స్విచ్ ఆన్‌తో ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, ప్రసాద్ బాబు, కాంతారావు, కె. కె. శర్మ, మాధురి, మాధవి, ఉషశ్రీ, సత్తిబాబు, చలపతిరావు, కొత్త నటుడు మదన్‌మోహన్ పాత్రలనే ఈ చిత్రానికి జాలాది రచన, సుధాకర్‌రాజు ఛాయ, రాజేంద్రకుమార్ శిల్పం, బాలు కూర్పు నిర్వహిస్తున్నారు

### శ్రీ సారథి స్టూడియోస్ ప్రొడక్షన్ నెం 12

జూన్ 9న మద్రాసు విజయ గార్డన్స్‌లో జరిగిన "అన్నదమ్ముల సవాల్" శతదినోత్సవాన్ని పురస్కరించుకొని, శ్రీ సారథి స్టూడియోస్ సిబ్బందికి ఒక నెల జీతాన్ని బోనస్‌గా ఇస్తున్నట్లు స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ జి దుర్గాప్రసాదరావు తెలియజేశారు ఆగస్టు చివరి వారంలోగాని, సెప్టెంబర్ మొదటి వారంలోగాని ప్రారంభమయ్యే వీరి తదుపరి చిత్రం (స్కోప్—కలర్)లో కృష్ణ, రజనీకాంత్ ముఖ్య భూమికలు ధరిస్తారు మహారథి రచన సత్యం సంగీతం, ఎస్ ఎస్ లాల్ ఛాయ, కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వం నిర్వహిస్తారు

### పారితోషికం వాపస్ !

"పరువమళై" అనే తమిళ చిత్రంలో నటించినందుకు జరీనావహాబ్‌కు ఇచ్చిన పారితోషికాన్ని నిర్మాతకు వాపసు చేసేసింది అందుకామె చెప్పిన కారణం ! "తమిళ చిత్రంలో కథానాయిక పాత్ర ధరించాలని చాలా కాలంగా ఆశపడుతూ వచ్చాను అది ఇంత కాలానికి నెరవేరింది నాకీ మహదవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతతో ఈ పైకం వాపసు చేస్తున్నాను."

## శభాష్ గోపీ

అప్పుడే స్నానంచేసి, చంకన బిందెతో కాలువ ఒడ్డుకు చేరుకున్న సరోజ (కవిత) క్రీగంట రాఘవ (మురళీమోహన్)ను చూసిందేగాని, అతను ఎత్తుకున్న గోపి (బేబీ మంజుల)ని గాని, పక్కనున్న రాము (బేబీ తులసి)ని గాని చూడలేదు తడిబట్టలలో వున్న సరోజవంక రాఘవ పదే పదే చూస్తూండగా — ''జపాను బొమ్మల్లాగ మీ రెండు బుర్రలూ అలా అలా తిరిగిపోతున్నాయేమిటి ?'' అన్నాడు గోపీ కొంటెగా

సరోజ ఏయ్ ! ఎవరబ్బాయివి నువ్వు — భలే చిలిపిగా మాట్లాడుతున్నావ్ ?

రాఘవ మా రాజన్నయ్య కొడుకు గోపి

సరోజ : గోపీయా ? పేరెంతో బావుంది.

రాఘవ : నీకన్నీ బావుంటాయ్ — ఎందుకంటే నీ మనస్సు బావుంటుంది కాబట్టి.

గోపి : బాబాయ్ ! మనస్సంటే ఏమిటి ?

సరోజ : శభాష్ గోపీ ! అలా అడుగు.

ఇంతలో రాము ''బాబాయ్ ! మనస్సంటే యిక్కడుంటుంది కదూ ?'' అంటూ తన గుండెవంక చూపించాడు. గోపి ''ఓ అదా ?'' అంటూ సరోజ గుండెవైపు చూస్తూ, ''బావుంటుందా బాబాయ్ ?'' అన్నాడు.

సరోజ సిగ్గుతో తల వొంచుకొని, ముసిముసి నవ్వులతో బయలుదేరింది.

''బాబాయ్ ! మనస్సేమో కాని, ఆవిడ మాత్రం బలే బావుంది బాబాయ్ !'' అన్న గోపీని ''ఛ ... నోర్ముయ్ !'' అని నవ్వుకుంటూ కింద దింపాడు రాఘవ.

మానికొండ మధుసూదనరావు దర్శకత్వంలో జి. వి. రాఘవయ్య నిర్మిస్తున్న ''శభాష్ గోపీ'' వర్ణచిత్రంలో ఈశ్వరరావు, సారథి, హరిబాబు, ప్రసాద్‌బాబు, మూర్తి, పొట్టిప్రసాద్, సాక్షిరంగారావు, త్యాగరాజు, చిట్టిబాబు, కాంచన, జయ, చైతన్య, నిర్మల, పుష్పకుమారి పాత్రధారులు కథ, మాటలు ఆదుర్తి నరసింహమూర్తి సంగీతం రాఘవులు ఛాయ వి ఎస్ ఆర్ కృష్ణారావు సహకార దర్శకుడు చిట్టిబాబు

## విదేశాలలో తమిళ చిత్రాలు

నటి మంజుల దర్శకత్వం వహించే ''తొట్టాల్ పూమలరుమ్'' (తాకితే పువ్వు వికసిస్తుంది) అనే చిత్రం షూటింగ్ ఆగస్ట 3 వ లండన్‌లో ప్రారంభమౌతుంది ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్ వగైరా దేశాలలో కూడా తయారయ్యే ఈ చిత్రంలో మంజుల భర్త విజయకుమార్ హీరో మంజుల నటించడంలేదు, నాయికగా ఒక కొత్త నటిని పరిచయం చేస్తుందట

## దొంగల వేట

ఆఫీసర్ రమేష్ ! ఇలాంటి అవాంతరాలు వచ్చి నప్పుడే అనుకోని సంఘటనలు ఎదురౌతుంటాయి మనం అన్నీ పట్టించుకో కూడదు వాళ్ల ధోరణి వాళ్లది — మన ధోరణి మనది

రమేష్ అదేలా సార్ ? వాళ్లు తిన్నగా మన దారికే అడ్డంగా వచ్చి నిలుచుంటున్నారు. వాడు అడిగిన ఇరవై లక్షలూ ఇచ్చేస్తారట

ఆఫీసర్ ఇస్తే ఇవ్వనీ . ఆ డబ్బు అందుకోడానికి వాడు బయటకు రావాలిగా ? అప్పుడే మనం పట్టుకుందాం చూడు, రమేష్ ! ఉచ్చం, నీచం లేని నేరస్థుల్ని పట్టుకోడానికి ఒక్కొక్కప్పుడు మనం బిగించిన ఉచ్చుల్నే మనమే వదులు చెయ్యాల్సి వస్తుంది ఇట్స్ ఆల్ ఇన్ ది గేమ్. .కేరీ ఆన్ .

కృష్ణ (రమేష్), జగ్గయ్య (సీనియర్ ఆఫీసర్) పాల్గొన్న త్రిమూర్తి ప్రొడక్షన్స్ ''దొంగల వేట'' వర్ణచిత్రంలో జయప్రద నాయిక. కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. పి. బాబ్జీ, జి. సాంబశివరావు నిర్మాతలు.

## రామేశ్వరం పెళ్ళి


తమిళ నటుడు బాలాజీ నిర్మించే చిత్రాలలో నటీనటులకు కాఫీగాని, మంచినీళ్లుగాని ఇవ్వడానికి ఒక్కొక్కరికి ఒక్కో స్టెయిన్‌లెస్‌స్టీల్ టంబ్లర్లు, విశ్రమించడానికి వాలుకుర్చీలు ప్రత్యేకంగా ఉంటాయి వాటిమీద ఆ తార్ల పేర్లుకూడా రాసి ఉంటాయి కొంతకాలం పాటు తెరమరుగైన జయలలిత పేరుగల టంబ్లర్, కుర్చీ ఇప్పటికీ ఆ సంస్థలో ఉన్నాయి ''ఇంకా ఆమె పేరెందుకూ ? తీసెయ్యకూడదూ ?'' అని బాలాజీకి ఎవరో సలహా ఇచ్చేలోపునే మళ్లీ జయలలిత చిత్రాలలో నటించడం ప్రారంభించింది ఇ వి ఆర్ పిక్చర్స్ తమిళ చిత్రంలో శివాజీ గణేశన్ పక్కన నటిస్తోంది.

''ఇటుపైన తాగుడు మానేస్తాం,'' అని చెప్పేవారు ఎలా మానలేరో ''ఇటుపైన సినిమాలలో నటించడం మానేస్తాం,'' అని ప్రకటనలిచ్చే వారు కూడా మానలేరని వ్యాఖ్యానించా డొక మహాశయుడు

వివాహితురాలైన శ్రీవిద్య, మగ శిశువుతల్లి అయిన తమిళ నటి సుజాత కూడా మళ్లీ చిత్రాలలో నటించబోతున్నారు

''నాకొక మగబిడ్డ పుట్టాడు ఇక చూసుకోండి - 'మీ అబ్బాయిని కూడా సినిమాలలో నటింపజేస్తారా ?' అని ఏ పత్రికేయుడైనా నన్ను అడక్కుండాపోదు,' అని చమత్కరించిందట సుజాత

''సీతామాలక్ష్మి'' ఫేమ్ తాళ్లూరి రామేశ్వరి తనతో పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో శిక్షణ పొందుతున్నప్పుడు ప్రేమించిన బాలీ అనే యువకుని త్వరలో వివాహమాడబోతోంది ఆ తర్వాత కూడా సినిమాలలో నటిస్తుందట



'ప్రేమ — పగ' లో గుమ్మడి, సావిత్రి

## పదహారేళ్ల వయసు

కుంటోడు, గంగమ్మ సంత నుంచి పడవలో వస్తున్నారు

''అత్తా !''

''ఏంట్రా ?''

''మల్లిని వాకిచ్చి పెళ్లిచెయ్యవంట కదా ? ఊరికెనే పని చేయించుకుంటానికి 'అల్లుడూ — అల్లుడూ' అని పిలుత్నావంట ! మాకాలమ్మ సెప్పింది ''

''ఇల్లు సూసి పిల్లి సవత్తాడిందంట. అది పట్టి పాడుమొహందిరా అన్నీ ముదనష్టపు కబుర్లు సెప్తాది నువ్వేయ్యేం యినబోకయ్యా!''

చంద్రమోహన్, నిర్మల పాల్గొన్న రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వర్ణచిత్రం ''పదహారేళ్ల వయసు'' విడుదలకు సిద్ధంగా ఉంది శ్రీదేవి నాయిక. కె రాఘవేంద్రరావు దర్శకుడు అంగర సత్యం, మిద్దె రామారావు, అంగర లక్ష్మణరావు నిర్మాతలు. సమర్పణ దామిశెట్టి నళినీరంజనరావు.

## సంక్షిప్త చిత్ర వార్తలు

★ విఖ్యాత నటుడు, దర్శక నిర్మాత ఎన్ టి రామారావుకు, ప్రముఖ కవి డాక్టర్ సి నారాయణ రెడ్డికి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ''కళాప్రపూర్ణ'' బిరుదునిచ్చి సత్కరింపబోతోంది

★ వి మధుసూదనరావు దర్శకత్వంలో అల్లూరి హనుమంతరావు సమర్పించే శాంతిశ్రీ వారి వర్ణచిత్రం షూటింగ్ జూలై 16 నుంచి ఆగస్ట్ 20 వరకు విజయవాడలో నిర్విరామంగా జరగడంతో పూర్తవుతుంది శ్రీధర్, నారాయణ రావు, కాకరాల, జి నిర్మలతోపాటు నాయికగా ఓ కొత్త నటి పరిచయం గావింపబనుతుంది ఆత్రేయ రచన, సత్యం సంగీతం, ఎస్ వెంకట రత్నం ఛాయ, సంజీవి కూర్పు గల ఈ చిత్రానికి కె ఎస్ ప్రకాశరావు, డి ప్రసాదరావు నిర్మాతలు

★ హేమా పిక్చర్స్ పతాకంలో రామచంద్ర రావు నిర్మించే ''చెయ్యెత్తి జై కొట్టు'' చిత్రానికి కొమ్మినేని శేషగిరిరావు దర్శకుడు

★ దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, ాటలు, దర్శకత్వం, నిర్మాణంలో తయారయ్యే రక్షప్రభు ఫిలిమ్స్ "శివరంజని" చిత్రం ాటింగ్ జూలై 6న సమాప్తం దాసరి ర్శకత్వంలో బి నాగిరెడ్డి హిందీలో నిర్మించే స్వర్గ్–నరక్" చిత్రం షూటింగ్ ఆగస్ట్ నుంచి 10 వరకు జరిగే చివరి షెడ్యూల్‌తో ార్తవుతుంది

★ పి చిన్నపరెడ్డి నిర్మించే ఉషఃశ్రీ వారి మనిషిలో మనిషి" చిత్రం చివరి షెడ్యూల్ ీవల కాళహస్తిలో జరగడంతో షూటింగ్ ుట్టం పూర్తయింది రంగనాథ్, జయప్రద, పభాకరరెడ్డి, నాగభూషణం, అల్లురామలింగయ్య, మాప్రభ, సంగీత, మాడా, జ్యోతిలక్ష్మి టించారు కథ, స్క్రీన్‌ప్లే చిన్నపరెడ్డి. ాటలు శ్రీకాంత్ ఛాయ సుఖదేవ్ కూర్పు: బి శ్రీనివాస్ దర్శకత్వం పి సుబ్రహ్మణ్యం.

★ వీటూరి రచన, దర్శకత్వంలో రాంరెడ్డి హైదరాబాద్‌లో నిర్మించే సరస్వతీ ర్ట్ పిక్చర్స్ ద్వితీయ చిత్రం షూటింగ్ ులైలో ప్రారంభమై, ఆగస్ట్‌లో విడుదలకు ద్ధమవుతుంది

★ చాలాకాలం తర్వాత తమిళ నటుడు ం ఆర్ రాధా "పంచభూతంగళ్" అనే ఒక మిళ చిత్రంలో నటించడమే కాక ఒక పాట ాడా పాడాడు

★ ఒకనాటి ప్రముఖ దర్శక నిర్మాత కాళ్ళకూరి ుదాశివరావు కథ, పర్యవేక్షణలో వి వి ఎన్ ావు నిర్మించే మోహన్ ఆర్ట్ ఫిలిమ్స్ "ప్రేమ ుట్టలు" చిత్రానికి జూన్ 23న మెజిస్టిక్ ్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది ) వి ఎన్ రావు, పాటిబండ్ల విజయలక్ష్మి ుతల్‌ప్రసాద్, శైలజ, ప్రభాకరరావు, ామకృష్ణశాస్త్రి, శింగులూరి, మీసాల ూర్యారావుతోపాటు జి వరలక్ష్మి, మిక్కిలినేని ుటించే ఈ చిత్రానికి ఛాయ ప్రదీప్‌కుమార్ ర్శకుడు వి వి ఎన్ రావు

★ రెండు మూడు ఏళ్ళకు పైబడిన ాలలకు తండ్రిగా నటించడానికి యింతవరకు ంగీకరించని దేవ్‌ఆనంద్ ఇప్పుడొక ఆరేళ్ళ బ్బాయికి తండ్రిగా నటించడానికి సమ్మతించాడట

★ రజనీకాంత్ బెంగుళూరులో బస్ ండక్టర్‌గా పని చేసినప్పుడు ధరించిన కాకీ యూనిఫామ్‌ను యింకా తనవద్దే భద్రంగా ాచుకొని వున్నాడట !

★ రాజ్‌కుమార్ దర్శకత్వం నెఉపే ర్మవిజయ్ పిక్చర్స్ "పునాదిరాళ్ళు" ఆర్వో కలర్ ిత్రంలో నరసింహరాజా, గోకిన రామారావు, ే వి చలం, బెనర్జీ, చందూరి, కాటంరాజు, ిజయకృష్ణ, ప్రభాకర్, డి లక్ష్మణరావు, ాజారమణి, కవిత, సావిత్రి నటిస్తున్నారు ాయ నివాస్ గీతాలు రాజ్‌కుమార్ ంగీతం ప్రేమ్‌జీ కూర్పు అంకిరెడ్డి ిర్వహణ కృష్ణకుమార్ నిర్మాత షేక్ జులుల్లాహక్ ★



'యుగపురుషుడు' లో ........................................

# సినిమా విశేషాలు

***ఆగస్టులో సింహబలుడు***

తిరపతి ప్రొడక్షన్స్ శ్రీ ఎన్టీఆర్‌ను "సింహబలుడు"గా కొత్తతరహాపాత్రలో స్కోప్‌వర్ణ చిత్రంగా ప్రారంభించినరోజు నుంచి, ప్రేక్షకులలో ఆ చిత్రంపై ప్రత్యేకమైన ఆసక్తి జనించింది శ్రీ రాఘవేంద్రరావు ప్రేక్షకుల వూహల మేరకు "సింహబలుడు" చిత్రాన్ని రక్తికట్టించడానికి ప్రయత్నించారు

"అగ్రనటి" కుమారి వాణిశ్రీతో, డాక్టర్ రామారావు కలిసి కన్న "కల" దృశ్యం 'సింహబలుడు" చిత్రంలో విశేష అంశంగా ప్రేక్షకులను ఆకర్షించగలదని తెలిసింది

తెలుగురంగంలో ఎన్నో జానపదాలు వచ్చాయి వాటికి భిన్నంగా, వాటికి మిన్నగా "సింహబలుడు' స్కోప్ వర్ణ చిత్రం వచ్చింది ఈ చిత్రానికి జనవర్షం తథ్యం మళ్ళీ వసూళ్ళు రికార్డును సృష్టించేదికూడా శ్రీ ఎన్టీఆర్ శ్రీ రాఘవేంద్ర రావు జంటే

"సింహబలుడు' స్కోప్ వర్ణ చిత్రానికి ఎశ్వనాథన్ సంగీతం, భాస్కరరాజు శిల్పం, కన్నప్ప ఛాయాగ్రహణం, డి వి నరసరాజు సంభాషణం కోహినూర్ వజ్రాలనే చెప్పాలి

ప్రేక్షకులు ఆసక్తితో ఎదురుచూస్తున్న, శ్రీ డి శ్రీరంగరాజు నిర్మించిన, డాక్టర్ డి వి ఎన్ రాజు సమర్పించు "సింహబలుడు" ఆగస్టు రెండోవారంలో లక్ష్మి సినిమా ద్వారా విడుదల అవుతుంది

'శ్రీరామరక్ష' లో





'కుమారరాజా'లో ..........................

# తెలుగు చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి చేయూత

షుమారు దశాబ్దంన్నర క్రితం, నేటి మన ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రిగా వున్న రోజుల్లో, మదరాసు నుంచి నిర్మాతలను భాగ్యనగరానికి ఆకర్షించే కాంక్షతో, సబ్సిడీ పథకాన్ని అమలు పెట్టారు. అప్పట్నుంచి, యిప్పటివరకు సబ్సిడీ అమలులో వున్నదేగాని ... నిర్మాతల స్థిర నివాసమో .. అత్యధిక చిత్రాల నిర్మాణమో హైదరాబాదులో సంభవించలేదు.

డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీస్వీకారం చేసిన మూడు మాసాల తరువాత... ఆయన మదరాసులో మనందరి నడుమ రెండు రోజులు గడిపారు. (జులై 2న, 3న).

### ముఖ్యమంత్రికి ప్రేమదండల అభిషేకం

జులై మూడున తెలుగు చిత్ర నిర్మాతల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిని న్యూ వుడ్‌లాండ్స్‌లో ఘనంగా సత్కరించింది. ఆయన్ను పూలదండలతో, గుచ్ఛాలతో నిర్మాతల మండలి అభిషేకించింది.

విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ డి. వి. ఎస్ రాజు తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా థియేటర్ యజమానుల వర్గాలను, వినోదం పన్ను సడలింపు విషయాన్ని మన ముఖ్యమంత్రికి విశదంగా విపులీకరిస్తూ... రాజధానీనగరంలో చిత్ర పరిశ్రమ స్థిరత్వానికి కొన్ని యోచనలను సూచించి... డాక్టర్ చెన్నారెడ్డి గారి ప్రతిభా విశేషాలను, ఆయన రాజ్యపాలనా దక్షతను ప్రశంసించారు.

సినిమా శాఖను ముఖ్యమంత్రిగారే నిర్వహించడం... అందులోనూ, రెడ్డిగారికి కళా హృదయం వుండడం చలనచిత్ర పరిశ్రమ చేసుకొన్న భాగ్యంగా శ్రీ డి. వి. ఎస్. రాజు పేర్కొన్నారు.

తెలుగు చిత్ర నిర్మాతల సమాఖ్య తయారు చేసిన కోర్కెల పట్టీని, శ్రీ మల్లెమాల సుందరరామిరెడ్డి మన ముఖ్యమంత్రికి సమర్పించారు.

శ్రీయుతులు బి. నాగిరెడ్డి, నాగేశ్వరరావు, ఎన్టీరామారావు, విశ్వేశ్వరరావు, దాసరి నారాయణ రావు, ప్రకాశరావు, కృష్ణంరాజు; మోదుకూరి జాన్సన్, ఇంటూరి, ప్రభాకరరెడ్డి, రావుగోపాల రావు గార్లు హైదరాబాదులో చలనచిత్ర పరిశ్రమ స్థిరత్వం పొందడానికి అనేక సలహాలను సూచించారు.

### డాక్టర్ చెన్నారెడ్డి సమాధానం

చలనచిత్ర పరిశ్రమ మన దేశంలో అభివృద్ధి చెందాలన్న ఆసక్తి ... ఆశ; 1954 లో నుంచే నాకు వుంది. 1964 లో నిర్మాతలను ఆకర్షించాలన్న సదుద్దేశంతో, వారి రాకపోకల ఖర్చులకని 50 వేల సబ్సిడీని ప్రవేశపెట్టాము. మూడు సంవత్సరాల వరకే అనుకున్న సబ్సిడీ విధానం ఇంకా కొనసాగుతూనేవుంది. అయినా... అనుకున్నంత ఆశాజనకంగా మన దేశంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధిని పొందలేకపోయింది.

శ్రీ నాగేశ్వరరావు అన్నట్టు ...క్లయిమాక్స్ ఘట్టం వచ్చింది. ఇప్పుడే ఒక థ్రిల్ రావలసి వుంది.

మీరు ఇచ్చిన నివేదికలో ఎన్నో సూచించారు. థియేటర్ల యాజమాన్యం గడిస్తున్న లాభాలను గూర్చి చెప్పారు. వారిలో కొంత మార్పు రావాలి అని సూచించారు. "వారు.... మీరు ... మేము" కలిసి ఒక సముచిత నిర్ణయాన్ని తీసుకుందాం.

### నిర్ణయకర్తలు మీరే !

మరోమాట. మీకు ఏం కావాలో చెప్పారు. మీకు ఏం చెయ్యడానికయినా సిద్ధమే. మీలోని వ్యక్తి శ్రీ డి. వి. ఎస్. రాజును కమిటీ అధ్యక్షుడుగా నియమిస్తాను. ఉద్యోగులు కొందర్ని నియమిస్తాను. పరిశ్రమ ప్రగతికి ఏం కావాలో మీరే నిర్ణయించండి. దానిని మేము అమలుపరుస్తాం, అని మన ముఖ్యమంత్రి అన్నప్పుడు ... ఆహూతులందరు ఆనందపారవశ్యంలో కరతాళధ్వనులు చేశారు. ★

## సినిమా

### భారీ చిత్ర నిర్మాణానికి సురేష్ అధినేత నిర్ణయం

"ప్రేమనగర్ ... చిలిపికృష్ణుడు ... సోగ్గాడు ... జీవనతరంగాలు", వంటి మరెన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన, సురేష్ అధినేత శ్రీ రామానాయుడు అక్టోబర్ నుంచి చిత్రీకరించనున్న చిత్రాన్ని స్కోప్‌లో, భారీ తారాగణంతో తలపెట్టారు.

"ఎంకి" చిత్రీకరణను ప్రస్తుతానికి వాయిదా వెయ్యడానికి కారణం ... "దిల్ అవుర్ దీవార్" షూటింగు పొడిగింపబడడమే, అన్నారు రామానాయుడు.

తను తొలిదొల్త దర్శకత్వం నిర్వహించనున్న చిత్రానికి బలీయమైన కథ ప్రస్తుతం తయారీలో వున్నదని, స్క్రిప్టు సంపూర్ణంగా సంతృప్తి నిచ్చినప్పుడే, చిత్ర నిర్మాణానికి పూనుకోవడం జరుగుతుందని, స్టార్ ప్రొడ్యూసర్ వివరించారు.

కథ బలీయంగా వున్నప్పుడు, పాత్రధారులు కూడా బలాఢ్యులయితే, ఆ చిత్రానికి ప్రేక్షకబలం తప్పక లభిస్తుందన్న నమ్మకాన్ని, శ్రీ రామానాయుడు వ్యక్తం చేశారు.

తెలుగు చలనచిత్రరంగంలో ముందు పంక్తిలో వుంటున్న తారాబలులు తన చిత్రంలో వుండగలరని ఆయన తెలిపారు.


### శ్రీరామ చిత్రలో సంగీతం

"ముత్యాల ముగ్గు" చిత్ర విజయానంతరం, శ్రీరామ చిత్ర నాగేశ్వరరావుగారితో, శ్రీ బాపు దర్శకత్వంలో చిత్రాన్ని నిర్మించబోతున్నట్టు, పత్రికా ప్రకటనలు వచ్చాయి.

శ్రీ అక్కినేనికి సరితూగే కథ లభ్యం గానందువల్ల, లఘుబడ్జెట్ చిత్రాన్ని, నిర్మాత శ్రీ సుకుమార్ తలపెట్టారు.

శ్రీ చంద్రమోహన్ ముఖ్య నటుడుగా, శ్రీ సత్యనారాయణ ప్రధాన నటుడుగా శ్రీరామ చిత్ర నిర్మించ తలపెట్టిన చిత్రానికి సంగీతం దర్శక శాఖను నిర్వహిస్తున్నారని తెలిసింది. "ఆగస్టు ... సెప్టెంబర్" నెలల్లో శ్రీరామ చిత్ర "రథం" సరుగిడబోతూంది.

'శివరంజని'లో సుభాషిణి, హరిప్రసాద్..........



### జయచిత్ర చేస్తున్న కొత్త చిత్రం

నేటివ్ పాత్రలంటే తనకు చాలా యిష్టం అని పదే పదే చెపుతున్న ''సహజ నటి'' కుమారి జయచిత్ర, కరుణరసప్రధానమైన పాత్రను ఓ కొత్త సంస్థ (శివనాగకుమారి పిక్చర్స్)లో పోషిస్తున్నారు

ఎన్నో హిట్ చిత్రాలకు బాధ్యత వహించిన శ్రీ సి ఎస్ రావ్ శివనాగకుమారి పిక్చర్స్ తలపెట్టిన కొత్త చిత్రానికి దర్శకుడుగా పదవీస్వీకారం జరిపి చక్కటి కథాసంవిధానాన్ని తయారు చేశారు

### మహీజా ఫిలింస్ నిర్మిస్తున్న రామలక్ష్మి కథ

ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకులకు వారం వారం ఘాటుగా ... హాటుగా . నీటుగా ప్రశ్నావళి శీర్షికలో సమాధానాలిస్తున్న, అగ్రశ్రేణి రచయిత్రి రామలక్ష్మిగారి కథను, పౌరాణిక చిత్ర నిర్మాణంలో ప్రసిద్ధుడు అనిపించుకున్న శ్రీ చెరుకూరి ప్రకాశరావు కొన్నారు

''కోటిగాడు'' అనెడి ఆ కథను, చలన చిత్రంగా రంగుల్లో చిత్రీకరించే బాధ్యతను, శ్రీ విక్టరీ మధుసూదనరావుకు, మహీజా ఫిలింస్ నిర్మాత అప్పగించారు సంగీతానికి రాజేశ్వరరావు, ఛాయాగ్రహణానికి బాలకృష్ణ అధిపతులు

### కోరికలే గుర్రాలయితే

ప్రముఖ దర్శకుడు శ్రీ దాసరి చిత్రీకరణలో ''ఇదెక్కడి న్యాయం'' చిత్ర నిర్మాత, జగదీష్‌చంద్ర ప్రసాద్ తలపెట్టిన మరి చిత్రానికి యిడిన పేరే ''కోరికలే గుర్రాలయితే''

ఈ వర్ణ చిత్రంలో చంద్రమోహన్... మురళీమోహన్, ప్రభ, సుభాషిణి, నిర్మల ప్రధాన పాత్రధారులు

ఆగస్టు 14 న రికార్డింగు, ఆగస్టు 21 నుంచి షూటింగు ప్రారంభమయ్యే ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, కె ఎస్ మణి ఛాయాగ్రహణాన్ని, భాస్కరరాజు శిల్పాన్ని నిర్వహిస్తున్నారు

### అమెరికాలో గోపీనాథ్ చిత్రాల నిర్మాణం

''దీక్షాదక్షత ... కార్యశూరత'' వున్న వ్యక్తులు అనుకున్నది సాధించడంలో తప్పటడుగు వెయ్యరు ముందడుగు వెయ్యగల సమర్థత అందరికీ వచ్చేదికాదు అలాంటి సమర్థత శ్రీ గోపీనాథ్‌కు వుంది గాబట్టే... అమెరికాలో చిత్ర నిర్మాణానికి నిర్ణయించారు.

వచ్చే సంవత్సరం ఎనిమిదో నెల, అమెరికాలో సరోజినీ ఆర్ట్స్ బృందం రెండు చిత్రాల షూటింగు కార్యక్రమంలో నిమగ్నమై వుంటుంది

అమెరికాలో శ్రీ గోపీనాథ్ ఎంపిక చేసిన షూటింగు ప్రదేశాలు. కాలిఫోర్నియాలోని హెన్నా, ఎల్లోస్టోన్ నేషనల్ పార్క్, గ్రాండ్ కామిలాన్, డిస్నీలాండ్ మరియు కెనడీ విమానాశ్రయం ఆయనకు సహకరించడానికి ఎం. జి. ఎమ్. సంస్థ తన సాధన సామగ్రిని యివ్వడానికి అంగీకరించినట్టు తెలిసింది

అమెరికాలో కృష్ణ ద్విపాత్రాభినయంతో ఒక చిత్రాన్ని, కృష్ణ .. జయచిత్ర ప్రధాన జంటగా పాల్గొనే ''చేసి చూపిస్తాం'' చిత్రాన్ని రూపొందించగలరని తెలిసింది

ఈ సంవత్సరం పదవ నెల, పదహారవ రోజున శ్రీ గోపీనాథ్ తన మిత్రుడు అజీజ్‌గారితో అమెరికా వెళ్లి... షూటింగు కార్యక్రమాల నిర్ణయాన్ని తీసుకొస్తారని తెలిసింది

### ''పూర్ణా'' కామరాజు ప్రారంభించిన కొమ్మినేని కొత్త చిత్రం

పూర్ణోదయా ఆర్ట్ పిక్చర్స్ (''సింహపురి'' (నెల్లూరు)లో ప్రారంభించిన సాంఘిక వర్ణ చిత్రానికి, జులై మొదటి రోజున, ''పూర్ణా'' శ్రీ జి కామరాజు క్లాప్ కొట్టారు


శ్రీ ఏడిద నాగేశ్వరరావు, శ్రీ ఏ శ్రీరాములు నిర్మిస్తున్న యీ కుటుంబగాథా చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, జంధ్యాల సంభాషణాన్ని, భాస్కరరావు ఛాయాగ్రహణాన్ని సమకూరుస్తున్నారు

ఈ చిత్రంలో సత్యనారాయణ, చంద్రమోహన్, రంగనాథ్, రాజబాబు, ''షావుకారు'' జానకి, మాధవి, సంగీత మరియు అల్లురామలింగయ్య ప్రధాన పాత్రధారులు

ఈ చిత్రానికి శ్రీ కొమ్మినేని దర్శకుడు కథా సంవిధానకుడు

—శ్రీనివాస్ ★

'సింహబలుడు'లో ఒక దృశ్యం



# డాక్టర్ సలహాలు

—డా॥ కె. వెంకటేశ్వరరావు

## కె పి ఎన్ - గుంటూరు

నాకు ఎడమ ప్రక్కనున్న టెస్టికల్ కుడిదాని కన్నా రెండింతలు వాచినది. నొప్పిగాకూడా వున్నది ఇది ఎందువల్ల వాచినది? దీనికి ఏమి మందులు వాడాలి?

ఒకవైపు వృషణం (టెస్టికల్) వాచుటం అనేది ముఖ్యంగా ఫైలేరియల్ ఆర్కైటిస్ వల్ల జరుగుతుంది కాని టెస్టికల్ పై కప్పులలో పొరలలో నీరు చేరటం వల్లగాని నెత్తురు చేరటంవల్ల కూడా ఇలా వాపు, నొప్పి ఏర్పడవచ్చును. నీరు చేరటం కూడా ఫైలేరియా వలననే అవుతుంది నెత్తురు చేరటానికి ఆ భాగానికి దెబ్బ తగలటమే ముఖ్యకారణం ఫైలేరియల్ ఆర్కైటిక్స్‌కి వైద్యసలహా మేరకు హెట్రజాన్ మాత్రలు వాడవలసి ఉంటుంది

హైడ్రోసిల్, హెమటోసిల్(నెత్తురుచేరటం) ఉంటే శస్త్రచికిత్స చేయించక వలసి ఉంటుంది.

## పి ఆర్. ఆర్ - విజయవాడ

నా వయస్సు 24 సం లు. సుమారు 12 సంవత్సరముల క్రితం చెట్టుమీద నుండి పడుటచే హెర్నియా వచ్చినది దానివలన నొప్పి ఏమీలేదు దీనిని ఆపరేషన్ లేకుండా మందులతో తగ్గించవచ్చునా? దీనివలన సంసార జీవితానికి ఏమైనా ఆటంకమా?

హెర్నియా ఏర్పడటానికి కడుపులోపలి భాగంలోని పీడనశక్తి (ప్రెషర్)ఎక్కువ అయి కడుపు పైభాగంలోని కండరాల పటుత్వం తగ్గినట్లయితే, కడుపులోని ప్రేగులు ఈ పటుత్వం తగ్గిన కండరాల గుండా బయటికి చొచ్చుకురావటమే కారణం

దీనినివారణ హెర్నియా ఉన్న ప్రదేశం అది ఉన్న కాలపరిమితి, దానిసైజు మొదలయిన వాటిపై ఆధారపడి ఉంటుంది. చిన్నసైజు హెర్నియాలు అనువైన ప్రదేశాలలో ఉంటే బెల్టువాడటం వల్ల తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది మిగతా వాటికి శస్త్ర చికిత్స మాత్రమే మంచిపద్ధతి దీనికి మందుల ద్వారా నివారణలేదు సంసార జీవితానికీ, దీనికీ సంబంధం పెద్దగా లేదు

## వి యస్ ఆర్ — హైదరాబాద్

నా వయస్సు 24 సం లు. నాకు చిన్నతనము నుండి నా వృషణకోశము నందు ఒకే వృషణము వున్నది ఇలా జరుగుటకు కారణమేమిటి? ఇలాటి పరిస్థితిలో వివాహము చేసుకవచ్చా, వివాహము చేసుకుంటే సంతానము కలిగేఅవకాశము వున్నదా?

ఈ వ్యవస్థను అన్ డిసెండెడ్ టెస్టిస్ అంటారు సామాన్యంగా ప్రతివారికీ రెండు వృషణాలూ కడుపులోనే తల్లిగర్భంలో ఉన్న ఎనిమిదవ నెల దాకా ఉంటాయి తొమ్మిదవ నెల శిశువుగా ఉన్నప్పుడు వాటి సహజస్థానానికి దిగటం జరుగుతుంది

కొందరికి ఇలా దిగేమార్గంలో ఏదైనా అవరోధం ఏర్పడటం వల్లగానీ, మరికొన్ని ఇతర కారణాల వల్లగానీ, ఒకటిగాని లేదా రెండూగానీ వృషణాలు సహజస్థానానికి దిగజారటం జరుగదు. ఒకే వృషణం ఉన్నవారు తప్పక వివాహం చేసుకవచ్చును సంతానం కలిగే అవకాశం కూడా తప్పకుండా ఉన్నది.

## కె. బి - పొన్నూరు

నామూత్రము విడుచు అంగము నల్లగాఅయినది మా వెనకాలిభాగము కూడ కొద్దిగానల్లగాఅయినది కొన్ని నెలల నుండి వున్నది ఇది ఏమైనా సీరియస్ జబ్బా? దీనికి నివారణ ఏమిటి?

యుక్తవయసు వచ్చే సమయంలో (ప్యూబర్టీ) బాహ్యజననేంద్రియాల చర్మం నల్లబడటం సహజం సంప్యూబర్టీ వచ్చే సమయంలో ఏర్పడే హార్మోనుల ఒత్తిడి ప్రభావం వల్ల మెలనిన్ పిగ్మెంట్ ఆ చర్మాలలో ఎక్కువగా కేంద్రీకరింపబడటం వలన ఇలా నల్లగా అవుతుంది

ఇది ప్రకృతి సిద్ధం గనుక జబ్బెలా అవుతుంది? జబ్బు కాదు కాబట్టి నివారణ అనే ప్రశ్నేలేదుగదా!

## జె డి వి ఎస్ – విజయవాడ

నేను 4 సం ల నుండి 'ఫిస్టులా' అనేవ్యాధితో బాధపడుచున్నాను యిప్పటికి 3 సార్లు ఆపరేషన్ చేయించుకున్నాను. కాని ఇంతవరకు నయముకాలేదు ప్రతిరోజూ చీముగాని, నెత్తురుగాని వస్తుంది ఎడమ పిర్రమీద సన్నని రంధ్రముగుండా చీము వస్తుంది. ఈ రంధ్రము 7 అంగుళముల లోపల ఆసనములో (ఆనస్) కు దగ్గర మున్న ఎముకకు కనెక్టు అయివున్నది ఎంతోమంది డాక్టర్లకు చూపించినాను దీనికి మీ సలహా ఏమిటి?

ఆసనభాగపు చర్మానికి మలవిసర్జన భాగానికీ మధ్య ఏర్పడే "కలువ"నే "ఫిస్టులా ఇన్ ఏనో" అని అంటారు. ఇది ఆసనభాగాన చీము ఏర్పడి సరిగా చిట్లకపోవడం ద్వారా ఏర్పడుతుంది ట్యూబరుక్యులోసిస్, లింఫోగ్రాన్యులోమా మొదలయిన రోగాల వల్ల కూడా ఇలా పలుమార్లు పలుచోట్ల ఫిస్టులా ఏర్పడే అవకాశం ఉన్నది. ఇలాంటి సమయాలలో మూలవ్యాధికి చికిత్స చేస్తేగాని ఈ ఫిస్టులాతగ్గదు మీరు ఎముకకి ప్రాకిందని చెప్పటం వల్ల ట్యూబర్క్యులోసిస్ వల్ల ఈ రోగం ఏర్పడిందీ లేనిదీ వైద్యుల ద్వారా నిశ్చయింప జేసుకొని చికిత్స పొందడం మంచిది ✱



'శభాష్ గోపీ'లో కవిత




# స్వామి అయ్యప్ప గ్రూపులో సభ్యులుగా చేరండి!

SWAMY AYYAPPA GROUP
A.P.S.F.

స్వామి అయ్యప్ప గ్రూపులో వచ్చు లాభములో 25% స్వామి అయ్యప్ప దేవాలయమునకు విరాళముగా యివ్వబడును. మొదటి డ్రా తేదిని ఏరాష్ట్రములో హెచ్చు సభ్యులుందురో ఆ రాష్ట్రములోని స్వామి అయ్యప్ప దేవాలయమునకు రు. 5,000 ల విలువగల బంగారు పూతగల కిరీటము బహూకరించబడును.

---

## స్వామి అయ్యప్ప గ్రూపులో సభ్యులుగా చేరాలంటే ?

మొదటి నెల రు. 18 లు ఆ తర్వాత ప్రతీ నెల రు. 11 లు చొప్పున 12 నెలలు మాత్రమే చెల్లించవలెను. తదుపరి రు 10 లు చెల్లించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారి కేష్ సర్టిఫికేట్ రు. 150 లకు పొందండి.

ఉచిత బహుమతి :— సభ్యులిగా చేరిన వెంటనే స్వామి అయ్యప్ప స్క్రీన్ ప్రింటుగిల టాయిలెట్ జిప్ బ్యాగ్ ఇవ్వబడును. పూర్తి మొత్తము రు. 150 లు మరియు రు. 10 లు. సర్వీసింగ్ ఛార్జీలు ఒకేసారి చెల్లించిన మీకు టాయిలెట్ జిప్ బ్యాగ్‌నకు బదులు జిప్ డాక్యుమెంట్ ఫైలు స్వామి అయ్యప్ప స్క్రీన్ ప్రింటుగలది ఇవ్వబడును.

***75 నెలల్లో మొత్తము బహుమతుల సంఖ్య 37,655***

***మొత్తము బహుమతుల విలువ రు. 6,47,425***

రు. 10 నుండి రు. 1,00,000 ల వరకు బహుమతులు — మీరు గెలుపొందగలరు.

ఈ గ్రూపు ముగిసే సమయములోపల ఏలాంటి బహుమతులుగాని, లాభముగాని, పొందని సభ్యులకు ఈ స్కీము ముగిసేలోపల వారి సేవింగ్స్ ఖాతాతోపాటు రు. 100 లు ఒక ప్రత్యేక బోనసు యివ్వబడును.

ANDHRA PRADESH SAVING & FINANCE
Regd No. 2370
RAJAHMUNDRY-533101

## ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్సు

ఫోను 4411. పి.బి. 47. గ్రామ్సు సేవింగ్

రాజమండ్రి - 533101.

ఆంధ్రప్రదేశ్ అంతటా బ్రాంచీలు, ఏజన్సీ ఆఫీసులు కలవు.

ప్రాతినిధ్యము లేనిచోట్ల ప్రతినిధులు కావలెను.

DWARAKA

విమానంలో వెళ్తున్నానేమిటి? లేకపోతే మవ్వేమన్నా గుర్రంబండి పంపిస్తున్నావా?"

హరి నవ్వాడు. "నువ్వు ఊ అంటే ఈ క్షణం నుండి ఈ కారు నీదే ప్రేమా! నాకి ప్రపంచంలో నీ తర్వాతే ఏదయినా!"

హరి చేతిని ఆప్యాయంగా నొక్కి వదిలేసింది ప్రేమ. "ఏమిటి కథ! సూటూ బూటూ వేసావు?"

"ఏం చేస్తాం! ఈ రోజునుండీ సంకెళ్ళు

# ప్రేమించు ముక్తికై

(18 వ పేజీ తరువాయి)

వేసేశారు నాన్నగారు. బిజినెస్ పూర్తిగా నన్నే చూసుకోమన్నారు. మొదటి సారిగా థియేటర్లో జాయినవుతూనే కంపెనీ డైరెక్టర్స్ మీటింగ్‌కి వెళ్ళి వస్తున్నాను. విష్ మి బెస్ట్ ఆఫ్ లక్."

"అలాగా! బెస్ట్ ఆఫ్ లక్" ప్రేమ నవ్వింది.



"దట్స్ గుడ్!" హరి ప్రేమని దింపి కారు రివర్స్ చేసాడు.

"అదేమిటి! వెళ్ళి పోతున్నావేం? లోపలికి రా!" ఇబ్బందిగా బుర్ర గోక్కున్నాడు హరి. "సరే పద! పొద్దుటి నుండీ ఇంటి మొహం చూడలేదు."

దీపూ మెట్లమీద కూర్చుని ఏదురు చూస్తున్నాడు.

అడుగుల శబ్దం విని "అక్కా!" అని పిలిచాడు. "ఆ! నేనే దీపూ! రెండు కప్పులు కాఫీ చేస్తావా?"

"అలాగేనక్కా!" దీపూ లోపలికి వెళ్ళాడు.

"ఎవరీ అబ్బాయి?" హరి అడిగాడు.

"మా కాలేజ్‌లో లేబొరేటరీ అటెండరు తమ్ముడు. ఒక ఆక్సిడెంట్‌లో చిన్నప్పుడే కళ్ళు పోయాయి వాళ్ళన్న తప్ప ఎవరూ లేరు. పెళ్ళయ్యాక వాడి సంసారం వాడే పోషించుకోలేక పోతున్నాడు. వాళ్ళ వదినకు వీడంటే గిట్టదు. వాళ్ళన్నతో లేనిపోనివి చెప్పి వీడిని బయటికి తరిమేసారు. సుధారాణి దగ్గర కొచ్చి వాడు బావురు మన్నాడు. ఇదివరకే నాకు వీడు తెలుసనుకో. సరే! నాకూ ఎలాగో మనిషి కావాలి కదా అని పెట్టేసుకున్నాను. కళ్ళు కనపడవన్నమాటే కాని అన్ని పనులూ చేస్తాడు వంట కూడా చక్కగా చేస్తాడు. వాగు వచ్చాక మంచి కాలక్షేపం అనుకో నాకు."

దీపంలా ఉన్న ఆ అబ్బాయికి చూపు లేదంటే జాలి వేసింది హరికి. కాఫీ తాగి వెళ్ళిపోయాడు హరి.

"ప్రేమా!

శూన్యంలోకి చూస్తూ కూర్చున్న ప్రేమ వెనక్కి తిరిగి చూసింది. చక్రవర్తి లోపలికి వచ్చాడు. విరాగిలా కూర్చున్న ప్రేమను చూసేసరికి చక్రవర్తికి బాధని పించింది.

[illegible] ప్రేమ పేర రిజిస్టర్ చేయించిన కాయితాలు చక్రవర్తి ప్రేమకు అందించాడు.

"[illegible] ప్రేమా!" [illegible]

"[illegible]! నేనెంతో ఆలోచించే [illegible]"

చక్రవర్తి నిట్టూర్చాడు, "మరో అభిప్రాయం మనస్సులో పెట్టుకుని రాఖీ కట్టి పొరపాటు చేసావు ప్రేమా! ఎప్పటి

కాగనా హరి ఒప్పుకునేవాడేమో! నీ ప్రేమని అనవసరంగా వృథాచేసుకున్నావనిపిస్తోంది.''

ప్రేమ తల అడ్డంగా తిప్పింది. "నన్ను పొరపాటు పడ్డావురా. నాకు హరి కోరిక కాదనేశక్తి లేదు. అయినా ప్రేమకు వృథా ఏమిటి? ఆ ఆరాధన ఎప్పటికీ సత్యమే; ప్రేమ అనంతమైనది. దాని రూపం తెలుసుకోవటం చాలాకష్టం. అందులోనుండి మనం శారీరక సుఖం ఆశిస్తే బాధ కాని, దానిలోనుండి మనం పొందే మానసికానందం అనిర్వచనీయం. నిష్కల్మషమైన, నిరాసక్తమైన నిస్వార్థమైన ప్రేమలో దుఃఖానికి తావులేదు. కాంక్షకు ఆస్కారం లేదు నిజమైన ఆ అనురాగం అలా సజీవ చైతన్య స్రవంతిలా ప్రవహిస్తూనే ఉంటుంది ఏదో సుఖాన్ని కాంక్షించి, ఏదో ప్రయోజనాన్ని ఆశించి ప్రేమించినంత కాలం ఆ పరిధి చాలా ఇరుకుగా ఉంటుంది అందులో విశాలత్వం లేదు. కాని అద్భుతమైన శక్తిగల ఈ ప్రేమను ఒకే వ్యక్తి మీద బందించకుండా ఉంటే ఆ పరిధి ఇంకా విశాలం అవుతుంది. విశాలమైన ఆ పరిధిలో సుఖం లేక పోవచ్చు కాని దుఃఖం ఉండదు. ప్రశాంతత ఉంది.

భగవంతుని సృష్టిలో "ప్రేమ" అన్నది మానవునికి అపురూపమైన వరంరా! నేనేమీ సన్యసించటం లేదే నువ్వింత బాధపడటానికి?... ఆ మాట ఎత్తటానికి కూడా నాకు అర్హత లేదు. సన్యాసి నవటానికి నాకు కోరికలు నశించ లేదు. మమకారం చావలేదు. నాకు అందరి అభిమానం కావాలి. నీ ప్రేమ లేనిదే బతకలేను. హరి అనురాగం లేనిదే జీవించలేను. కాకపోతే ఇప్పట్లో పెళ్ళి ఊసు ఎత్తనన్నాను. మనసులో ఎవరినో ఉంచుకుని మరెవరినో చేసుకోవటం న్యాయంకాదు. నాతోపాటు ఏమీ తెలియని మరోవ్యక్తిని బాధకు గురిచెయ్యటానికి నాకు హక్కులేదు. హరి పట్ల నా అభిమానం, ప్రేమ పవిత్రమైనవిరా! అని అపరాధంగా ఇంకొకరి దృష్టిలో పరిగణింప బడటం నేను భరించలేను. అది అర్థం చేసుకునే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు. కనుక నన్నిలా వదిలెయ్యి. నా జీవితానికి లక్ష్యం ఉంది. దీపూ జీవితాన్ని ఒకనాటికి తెస్తాను. ఒక్కమనిషికైనా నావల్ల తృప్తి కలిగితే అంతకంటే ఏం కావాలి?''

స్పష్టంగా స్థిరంగా ఉన్న ప్రేమ మాటలకు చలించి పోయింది చక్రవర్తి హృదయం.

ప్రేమ నిట్టూర్చింది. రేడియోలో ఒక పాట వస్తూ ఉంటుంది విన్నావా! "జన్మ మెత్తితిరా! అనుభవించితిరా! బ్రతుకు సమరములో పండి పోయితిరా!'' అంటాడు. అలా అనిపిస్తోంది నాకు నేను అనుకున్న చదువు చదివాను ఉద్యోగం చేశాను. జీవితంలో అనుకున్నవన్నీ జరుగుతున్నాయని మురిసి పోయాను అన్నీ విజయాలే కల్గుతూంటే జీవితానికి రెండోపక్క చూడలేముట. అప్పుడప్పుడు అపజయాలు

**గమనిక**

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

కూడా కలుగుతూ ఉండాలి. అందుకే భగవంతుడు నా ప్రేమకు ఈ విధముగా ముగింపు కలిగించాడు. ఒకటి మాత్రం నిజం.

"వలపెరుంగక బ్రతికి కులికి
ముగిసే కన్న
వలచి ఫలమొందింది వలపింప మేలురా
... ... ... ... ... ...
ప్రేమకన్నను ఎక్కువేముందిరా
ఇల్లు వాకిలి పదవులకన్న ప్రేమ
ఎక్కువరా!''

అన్నారు బసవరాజు అప్పారావుగారు. అలాంటి నిజమైన వలపేమిటో తెలిసింది. అది మనస్సుని వెలిగిస్తుంది. కాకపోతే నా దురదృష్టం కొద్దీ అది సఫలం కాలే దనుకో. కానీ ఆ భావనే, ఆ ఊహలే జీవితాన్ని నడిపిస్తాయి "ప్రేమించు యిహముకై, ప్రేమించు ముక్తికై, ప్రేమించు ప్రేమకై... అన్నట్టు ప్రేమ దేనికోసమైనా కావచ్చు. దానికి పరమార్థం వుంది. ప్రేమ వెంబడే సంపూర్ణానందం ఉంది. ఆ ఆనందంలో, నిజమైన ఆ ప్రేమకు ఇహపరమైన కాంక్షలకు తావు ఇవ్వకపోతే అసలైన ప్రేమ స్వరూపానికి సంపూర్ణత్వం సిద్ధించి నట్టే. అలాంటి సంపూర్ణతకే నేను ప్రయత్నం చేస్తాను. అదే నా కోరిక.''

ప్రేమ మాటలు వింటూంటే ఎంతో పెద్ద అనుభవజ్ఞులు చెప్పిన మాటల్లా ఉన్నాయి. ఒక్కోసారి జీవితంలో ఒక చిన్న సంఘటన ప్రభావం అనంతంగా ఉంటుంది. దాని బలం నుండి తప్పించుకోవటానికి బలహీనుడవుతాడు మానవుడు.

ప్రేమ నిర్ణయం విన్న హరి నిర్ఘాంత పోయాడు. పెద్దగా దెబ్బలాటకు దిగాడు. అన్నీ తిట్లూ మౌనంగా భరించింది ప్రేమ.

"నువ్వు నా నిర్ణయం మార్చలేవు హరీ! నీకు ఇంకా చేతనయితే మా ఆశ్రమానికి ఆర్థిక సహాయం చెయ్య ధన్యురాలిని.''

హరి ప్రేమ వద్దన్నా వినకుండా తన వ్యాపారంలో వచ్చే లాభంలో ఏటా నాలుగో వంతు ప్రేమ ఆశ్రమానికి చెందేలా రాసి ఇచ్చాడు.

ఆశ్రమం తయారవగానే ప్రేమ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది.

ప్రేమ స్టేషన్‌కి బయలుదేరింది హరి దాదాపు పిచ్చి స్థితిలో ఉన్నాడు. చక్రవర్తి మాత్రం నిశ్చలంగా ఉన్నాడు. లోపలి సంఘర్షణ దేవుడికే తెలుసు.

ప్రేమ ఒక ప్యాకెట్ హరి చేతిలో పెట్టింది. "ఇది నా బహుమతి హరీ నీకు! నా ట్రైను వెళ్ళిపోయాక విప్పి చూడు'' అంది

పూర్తిగా వేరయిన జీవితంలోకి తీసుకెళ్తున్న రైలు నెమ్మదిగా ప్లాట్ ఫాం వదిలేసి వేగం పుంజుకుంది.

హరి పాకెట్ విప్పాడు. రవీంద్రుని "ఫేర్ వెల్ మై ఫ్రెండ్!" ముత్యాల్లాంటి అక్షరాలతో ఇలా రాసి ఉంది ముందు పేజీలో.

"నువ్వు వెలిగించిన అనురాగ జ్యోతి వెలుగులో నడవటానికి ప్రయత్నంచేస్తా. నీ ప్రేమలో ప్రేమగా నిలిచి పోతాను. నీ సుఖమే నే కోరుతున్నా! నిను వీడి అందుకే వెళుతున్నా! ఇట్లు — నీ ప్రేమ...''

(అయిపోయింది)

[ఈ కథలో పాటలు రాయటానికి సహాయం చేసిన "రంగ సాయికి" నా కృతజ్ఞతలు.]

# ఆధునిక మహిళకి మగవారంటే అసూయా?



కె. వరలక్ష్మి (న్యూఢిల్లీ)

పూర్వం పెండ్లి అనగానే తీయగా ఊహించుకొని ఆనందంగా, అందంగా పెండ్లి చేసుకొని, హాయిగా, సంతృప్తికరంగా సంసారం చేసుకొనే వారు. కాని, నేడు కమర్షియల్ నవలలు, చెత్త సాహిత్యం, వారపత్రికలు చదివి స్వాతంత్ర్యం, హక్కులు అనుకొంటూ విధులు మరిచిపోయి, సంసారాన్ని తెచ్చి పెట్టుకొన్న కలతలతో, బాధలతో, దుర్భరం చేసుకొంటున్నారు సంధియుగపు స్త్రీలు. హక్కులు, హక్కులు అని అరుస్తున్నారే కాని, విధులు లేని హక్కులు ప్రాణంలేని శరీరం అని గ్రహించలేకపోతున్నారు.

వివాహమనగానే చాలామంది ఆధునిక మహిళలు తమకేదో అన్యాయం జరుగబోతున్నట్లు, హక్కులన్నీ హరించుకపోతున్నట్లు, స్వాతంత్ర్యానికి సంకెళ్లు పడబోతున్నట్లు, స్నేహానికి సరిహద్దు ఏర్పడబోతున్నట్టు భయంకరంగా ఊహించుకొని, అనవసరమైన ఆలోచనలతో రాబోయే దాంపత్య భవిష్యత్తును అసహ్యంగా చిత్రించుకొని తమ జీవితాలను తామే అన్యాయం చేసుకొంటున్నారేమోనని పిస్తున్నది.

భర్తలు తమకు లేనివి ఏవో పొందబోతున్నట్లు, తమ ఆనందాన్నంతా ఆక్రమించుకోబోతున్నట్లు భయంకరంగా ఊహించుకొంటూ, ఎక్కడో తరుచుగా జరిగిన కొన్ని దుస్సంఘటనలను మాత్రమే దృష్టిలో ఉంచుకొని ప్రగతి విరుద్ధంగా ఆలోచిస్తూ బ్రతుకులు భారం చేసుకొనే బదులు, భర్త భార్యకోసం ఎన్నివిధాల తన ప్రవర్తనను మార్చుకొంటున్నాడో, ఎన్ని బాధ్యతలను అదనంగా నెత్తిన వేసుకొంటున్నాడో తన అవసరాలను, ఆనందాలను ఎన్నింటిని మరచి పోతున్నాడో, ఒక్క క్షణం ఆధునికభర్తవైపునుండి ఆలోచిస్తే అర్థమవుతుంది. అనవసరమైన ఆవేదన తొలగి సంసారం సాఫీగా సాగిపోతుంది

వివాహం కాగానే ఆడది వంటఇంటి కుందేలు అనుకొంటే మగవాడు డబ్బు సంపాదించే యంత్రం కాదా? అలాగాక, ఒకరికోసం ఒకరు చేస్తున్నారు, సంపాదిస్తున్నారని అనుకొంటే ఎంతో ఆనందం వుండదా?

పెండ్లి అనగానే ఆడవారికి ముందు సరదాలన్నీపోయి చీకు, చింతలు వచ్చాయి అనుకొంటే- మగవానికి జల్సాపోయి బరువులు, బాధ్యతలు వచ్చినాయి అని అనుకోడా? అలాగాక, ఇద్దరూ చీకులు, చింతలూ, బరువులు, బాధ్యతలు పంచుకొంటే సంసారం సరదాగా జల్సాగా సాగిపోదా!

ఆడది బిడ్డల్ని కనడానికేనా ఉన్నది అని అనుకొంటే- భార్యాబిడ్డల్ని పోషించడానికేనా నేనున్నది అని మగవాడు అనుకోడా? మన బిడ్డలు మన వారు అనుకొంటే ఎంతహాయి.

కేవలం భార్యలను బాధపెట్టి చిత్రహింస పెట్టిన భర్తలనే జ్ఞాపకం ఉంచుకొనక, భర్తలను బజారు పాలు చేసి, నీచులుగా చిత్రించిన భార్యలను గురించి కూడా తెలుసుకొంటే మన అభిప్రాయాలు ఎంత సమర్థనీయమో మనకు బోధపడుతుంది.

పెండ్లి అయిన ఆడవారికి ప్రకృతి, సంఘం ఎలాకొన్ని ప్రత్యేక కట్టుబాట్లు కల్పించిందో అలాగే మగవారికి కొన్ని ప్రత్యేక అవసరాలు కల్పించిందని అర్థం చేసుకొంటే ఆవేదన బదులు అనురాగం, అనుమానం బదులు ఆత్మీయత, దుఃఖం బదులు సంతోషం కలగదా?

కేవలం ఆడవారి కోసం మగవారు, మగవారి కోసం ఆడవారు పుట్టారేగాని వేరే ఏమీ కోసమో, ఎందుకోసమో కాదు ఇదే సృష్టి రహస్యం అనేటట్లాడు తమను తాము తెలిసికొని తమ పుట్టుకలో ఉనికిలో ఉండే అర్థాన్ని తెలుసుకొంటే జీవితాలు సంసారాలు సుఖంగా, సంతోషంగా సాగిపోతాయి.


మగవాడు సూర్యుడైతే ఆడది సూర్యుని వెలుగు మగవాడు చంద్రుడైతే ఆడది చంద్రునిలోని చల్లదనం సూర్యుడు లేని వెలుగు ఎలా ఉండదో అలాగే వెలుగు లేని సూర్యుడు అసలు సూర్యుడే కాడు. అలాగే చంద్రుడూ—చల్లదనం.

తెలిసీ తెలియని అజ్ఞానంతో, చెప్పుడు మాటలతో, చొప్పదంటు సలహాలతో వచ్చిన జీవితాన్ని పాడుచేసుకొనే బదులు ఉండే జ్ఞానంతో నిజానిజాలు, కర్తవ్యాలు, బాధ్యతలు తెలుసుకొంటే హక్కులనేటివి అవే తెలుస్తాయి. అప్పుడే సంసారంలోని సారం బోధపడుతుంది.

# హార్లిక్స్
## మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.








### గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికీ, పిల్లకీ కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బోహైడ్రేట్లు సరిఅయిన సమతూకంలో సమకూరుస్తుంది. రాత్రిళ్ళు సేవించిన మలబద్ధకం ఉండదు. ఉదయమే నిస్సత్తువగా ఉండటం పోతుంది.

### అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో

జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలని భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది. దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు, మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

## ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
## హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx 4553 Tel

# ఉత్తముని లక్షణం

భర్తృహరి తన సుభాషితాలలో సత్పురుషుల లక్షణాలను చెప్పుతూ తన పనుల మానివేసి అయినా ఇతరుల పనులు చేసేవాడు ఉత్తముడనీ, తన పనులతోపాటు ఇతరుల పనులు చేసేవాడు మధ్యముడనీ, తన పనికోసం ఇతరుల పనులు చెరిచేవాడు అధముడనీ చెప్పాడు. ఇది ఒక విధమైన విభాగం... పరుష

## ధర్మపథం

వాక్యాలు పలకకుండా - పాపాలు సంభవించే పనులు చెయ్యకుండా ఉండేవాడు ఉత్తముడని భారతం చెపుతూ ఉన్నది.

ఇది సాధారణంగా ఉత్తముని లక్షణం. ఈ విధంగా కాకుండా స్వామి భృత్య సంబంధాన్ని అనుసరించి ఉత్తమాధమ లక్షణం మరొక రీతిగా కనబడుతున్నది. అది రామాయణంలో వివరించ బడింది.

'ప్రభుని ఆజ్ఞను తలపై ధరించి హనుమంతుడు సీతాన్వేషణార్థమై లంకకు వెళ్ళాడు. ఆ భృత్యుడు మాట తప్పకుండా కార్యం సాధించి వచ్చి, ప్రభువు చెప్పినదానికంటె అధికమైన పనిచేశాడు అతణ్ని చూచి పరమానంద భరితుడై శ్రీరాముడు సుగ్రీవునితో అంటున్న మాటలు —

"యో హి భృత్యో నియుక్తస్సన్
భర్త్రా కర్మణి దుష్కరే,
కుర్యాత్ తదను రాగేణ
తమాహుః పురుషోత్తమమ్."

ఏ సేవకుడు యజమానునిచే ఒక దుష్కర కార్యమందు నియోగింపబడి, ఆ పనిని నెరవేర్చడమే కాకుండా అతని యందలి ప్రేమతో మరొక కార్యాన్ని చెప్పని దానిని కూడా చేస్తాడో, అతడు ఉత్తముడైన పురుషుడని అంటారు చెప్పారని దీని అభిప్రాయం. ఈ ఉత్తమ పురుషలక్షణం హనుమంతునిలో స్పష్టంగా కనబడుతుంది.

ఇలాంటి ఉత్తమ భృత్యుడేకాక - మధ్యముడు, అధముడు అనే వారున్నవారు కలుగక పోరు. వారి లక్షణాలను కూడా శ్రీరాముడే యిలా వివరించాడు.

'నియుక్తో యః పరం కార్యం
నకుర్యాన్నృపతేః ప్రియమ్,
భృత్యో యుక్తస్సమర్థశ్చ
తమాహుర్మధ్యమం నరమ్.'

తనకు ఇష్టమూ, అవసరమూ అయిన పనిని చెయ్యమని ప్రభువు ఆజ్ఞాపించినప్పుడు, శక్తి వుండీ ఆ పనిని మాత్రమే చెప్పినదాన్ని మాత్రమే చేసేవాడు మధ్యముడు.

'నియుక్తో నృపతేః కార్యం
న కుర్యాద్యః సమాహితః,
భృత్యో యుక్తః సమర్థశ్చ
తమాహుః పురుషాధమమ్.'

తనకు శక్తి వుండినప్పటికీ తన ప్రభువు చెప్పిన కార్యాన్ని నెరవేర్చకుండా అలక్ష్యం చేసే సేవకుడు అధముడు.

సామాన్యంగా సేవకులు మధ్యములుగానూ, అధములుగానే ఉంటారు. ఉత్తములైనవారు ఉండడం చాలా అరుదు.

— ఖులుసు వేంకటరమణయ్య.

# ఫాలాక్షుని డైరీ

## ముహూర్తబలం !

ఏ పనికయినా ముహూర్తబలం వుండాలంటారు పెద్దలు. తిరువనంతపురంలో కరెంటు సహాయంతో శవాలను కాల్చి బూడిద చేసే స్థలాన్ని ప్రజాసౌకర్యార్థం నిర్మించాలనుకున్న సత్ సంకల్పం ఏదుర్ముహూర్తంలో కలిగిందోకాని యీ సంకల్పాన్ని బయట పెట్టిన కౌన్సిలరు హఠాత్తుగా చనిపోయారట. పోతే పోరాయాయన సంకల్పాన్ని నెరవేర్చాలన్న కోర్కెతో పని ప్రారంభించిన కంట్రాక్టరూ చనిపోయాడట. ఆ పని చేపట్టిన సబ్‌కంట్రాక్టరు దగ్గర బంధువు ఎవరో తాప్పున చనిపోయారట. చివరికా పని లాగో తిరువనంతపురం కార్పొరేషనే పూర్తిచేసిందట. పని పూర్తయ్యాక ఒక్క శవం కూడా రాలేదట. ఓ రెండు నాథప్రేతాలొచ్చాయట. అనకోహనాదేదో కరెంటు ప్రవాహలోపం వల్ల ఆరు లక్షలు ఖరీదు చేసిన ఆ విద్యుత్ శ్మశానం అంటుకుని, కాలి, బూడిదై పోయిందట.

## జైలే మేలు !

జనతా ప్రభుత్వం తనని అరెస్టుచేసి జైల్లో పడేస్తే చాలాబాగుణ్ణని ఇందిరాగాంధి అన్నారట. అదేమని శ్రోతలాశ్చర్యపోతే "జైల్లోవుంటే ఇప్పుడున్న దానికి పంద రెట్లు నాకు ప్రజలలో పలుకుబడి, మంచితనం, వారి ఔదార్యం అన్నీ ఎక్కువవుతాయి" అన్నారటావిడ చిరునవ్వుతో. ఎన్నయినాఅనండి. ఇందిరాగాంధి యీజ్ ఇందిరా గాంధి, అనగా...బడోట్నా.

### జియాజీ మిల్స్‌లో కాల్పులు !

గ్వాలియర్ మిల్స్ విభాగానికి చెందిన జియాజీరావ్ కాటన్‌మిల్స్ (బిర్లానగర్) కార్మికులు తమకు 1975-76వ సంవత్సరపు బోనసుకోసం గత అయిదు నెలలుగా యాజమాన్యాన్ని అనేక విధాలుగా ప్రార్థించి, వదరవ చివరికి మే 12వ తేదీ రాత్రి పది గంటలలో నిర్ణయం తీసుకున్నారట. అదే సమ్మె. తమ నిర్ణయాన్ని బాలక్‌దాస్ అనే ఆయన ట్రేడ్‌యూనియన్ తరఫున తెలియచేశాడట. ఆ నివేదిక ప్రకారం తెల్లవారుతూ సమ్మె చేద్దామంటారా, లేక మా కోర్కెలైనా కనీసం వినడానికి ముందుకొస్తుంటారా లేక యజమానులు [illegible] గుడాసుంటారా అనేం. [illegible] ఎంత సమ్మె చేస్తామన్నారట. అతిర్వాసం [illegible] చేస్తున్నారోనని [illegible] సమ్మెను [illegible] గేటు వద్దకు [illegible]. అంతే కరెంటు వున్నట్టుండి పోయి ఆ ప్రదేశం అంతా గాఢాంధకారమై పోయిందట. వెనువెంటనే ఫ్యాక్టరీలోంచి తుపాకులు ధాం ధాం అని ప్రేలి, బుల్లెట్లు వర్షాపాతంగా పని వారి మీద కురిశాయట గ్రనేడులు కూడా విసరబడాయట. పని వారు తెప్పరిల్లి కర్రలతో, ఇటుకలతో సమాధానం ఆరంభించారట. మొత్తం రెండు వందల మంది పనివారు గాయపడ్డారట. తాము చాలా దారుణంగా క్రూరంగా హింసింప బడ్డట్టు పని వారు తెలియజేస్తే, పని వారు చాలా అసభ్యంగా ప్రవర్తించారని, నక్సలైట్లలా ప్రవర్తించారని వారివల్ల కంపెనీకి ఒక కోటి రూపాయలు నష్టం వచ్చిందని కంపెనీ జనరల్ మేనేజరు సర్దార్ సింగ్ చార్టియా అన్నారట. పోలీసులు, కాల్పుల వరకు వెళ్ళిన యీ సంఘటన ఏ రాజకీయ పలుకుబడుల వల్లజరిగిందీ అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారట. లెట్ ది స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్స్ ఆన్సర్.

### శవపేటిక చౌర్యం !

విశ్వవిఖ్యాత నటుడు చార్లీచాప్లిన్ శవాన్ని సమాధి త్రవ్వి, దొంగలు ఎత్తుకుపోయారట శవపేటికతో సహా. ఈ దొంగతనం చేసింది ఒక పోలెండు దేశీయుడు, ఒక బల్గేరియా దేశస్థుడూనట. పోలీసులు ఆ శవాన్ని పేటికలో సహా పట్టుకుని మళ్ళీ అదే చోట పునస్థాపితం చేశారట.

### మాట్లాడితే తప్పుకాదు

ప్రభుత్వాన్నిగాన్ని, ప్రభుత్వయంత్రాంగాన్ని నడిపిస్తున్నవారినిగాని, ప్రభుత్వసభ్యుడు ఏవరైనా బహిరంగంగా గాని, పరోక్షంగాని మాట్లాడితే అది తప్పుకానే కాదు. ప్రజాప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లను మాట్లాడే హక్కు ఆ ప్రభుత్వంలో ఒక్కడైన నో వ్యక్తికి వుండదా? అలా మాట్లాడటం తప్పుకానే కాదని యస్. ఎన్. సూలిహ్వా (జనతా) అన్నారట.

### 65కి 650 మంది !


మధుర కార్పొరేషను ఎన్నికలలో 65 స్థానాలకు ఆరొందల యాభై మంది పోటీచేస్తున్నారట. భళీ...కాదు ఛీ!

### 12 ఏళ్ళ బాలికపై అత్యాచారం !

[illegible] చెందిన 12 ఏళ్ళ పుష్ప అనే అమ్మాయి బడిలోంచి వస్తుండగా [illegible] ఆమెను పిలిచి, లోపలికి రా పనుంది నీతో అని గదిలోకి తీసుకువెళ్ళి బలాత్కారం చేశాడట. తత్ఫలితంగా ఆమె స్పృహతప్పి పోయిందట. ఈ విషయం పోలీసులకు తెలిసి, అతన్ని [illegible], ఆమెను ఆసుపత్రిలో చేర్చారట.

### దేశానికి నష్టం ?

ఒక్కో విద్యావంతుడూ తన దేశం వదలి, విదేశాలకు పోతూండడం వల్ల మనదేశానికి నష్టమెంత అని ఢిల్లీలో యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ సమావేశంలో లెక్కలు కట్టారట. ఒక ఇంజనీరు పోవడంవల్ల 2.56 లక్షలనీ, ఓ గ్రాడ్యుయేటు పోతే 1.36లక్షలని తేల్చారట. అయితే మరి డాక్టర్లు [illegible] ఎంత నష్టం? చెప్పినట్టు లేదు. నష్టమేనా? లాభమా? ఏలా? ఎంత?



రాధ బక్కెట్లు మోసుకుంటూ వెళ్ళి, దభీమని బాత్‌రూంలో పెట్టింది. బాత్‌రూం అంటె నున్నటి మొజాయిక్ గచ్చుతో, రయ్యిమని విసురుగా వచ్చే వేణ్ణీళ్ళ కుళాయితో, నును వెచ్చని జల్లులు కురిపించే షవర్‌తో, తెల్లని నున్నటి బాత్ టబ్‌లో, అంద చందాల్ని అనుక్షణం తెలిపే అద్దాలలో వున్న బాత్‌రూం కాదు పక్కింటి హద్దు గోడ నుంచి రెండు ఒంటిటుక గోడలు లాగి, ఒకరేకు తలుపు బిగించి, దాన్నే బాత్‌రూం అన్నారు. తలుపుకి రెండు వైపులా వెరిసెలు వుండి, లోపలి మనుషులు బయటకి కనిపించే ప్రమాదం కూడా వుంది అయితే పక్కింటి గోడ కాంపౌండు గోడకాదు వాళ్ళ వంట యింటి గోడే దీని హద్దు. ఆ గోడకి పైగా ఒక కిటికీ వుంది. అది ఇవతలి బాత్‌రూంలోకి కనిపిస్తుంది. కాని పక్కిల్లు లోతుగా వుండటం వల్ల యిక్కడి మనుషులు పక్కింట్లోకి కనిపించరుగాని వాళ్ళ గదిలో ఎత్తుగా కట్టిన వెదురు బొంగుమీద మాసిన బట్టలు, వేలాడే కూరల బుట్టలూ వీళ్ళకి కనిపిస్తాయి.




రాధ రేకు తలుపు గట్టిగా లాగి గోడకి కట్టిన మేకుకి తాడుముడేసి రెండు వైపులా ఎవరూ కనిపించకుండా చీరా, పరికిణీ రేకు మీద వేసి సర్దేసి—

'ఆరేసు కోబోయి' అంటూ గట్టిగా మొదలెట్టింది వేణ్ణీళ్ళు ముఖంమీద చిలకరించుకుంటూ "హరి-హరి-హరి" అంటోంది.

ఇంతలో పక్కింటోంచి గలగల గిన్నెలు దొర్లిపోయే శబ్దాలు రాధ చెవుల్ని బద్దలు కొట్టేశాయి. అది కె. వి. మహదేవన్ మ్యూజిక్ కానేకాదు. తప్పకుండా ఆర్. డి. బర్మన్‌దే. రాధ పాట ఆపేసింది. ఏమిటి చెప్మా అంతచప్పుడు అనుకుంటూ నిశ్శబ్దంగా వుండి పోయింది.

"అబ్బబ్బ పాడుపంటా, పాడుయిల్లూ తోమి పెటుకున్న సామాన్లన్నీ దొర్లించేసింది. అసలే ఓపికలేక ఛస్తున్నా చేసిందే చెయ్యాలంటే నావల్ల కాదు. కాస్త పిల్లని తీసేవాళ్ళైనా లేరు ఊ...ఊ. ఎంత ఓపిక లేకుండా వున్నా, అన్నీ నేనే చావాలి ఒక్కళ్ళకీ పట్టదు." బరువుగా, ఆయాసంగా ఆ యిల్లాలి బాధా దృశ్యం వినిపిస్తోంది

"ఏయ్ నీకే అతితెలివి చూపించకు. అంత ఓపిక లేకపోతే ఓ చోటపడుండు. ఎవరుచెయ్యమన్నారు?" గండ్రగా, జీరగ వున్న అతని కంఠం వింటుంటే రాత్రంతా తాగాడా అనిపిస్తోంది.

"మీకేం, కబుర్లు బాగానే చెప్తారు మా యింటికి పంపేయండి అంటే విని పించుకోరు. ఏం? నాలుగు రోజులు నా పుట్టింట్లో నేను సుఖంగా వుంటే మీకేమిటి బాధ?"

"బాధాలేదు ఏమీకాదు. ఇప్పుడి నుంచే వెళ్ళి పుట్టింట్లో ఏంచేస్తావు" అంటూ గొంతు తగ్గించి "ఇంకా ఎనిమిదేగా" అంది జీర కంఠం.

"చాల్లెండి. కూర్చోలేక, నడవలేక, పనిచేసుకోలేక ఛస్తుంటే మా యింటికి పంపటానికి మనసు రాదుగాని, ప్రేమ ఒలకబోస్తున్నారు—ప్రేమ—ఊ... నవ్వొదలండి.

"అదే వద్దన్నా- మా అమ్మ వుందిగా ఆవిడేచేస్తుంది పని. నువ్వు కూర్చో"

"ఆ... కూర్చోకే? ఆవిడ బాగానే చేస్తుంది. మీ అమ్మ మరీ చేస్తుంది. సుఖ పడలేక పోతున్నా పాపం—"

"అబ్బ, కోపంలో నీ ముఖం మరీ అందంగా వుంది."

"నన్ను వదుల్తారా— లేదా. ఎవరేనా చూస్తే ప్రాణం చచ్చిపోతుంది."

"ఎందుకూ— నేనేగా."

"అయితే?"

"వాళ్ళూ కాస్త వుత్సాహపడి, పెళ్ళాన్ని సుఖపెట్టడం ఎలాగో నేర్చుకుంటారు."

"మరే పాపం! అదిగో పంటిపిల్ల వచ్చేసోంది. అబ్బ! వదలండీ-"దుర్మంతీస్తున్న" నోటిమీద మూతబడినట్టు మూలుగు.

రాధ గబగబ రెండు చెంబుల నీళ్ళు ఒంటిమీద పోసేసుకుంది. అవి వేణ్ణీళ్ళే అయినా చల్లబడి పోయాయి.

"అమ్మా ఏజా పేపలు, (అయిదు పైసలు) ఏజా పేపలు" అంటూ రాగం అందుకుంది పంటిపిల్ల. మూడేళ్ళో, నాలుగేళ్ళో చెప్పడం కష్టం. వినిపించేదృశ్యంలో వివరణ దొరకడం లేదు.

ఇదిగో, దీనికో అయిదు పైసలిచ్చి పంపించి, యిటురండి, కుంపటిమీద కాఫీ పెట్టా, లాగేసి వెళ్ళండి"

"ఓ తప్పకుండా"

"ఈ విషయాలన్నీ ఎవరికి తెలీవుకనుక? నన్ను మా యింటికి పంపేయండి" గారంగా వుందా భార్య గొంతు.

"అమ్మో నువ్వు లేకపోతే నే బ్రతక గలనా."

"ఓ యబ్బో, నే నెందుకు? రాత్రంతా తాగి తందనాలాడి యింటికొస్తే తలుపు మీ అమ్మ అయినా తీస్తుంది." దెప్పి పొడిచింది.

"అదే వద్దన్నా నువ్వులేకపోతే... ఓహో ఈ ప్రాణం."

"అబ్బ! ఏమిటీ మోటు సరసం, రాత్రంతా నడుం పోటుతో క్షణం నిద్ర లేదు."

"ఎక్కడ? నే చూడనా"

"ఛీ ఛీ ఏమిటీ పాడుగోల, మీ అమ్మ వచ్చేస్తారు. కృష్ణకి స్నానానికి వెళ్ళి గంటపైనే అయ్యింది."

"వస్తేరానీ"

"పాపం! తెల్లారేక గుర్తొచ్చింది పెళ్ళాం! అంత మోజున్న వాడైతే రాత్రి యింటికి రాకపోయారా- హు..."

"ఉష్ మాట్లాడకు"

"ఏమే, ఈ పిల్ల వీధినబడి పోతుంటే చూసుకోవడం అది ఏమీ లేదా"! అంటూ గియ్యిన డీసెల్ యింజన్ కూత లాంటి కంఠం వినిపించింది

రాధ వులిక్కి పడింది.

"రాధా నువ్వా బాత్‌రూంలోంచి బయటకొస్తావా, రావా. నాకీవేళ ఆఫీసు యోగం లేదేమిటి" అంటూ అరిచిన అన్నగారి కేక విని తువ్వాలందుకుని తెలవి గుండెల మధ్య ముత్యాల్లా అక్కడక్కడ నిలిచిన నీటి చుక్కల్ని వొత్తుకుని, పరికిణీ చీరా అందుకుంది రాధ.

# హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ — రాష్ట్రపతి హామీ :—

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గోల నేను పుట్టినప్పటి నుంచీ ఉంది. బహుశా ప్రపంచంలో ఉక్కు గనులు ఉన్నంతవరకూ వుంటుందనుకుంటాను. కాని, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్ 28వ తేదీన రాష్ట్ర ఉభయ శాసనసభల సమావేశంలో ప్రసంగిస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని రాజకీయ దృష్టితో కాక, జాతీయ దృక్పథంతో చూడాలని, ఈ పథకం నిర్మాణానికి రాష్ట్రపతిగా అనుచేయదగిన దంతా చేస్తానని హామీ ఇవ్వడంతో ఆ దోవన తొలగి ఫ్యాక్టరీ స్థాపన జరుగుతుందనే కలుగుతుంది. అదేమి విచిత్రమోగాని, కొన్ని జాతుల జాతకాలు అలాంటివి. ఎంతో కష్టంతో గాని పనులు నెరవేరవు. కొన్ని జాతులు అతి సులభంగా ఎక్కడలేని నౌకర్యాలతో నొక్కి పనులు సాధిస్తాయి. ఈ స్వభావంలో రైలు అపాలన్న తెలుగువాడు అంతరాతీయ స్థాయిలో ఆందోళన జరుపవలసిందే. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నినాదం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పాటుపుట్టి స్వర్ణోత్సవం చేసుకొంది. రాష్ట్రపతి హామీ ఇచ్చారు గనుక వజ్రోత్సవం జరుపుకొనేలోగా ఫ్యాక్టరీ పని కానవచ్చు.

తస్మాత్ జాగ్రత్త !


మన కళాఖండాల దొంగరవాణా సంగతి మనకు తెలియనిది కాదు. దొంగరవాణా కావడం, పట్టుబడడం ఒకప్పుడు దేశాన్ని కలవరపరచిన విషయాలు. ఇప్పుడు మరొక బెడద వచ్చింది. ఎలా ఖర్చుపెట్టడమో, ఎందుకు ఖర్చుపెట్టడమో, ఎక్కడ, ఎప్పుడు ఖర్చుపెట్టడమో తెలియనంత డబ్బున్న పాశ్చాత్యులు — ముఖ్యంగా ఐశ్వర్యవంతులూ, పెట్రోలు బావిగారాల స్వాములయిన అరబ్ షేక్‌లు మన దేశానికి వచ్చి, కళాఖండాలను చూసి కొనివేద్దామనుకోవడం, మ్యూజియం అధికారులతోను, ఇతరులతోను బేరాలు చేయడం సాగిస్తున్నారు. ఇది దొంగరవాణా కన్నా ప్రమాదకరం. ఇటీవల ఇలాంటిదే హైదరాబాద్‌లో జరిగింది. అమెరికా కోటీశ్వరులు పెట్రోలు ప్రభువులయిన అరబ్బులు కొందరు సాలార్‌జంగ్ మ్యూజియంలోని అపూర్వమైన కళాఖండాలను చూసి ఆశ్చర్యపడి వాటిని కొంటామని బేరం పెట్టారు. వీరిని ఆకర్షించినది ముసుగు ధరించిన రెబెక్కా శిల్పం. దీనిని సాలార్‌జంగ్ 29 వేల పౌండ్లకు కొన్నారు. ఇది పాలరాతి శిల్పం. రెండవది ఒక జర్మన్ కావ్యంలోని కథానాయిక పొందాలి బొమ్మ. ఆ పెద్దలకు ఇది దుకాణం కాదని, మ్యూజియమని తెలియదా, లవలీలగా లభించిన ధనమహాత్మ్యమది. మ్యూజియం అధికారులు అవి అమ్మకానికి ఉంచినవి కావని, తెలియజేసేటప్పటికి వారి పితృపితామహాదులు దిగివచ్చారు. ఇలాంటి మన అపూర్వ కళాఖండాలపై విదేశీ ధన స్వాముల చూపు పడింది గనుక మనం జాగ్రత్తగా వుండాలి. పోలీసులు, మ్యూజియం రక్షకులు మరింత జాగరూకతతో ఉండాలనడం పర్వత వర్ణనం.

ముఖ్యమంత్రి సలహా :—

"కవులు, రచయితలు ప్రజల ఆశలను, ఆశయాలను తమ రచనలతో అనుసరణింపచేయాలి, అలా చేయకపోతే, వారి రచనలు వాస్తవికతా దూరమవుతాయి" అని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి జూన్ 26న శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో శ్రీ నీలా జంగయ్య కృతి 'జ్ఞాన మందిరం' అనే కవితా సంపుటిని అంకితం స్వీకరిస్తూ అన్నారు. ముఖ్యమంత్రి జ్ఞానమందిరం పీఠికలోని అంశాలను ప్రస్తావించి "నేను విశాలాంధ్రలో విశ్వాసం కలవాడిని, చిన్న రాష్ట్రాలు వుండాలన్నంత మాత్రాన సంకుచితమైన మనస్సు కాదు అన్నారు. తెలుగు అకాడమీ మంచి పని చేస్తున్నదనడం నిస్సందేహమని కాని, ఇంకా చేసే అవకాశం వుందని ఆయన అన్నారు. అకాడమీ పనులలో ప్రభుత్వం జోక్యం తనకు ఇష్టంలేదని ఆయన అన్నారు. "వేదోపనిషత్తులు, పురాణేతిహాసాలు, గీత మున్నగు ధర్మగ్రంథాలను సులభ సరళ భాషలో ప్రచురించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఏటా మూడు కోట్ల రూపాయలు వ్యయంచేయడానికి అంగీకరించింది" అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిపదవి కేవలం అలంకారప్రాయం కాదని అవి కొన్ని పనులు నిర్వహించాలని, ఇతరులలో ఉత్సాహాన్ని రెకెత్తించాలని ఆయన కోరారు. ఆస్థాన కవి డాక్టర్ దాశరథి ప్రసంగిస్తూ, కవులు ఆకాశమంత హర్మ్యాల నుంచి కిందికి వచ్చి ప్రజలతో కలిసి పనిచేయాలన్నారు. కొందరు అమోఘమయి కవిత్వం రాస్తూ, తామే అధ్యాపకులమని, తక్కినవారు అభివృద్ధినిరోధకులని విమర్శిస్తున్నారని దాశరథి అన్నారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిని త్వరితగతిని సాధిస్తుందని విద్యామంత్రి శ్రీ భవనం వెంకటరామిరెడ్డి ముఖ్యమంత్రిని ప్రశంసించారు. జ్ఞానమందిరం రచయిత శ్రీ నీలా జంగయ్య తన కావ్యోద్దేశాన్ని వివరించారు.


ఉపశ్రుతి :

"ఏమిటండీ, ఆహ్వాన పత్రంలో పేరుంది, మంత్రి శ్రీ మదన్‌మోహన్‌గారు రాలేదే!" అని అడిగాడు ఒక ప్రతినిధి రవీంద్రభారతిలో, ఇండియన్ నేషనల్ థియేటర్ 27వ వార్షికోత్సవం మొదటిరోజు. "రేపు కూడ వుందిగా! రేపు రావచ్చు" అన్నారు మరొక ప్రేక్షకుడు. "సరే! పేరు వేసిననాడే రాలేదు. ఇక రేపేమిటి వస్తారు!" అన్నారు మిత్రులు ప్రసాదరావు. "అలా అంటారేంటి మంత్రిగారికి (పారాంతరం వాసి రావచ్చు) ప్రాణం కోరడం ఎవరికి తెలుస్తుంది!" అన్నాడు మరొక ప్రేక్షకుడు. ●




# ఛాంపియన్ డిటర్జెంట్ కేక్!

1 అప్



## మురికిపై విజయం!



అధిక శక్తిగల వన్-అప్ మురికిని నామరూపాలు లేకుండా తుడముట్టించి మురిపించే మెరిపించే శుభ్రత నిస్తుంది!

వన్-అప్ లోని అధిక శక్తివంతమైన పదార్థాలు, లోపలికి చొచ్చుకుపోగల, తీవ్రంగా పనిచేసే నురగనూ, అధికంగా తెలుపుదనాన్నీ సమకూరుస్తాయి అందుకే వన్-అప్, లోపలదాగిన మురికిని అంతా తీసేసి, బట్టల్ని శుభ్రపరుస్తుంది—దాంతో తెల్లవాటికి మరింత తెలుపు, రంగువాటికి మరింత మెరుపూ వస్తుంది


## బట్టలకు సంరక్షణ!



సుతిమెత్తని వన్-అప్ మీ బట్టలను పూర్తిగా సంరక్షించి, వాటికి సుగంధాన్నిచ్చే ఓ తాజాదనాన్ని తెస్తుంది!


వన్-అప్, శక్తివంతమైనదైనా ఎంతో మృదువుగా పని చేస్తుంది ఎందుకంటే దీనిలో హానికరమైన పదార్థాలేవీ లేవు గనుక చక్కని సుగంధం చిందించే వన్-అప్, మీ బట్టలపై మృదుత్వంతో పనిచేస్తుంది దాంతో అవి సుగంధ తాజాదనంతో రూపొందుతాయి.

## డబ్బు ఆదాతో ఉపకారం!



వన్-అప్‌లోని మన్నగల శక్తి, మరీ మరీ, ఉతికిన ప్రతిసారీ డబ్బును ఆదా చేస్తూనే ఉంటుంది!

వన్-అప్, మరే యితర డిటర్జెంట్ కేక్ కన్నా ఎక్కువ కాలం మన్నుతుంది ఎందుకంటే, వాడగానే దబ్బున అరిగిపోదు గనక అంటే వాడే ప్రతిసారీ మీరు డబ్బును ఆదా చేస్తున్నారన్నమాటే!




1 అప్

శుభ్రతా, సువాసనా, మెరుపూ సమకూర్చే ఛాంపియన్!

ASP/WL-1 UP IA

నిర్మా? 








# వంటలు

## పకోడీ వడియాలు

కావలసిన వస్తువులు :- పచ్చి సెనగ పప్పు ½ కేజి, పచ్చి మిరపకాయలు 10, ఉల్లిపాయలు 2 పెద్దవి, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- పచ్చిసెనగ పప్పును బాగా నానబెట్టాలి. తర్వాత రోట్లో వేసి బాగా మెత్తగా రుబ్బాలి. తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, ఉప్పువేసి రుబ్బి ఒక గిన్నెలో వేసుకోవాలి. రుబ్బేటప్పుడు నీరు ఎక్కువ వేయ కూడదు. ఒక ప్లాస్టిక్ పేపరు పైన పిండిని పకోడీ ముక్కల్లా పెట్టి ఎండబెట్టుకోవాలి. వీనిని డబ్బాలో వేసుకొని వడియాలలాగా వేయించుకొని తినవచ్చు.

— ఎమ్. సంధ్యాలక్ష్మి.

## వేరుశనగపప్పుతో హల్వా

కావలసిన వస్తువులు :- వేరుశనగపప్పు ½ కిలో, నెయ్యి ¼ కిలో, పంచదార ¾ కిలో, జీడిపప్పు 100 గ్రాములు, ఏలకులు 5 లేక 6.

తయారుచేయు పద్ధతి :- వేరుశనగ పప్పును కొద్ది నెయిలో దోరగా వేయించాలి. పొట్టంతా తీసి వేరేగా పెట్టుకోవాలి. జీడి పప్పును కూడ దోరగా, ఎర్రగా వేయించాలి (నేతిలో) తర్వాత వేయించిన వేరుశనగపప్పును రోటిలో వేసి మెత్తగా రుబ్బాలి. మరీ పలచగా కాకుండా, మరీ చిక్కగా కాకుండా ఇంచుమించు పిండి మాదిరిగా రుబ్బుకోవాలి. స్టౌమీద వెడల్పాటి స్టీలు పాత్ర నుంచి ఒక గ్లాసు నీరుపోసి బాగా మరిగినాక అందులో చక్కెర వేసి కలుపుతూ వుండాలి. చక్కెర మరిగిన తర్వాత రుబ్బిన పిండిని కూడ అందులో వేసి కలుపుతూ వుండాలి. పిండి బాగుగా వుడికిన తర్వాత నేయి కూడ అందులోవేసి బాగా కలపాలి. స్టౌమీదకాసేపు సన్నని సెగమీద వుంచాలి. కొద్ది గట్టి పడ్డాక వెడల్పాటి స్టీలు పాత్రకు నేయిరాచి అందులో ఈ స్వీటు వేసి ప్లేటంతా పర్చాలి. ఏలకులు మెత్తగా పొడి చేసి దాని పైన చల్లాలి. వేయించిన జీడిపప్పును మెల్లగా, అందంగా అమర్చాలి. ఆరిన తర్వాత మన కిష్టమైన రీతిలో కట్ చేసుకొని తినవచ్చు, లేదా అలాగే కొద్ది కొదిగా స్పూన్‌లో తినేసేయవచ్చు. పిల్లలు బాగా ఇష్టపడతారు. ఇది సుమారు ఒక వారం పది రోజుల వరకూ నిల్వ ఉంటుంది.

— కుమారి ఎస్. శశికళ.



## (౩౦) ధనం

– పరమాణువు

విడీ విడని మందారపు
సోయగాల ఎర్రదనం
మృదు మనోజ్ఞ పూలలోని
హాయి గొలుపు మెత్తదనం
అరవిరిసిన గులాబీల
పరిమళాల కమ్మదనం
కోడెకారు వయసులోని
హుషారైన కుర్రతనం
అవే అవె చెలి పెదవుల
దాగివున్న ధనం ధనం
ఆ ధనమే రక్తానికి
శక్తి నిచ్చు ఇంధనం.

## ప్రెషర్ కుక్కర్‌తో కేక్

కావలసిన వస్తువులు : 2 కప్పుల– మైదా, 2కప్పుల పంచదార, 1కప్పు వెన్నలేక నెయ్యి, 2 గుడ్లు, అర టీస్పూన్ బేకింగు పౌడరు, 4,5 చుక్కలు–వెనీలా ఎసెన్సు.

వెడల్పు మూతి గల ఒకపాత్రని తీసుకొని దానిలో పైన వ్రాసినవన్నీ ఇన్నీ పిండి కన్న గట్టిగా కలుపుకోవాలి వెన్నతోను, గుడ్లతోను పిండి కలవకపోతే కొంచెం పాలు వేసి చాలసేపు చంచాతో కలపాలి. ప్రెషర్ కుక్కర్‌ను వేడిచేసి కుక్కర్ బాడిలో 2 టేబుల్ స్పూన్లు నెయ్యి వేసి కాగిన తర్వాత కలిపిన మిశ్రమాన్ని కుక్కర్‌లో వేసి కుక్కర్‌ని 'సిమ్' మంట మీద ఉంచాలి. కుక్కర్ మూతమీద 'వెయిట్' తీసెయ్యాలి. వెయిట్ తీసిన మూతను కుక్కర్ కు బిగించి 12 నిమిషాలకి మూతని (వెయిట్ పెట్టలేదు కాబట్టి విప్పుడంటే అప్పుడే కుక్కర్ మూత ఊడి వస్తుంది) తీసి ఒక చంచాతో కేక్‌ని గుచ్చి చూడాలి. చంచాకి ఏమైన (కేక్ పదార్థం) అంటులే ఇంక కేక్ అవలేదు అన్నట్లు. అవకపోతే ఇంక 2,3 నిమిషాలు సిమ్ మీదే ఉంచాలి. చంచాకి ఏమి అంటక పోతే కేక్ అయి పోయినట్లు. ఇక 10 నిమిషాలు చల్లారిన తర్వాత కేక్‌ను ఇష్టం వచ్చిన 'షేప్'లో కోసుకోవచ్చు. ఇది 2,3 రోజులు నిలువ ఉంటుంది. పిల్లలు ఎక్కువ ఇష్టపడేది కేక్సు.

—శిరుపల్ల వినోదాదేవి

# యువతరం

కొంతమంది విద్యార్థులకు చదువు తప్ప మరొకటి పట్టదు ఎంతసేపూ క్లాస్ పుస్తకాలు నెమరు వేసుకుంటూ పరీక్షలు పాసయ్యిపోతూ ఉంటారు. కుమారి ఉమ అలాంటి విద్యార్థిని అయినా కాస్తో కూస్తో సాహిత్యాభిమానం ఉన్నది



యెక్కువ శాతం హిస్టరీ – ఎకనామిక్స్ పుస్తకాలు చదివింది ఇండియన్ హిస్టరీ కంటె యురోపియన్ హిస్టరీ మీద ఈమెకు అభిమానం యెక్కువ.

ఈమె తెనాలి వి. ఎస్ ఆర్ కో–ఎడ్యుకేషన్ కళాశాలలో బి. ఎ. తెలుగు మీడియంలో చదవడం వలన పుస్తకాలన్నీ తెలుగులోనే చదివింది.

'భారత చరిత్రని, యూరోపియన్ చరిత్రని పోల్చి చూస్తే ఎంతో తేడా కనిపిస్తుంది భారత చరిత్రలో 'భారతీయుల కన్నా విదేశీయులకు ఎక్కువ ప్రాముఖ్యం ఉంది యురోపియన్ చరిత్ర అలా కాదు!' అన్నది

'సైకాలజీ పుస్తకాలు చదవడానికి ప్రయత్నం చేశాను, చదివాను. ఎవరితో నన్నా చదివానని చెబితే అలాంటి పిచ్చి పుస్తకాలు చదువుతావా? అంటున్నారు. అందులో పిచ్చి ఏముందో అర్థంకావడం లేదు నేను ఎమ్. ఎ. సైకాలజీ చేద్దామనుకుంటున్నాను', అని చెప్పింది.

[ కె. ]



# సెల్ఫ్ డిఫెన్స్

వాగ్లే

వేదాంతరావు మీద వేసిన కరపత్రం చదివి నాకు చాలా బాధ కలిగింది.

మంచివాళ్ళని, పెద్దవాళ్ళని గా ప్రచారం చేస్తుంటే ఎవరికైనా బాధే కదా?

వేదాంతరావు సంవత్సరం క్రితం మా ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాడు. క్వార్టర్స్ ఎలాట్‌మెంట్ చేసే సీటు చూస్తున్నాడు. మా ప్రాజెక్టులో వేలకొద్దీ క్వార్టర్స్ వున్నాయి. వచ్చేవాళ్ళు వస్తుంటారు, పోయే వాళ్ళు పోతుంటారు. క్వార్టర్స్ కోసం పడిగాపులు కాస్తూ వుంటారు. ఎంతో మంది ఆఫీసుకి వచ్చిపోతూ వుంటారు. వేదాంతరావు అందరితోనూ బాగానే మాట్లాడేవాడు. లంచాలు అడుగుతున్నాడని ఎవరూ ఆరోపించ లేదు. కాని చివరితో ఎన్నా ఫిర్యాదు వచ్చాడా అంటే అదీ లేదు. అక్కడక్కడా వినిపించే పాట్ల మీద విరాళు పడిన మాట వాస్తవమే కావచ్చు. రోజూ ఏభై, అరవై కరెంట్స్ చూస్తూ, వచ్చే పోయే వాళ్ళకి ఓపిగ్గా సమాధానాలు చెప్తూ, గొడ్డు చాకిరీ చేసే ఏ గుమస్తా అయినా ఆ మాత్రం తీసుకోక మానడు.

ఆ మాత్రం దానికి ఇంత పెద్ద ఆరోపణ చెయ్యాలా?

వేదాంతరావు క్వార్టర్స్ ఎలాట్‌మెంట్ ఆర్డర్స్ వేసినందుకు బాహాటంగా లంచాలు తీసుకుంటున్నాడట.

లంచాలు ఇవ్వని వాళ్ళతో అసలు మాట్లాడడట. 'కాఫీకి పదండి' అంటూ ఆఫీసు క్యాంటీన్‌కి తీసుకెళ్ళి అక్కడ పుచ్చుకుంటాడట లంచం.

ఆఫీసు క్యాంటీన్ అతని స్థావరమట

అతను లోగడ పని చేసిన ఆఫీసుల్లో లంచాలు తినడం మరిగిన వాడే నట.

ఇలా రాశారు ఆ కరపత్రంలో.

'కాఫీ తాగుదాం రండి గురూ!' అని ఎవరైనా పిలిచారనుకోండి, వెళ్ళకుండా వుంటే మర్యాదగా వుంటుందా?

గుమస్తా కాఫీ తాగాడని కూడా కరపత్రం వెయ్యాలా? ఈ పిశాల అవినీతి ప్రపంచంలో గుమస్తాలే దొరికారా?

అది చదువుతుంటే వళ్ళు మండి పోతోంది. సరే గుమస్తానే కదా మరి ఈ రోజు వేదాంతరావు మీద వేశారు, రేపు నామీద మాత్రం వెయ్యరా?

ఆ కరపత్రం వేసిన ఆకాశరామన్నగాడిని వేదాంతరావు ముందే నోటికొచ్చినట్టు దులిపేశాను.

అతను మాత్రం లోలోన బాధ పడుతున్నాడుగాని పైకి ఎంతో గంభీరంగా వున్నాడు.

"ఎవరి పాపం వాళ్ళది" అని మాత్రం అన్నాడు.

ఆ ఒక్క వాక్యాన్ని బట్టే అతని మంచి తనాన్ని అర్థం చేసుకోవచ్చు

కాని ఎవరు అర్థం చేసుకుంటారు మంచివాడిని?

* * *

వేదాంతరావు మీద అవినీతి ఆరోపణ వచ్చినా మా ఆఫీసర్‌గారు మాత్రం అతనికి స్థాన భ్రంశం కలిగించలేదు. ఆయనకు మాత్రం తెలియదా అతని మంచితనం.

"నువ్వేం బాధపడకు. ఎవరో గిట్టని వాళ్ళు ఇలాంటివి వేస్తూనే వుంటారు. అందరితో మంచితనంగా వుండటం సాధ్యం కాదు కదా" అన్నారు ఓదారుస్తూ.

వెల్ సెడ్.

వేదాంతరావు మామూలుగా తన పని తను చేసుకుంటూ రొటీన్‌లో పడడం చూసి నేను చాలా సంతోషించాను.

అతను ఎంతో గుండె ధైర్యం కలవాడనే చెప్పాలి. అదే గనుక నాలాంటి సెన్సిటివ్ ఫెలో అయితే ఏడుస్తూ కూర్చునేవాడే.

అందుకే జీవితం ఏది ప్రసాదించినా

చిరునవ్వుతో స్వీకరించమన్నారు పెద్దలు.

రోజులు గడిచిపోతున్నాయి.

వేదాంతరావు మునుపటి మనిషి కాదనీ, డబ్బు ముఖం చూడందే కాగితం కదపడం లేదనీ, వార్తలు వింటున్నాను.

మంచివాడికి కోపం వస్తే అంతే మరి. అందరూ చెడ్డవాడని అంటూ వుంటే మారక చస్తాడా? మార్పు మానవ సహజం మరి.

అయినా స్నేహితుడు డబ్బు కోసం చెడిపోతూ వుంటే చూస్తూ వూరుకోలేం గదా!

"మరో కరపత్రం రాకుండా జాగ్రత్త పడవోయ్ వేదాంతం." అని హెచ్చరించాను.

అతను నవ్వి "ఎందుకొస్తుంది?" అన్నాడు.

నేను అతన్ని గురించి వింటున్న వార్తలన్నీ చెప్పాను

అతను గంభీరంగా మారిపోయి "నిజమే గురూ" అన్నాడు.

"అయితే మళ్ళీ ఏ ఆకాశరామన్నో కరపత్రం వేస్తాడు."

"ఎవరికేం బట్టింది వెయ్యడానికి? వాళ్ళకేం పనిలేని ప్రెస్‌లు వున్నాయా? ఎవరికుంది అంత తీరికా, [illegible]" అన్నాడు.

"రోగడ వేసిన వాళ్ళే" అన్నాను.

వేదాంతరావు పక, పకా నవ్వి "రోగడ వేసింది ఎవరో నాకు తెలుసు. వాళ్ళు మళ్ళీ వెయ్యరు" అన్నాడు

"ఎవరు వాళ్ళు" అని ప్రశ్నించాను కుతూహలంతో.

"నేనే" అన్నాడు.

ఆశ్చర్యంతో మూర్ఛపోయాను.

"అవునోయ్! నీకు వింతగానే వుండొచ్చు. కాని ఏం చెయ్యను చెప్పు? మన ఆఫీసులో వాళ్ళకి లంచాలు తీసుకోవడం అలవాటు లేదని మొదట్లోనే గ్రహించాను. ఈ కొండలమీద వాస్తవ ప్రపంచానికి దూరంగా వున్నారు మీరు. దేశమంతా ఒకదారిన పోతుంటే మీదొక దారి. ఇక్కడ ప్రతివాళ్ళు పని చేయించుకుని పోతున్నారుగాని దమ్మిడీ ముట్టజెప్పేవాళ్ళే కన్పించలేదు. పతివ్రతల్ని చూసినట్లు చూస్తున్నారు. నేను తినడానికి అలవాటు పడిన వాడిని వూపిరాడ్డం లేదనుకో. మరి అటువంటి పరిస్థితుల్లో నేను లంచాలు పుచ్చుకుంటున్నానని అందరికీ తెలియ చెయ్యడం ఎలా? నన్ను నేను నీతి బారి నుంచి రక్షించుకునే మార్గం ఏది? అని ఆలోచించి, ఆలోచించి చివరికి నా మీద నేనే కరపత్రం వేయించుకున్నాను. మళ్ళీ ఎవరితోనూ అనకు సిల్లీగా వుంటుంది..." అని కాసేపాగి "దాని ఫలితం బాగానే వుందిలే" అన్నాడు వేదాంతరావు సంతృప్తిగా.

## సీరియల్

"వర్షం కురిసిన రాత్రి" సీరియల్ చదివిన తరువాత ఈ ఉత్తరము వ్రాయకుండ ఉండ లేక పోతున్నాను. నవల ప్రారంభమునుండి ముగింపు వరకు కూడ చాల బాగుంది. కాని ఒక చోట మనోరంజన్ పాత్రచే పలికించిన మాటలే నన్ను చాల కలవర పెడుతున్నవి. అవి ఏమిటంటే "కోమలి నాకు చెల్లెలి లాంటిది" అని ఆ మాటలు మీరు అనిపించకుండ ఉన్నా బాగుండేది. పోని అనిపించారు మనోరంజన్‌కు కోమలికి పెండ్లి జరిపించకుండానైన ఉండాలి ఇతర దేశాల సంగతి నాకు తెలియదు కాని మనదేశములో చెల్లెలికి ఎంతో పవిత్ర స్థానము ఉన్నది ఎంత కరడు గట్టిన గుండె అయిన, ఎంతటి అఘాయిత్యము తలపెట్టి చూసిన పురుషుడైనా "నేను నీకు చెల్లెలిలాంటి దాన్ని" అంటే ఆమె కొరకు తన ప్రాణాన్ని అయినా అర్పించడానికి కూడ సిద్ధపడుతాడు. అలాంటిది మీరు చెల్లెలిలాంటి దాన్నే పెండ్లి చేసారు.

"చెల్లెలిలాంటిదే కాని చెల్లెలు కాదు కదా"

## ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

అని మీరు పావని పాత్రచే పలికించిన మాటలు ఘోరీ బాధ కలిగించేవిగా ఉన్నవి.

పల్లెటూళ్ళలో ఉన్నవారికి, ఇంట్లో నుండి కాలు బయట పెట్టని వారికి 'వర్తించవు నా మాటలు కాని గత్యంతరములేని పరిస్థితులలో బయటికి వెళ్ళే స్త్రీలకు ఏన్నో విషమ సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. ముఖ్యముగా దుండగులైన పురుషులను ఎదుర్కొనడం. నిస్సహాయి అయిన స్త్రీ తన మాన రక్షణకొరకు ఉపయోగించే ఒకే ఒక్క సాధనం "నేను నీ చెల్లెలిలాంటి దాన్ని" అని. కాని మీరు పావనిచే పలికించిన మాటలు ఉన్న ఒక్క సాధనాన్ని ముక్కలు చేస్తున్నవి.

పి. విజయకుమారి, (లక్సెట్ పేట్.)

* * *

'వర్షం కురిసిన రాత్రి' మీ పత్రికలో ఎందుకు ప్రచురించినారో తెలియదు. రచయిత్రి ఏభావమును పాఠకులకు తెలియచేయవలెనని వ్రాసిరి. మనోరంజన్ పావనిని ప్రేమించుట తప్పుకాదు. కాని పావని సుఖముకొరకు చెల్లెలిలాంటిది కోమలి అని చెప్పి కోమలినే పెళ్ళిచేసికొనుట ఎంతవరకు సబబుగా వుంటుంది ఆధునిక స్త్రీ ఉద్యోగరీత్యా అనేక ప్రదేశములలో మసలుచు సాటి ఉద్యోగస్థులతో అన్నయ్య అనిగాని, బాబాయి అనిగాని పిలుచుచు తన స్థానమును ఎదుటి వారికి తెలియచేయుచు జీవించుచున్నది ఈ నవల చదివిన పురుషులకు సాటి స్త్రీపైన ఎంతవరకు గౌరవ ముంటుంది. నా ఉద్దేశ్యములో పురుషుడు కీచకుడు అనికాదు. ఈనాడు చెడుకు త్వరగా గ్రహించుతున్నారే కాని మంచిని గ్రహించుట లెదుకదా, రచయిత్రి కథను చక్కని శైలితో వ్రాసి పాఠకులలో ఉత్సాహమును కలిగింప చేసిరి. కాని కథను ఎన్నుకున్న తీరు మాత్రముచాలా తక్కువ స్థాయిలో వున్నది.

ఐ వెంకటనారాయణ, (విజయవాడ)

* * *

30-6-78 నాటి మీ (మా) పత్రిక ముఖచిత్రం 'పుష్పవికాసం' చాలా ఆకర్షణీయంగా ఉంది.

'వర్షం కురిసిన రాత్రి' సీరియల్ అప్పుడే అయిపోయిందా ! అనిపించింది. సీరియల్ చాలా బాగుంది. 'ఉషారాణి' గారికి, చాలా కృతజ్ఞతలు, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు.

"చిలుకలు", 'ప్రేమాయణం' కథలు మమ్మల్ని ఎంతగానో ఆకర్షించాయి. నిజానికి దగ్గరగా ఉన్నాయి. ఇన్నిమంచి సీరియల్స్‌ను, కథలను అందజేస్తున్న మీ పత్రిక. ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూంటాము మేము ఉత్తరం వ్రాయుట ఇదే మొదటిసారి

ఓరుగంటి వెంకటలక్ష్మి, రమణ, సత్యసుబ్బలక్ష్మి (పేరూరు)

* * *


7-7-78న రాజ ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక ఏమి బాగాలేదు అని వ్రాస్తున్నందుకు చింతిస్తున్నాము. చిత్రపు హనుమంతరావ్ గారి పద్మావతి పెళ్ళి సీరియల్ ప్రారంభములోనే మమ్మలనెంతగానో ఆకట్టుకొన్నది.

పుల్లారెడ్డి, రవికుమార్, ప్రకాశ్ రెడ్డి, శారదా, సావిత్రి, (పంగిమూరు)

### ఈ నాటి వనితా లోకం

ఈ వారం పత్రికలో (7-7-78) మీరు ప్రచురించిన వనితాలోకం ఏ. రేవతి(హైదరాబాదు) గారి "స్కూళ్లు తెరిచారంటే భయం" చాలాబాగుంది కాని, రేవతి గారు వాస్తవ పరిస్థితులను చిత్రీకరించిన విధముగా ఇబ్బందులు పడుటకు కారణము ఎవరు ? విద్యావిధానమా ? తల్లితండ్రులా ? లేక ఉపాధ్యాయులా ?


డి. నాగమణి, (గాజులరేగ)




Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

# సత్యం...మధురం...సుందరం

## కొత్త 3-బ్యాండ్ల ఫిలిప్స్ ఫిలెటా




**అది కూడా తక్కువ ధరలో రూ 325/-* మాత్రమే**

అవును పూర్తిగా నిజం!
3-బ్యాండ్ల ట్రాన్సిస్టర్ 325/-*
రూపాయలకే అది కూడా ఫిలిప్స్
తయారీ! కొత్త 3-బ్యాండ్ల ఫిలెటా
ఎంత మధురమైన ధ్వని ఎంత
ఆకర్షణ..అన్నిటిలోనూ ఉత్తమమైనది!
వీటన్నిటితోపాటు ఈ ప్రత్యేకతలు కూడా

- డేంపింగ్ డయోడ్—శక్తివంతమైన బలహీనమైన స్టేషన్లు కూడా స్పష్టంగా విన్పించేందుకు
- స్టెబిలైజింగ్ డయోడ్—తక్కువ శక్తిగల బ్యాటరీపై కూడా చక్కగా విన్పించేందుకు
- బ్యాటరీ లేదా కరెంటుపై కూడా పనిచేస్తుంది
- 1500 mW ధ్వని అవుట్‌పుట్

మీరు కోరుకునే చక్కని ధ్వని మీకు అందుతోంది
మీ దగ్గరలోని ఫిలిప్స్ విక్రేత వద్దకు వెళ్లండి
చూడండి, వినండి, ఆనందించండి అప్పుడే నాపక్కాని
వెళ్లండి మీతోపాటు ఒక ఫిలిప్స్ ఫిలెటా సెట్

**సర్వశ్రేష్ఠమైనదానినే మీరు పొందాలని మా వాంఛ**

* సిఫారసు చేయబడ్డ
వెల ఎక్సైజ్ డ్యూటీతో సహా.
స్థానిక పన్నులు అదనం.

# ఫిలిప్స్

## ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

### హైదరాబాదు

షా రేడియో అండ్
ఎలక్ట్రికల్
కార్పొరేషన్,
బ్యాంక్ వీధి,
సుల్తాన్ బజార్.

మెలడీ
అబిడ్ రోడ్

మూర్తి అండ్ సన్స్
స్టేషన్ రోడ్,
నాంపల్లి స్క్వేర్

బైవెల్ కార్పొరేషన్
సూపర్ బజారు కెదురుగా
నాంపల్లి స్టేషన్‌రోడ్

శ్రీ ప్రతాప్
ఎంటర్‌ప్రయిజస్
సెయింట్
మేరీస్ రోడ్
రెడ్‌క్రాస్ హవుస్

యూనివర్సల్
ట్రేడింగ్ అండ్
రేడియో హవుస్.
రాష్ట్రపతి రోడ్

### సికిందరాబాదు

ఎమ్‌సన్
ఇంజినీరింగ్
కార్పొరేషన్
రాష్ట్రపతి రోడ్

జనరల్ రేడియో
అండ్ ఎలక్ట్రిక్
సర్వీస్,
రాష్ట్రపతి రోడ్

### మహబూబ్ నగర్

శ్రీ తిరుమల
ట్రేడింగ్ కో.
పాత బస్‌స్టాండ్

### కరీంనగర్

కరీంనగర్ రేడియో
హవుస్ క్లాక్ టవర్
దగ్గర

### కాకినాడ
### రాజమండ్రి

నేషనల్ సౌండ్
ఇంజినీరింగ్
వర్క్స్,
మెయిన్‌రోడ్

### విశాఖపట్నం

వైజాగ్ రేడియో కో
మెయిన్‌రోడ్

ఆంధ్ర ఎలక్ట్రానిక్స్
దొండపర్తి

### విజయనగరం

విజయా ఎలక్ట్రానిక్స్
మెయిన్‌రోడ్

### ఏలూరు

సిటీ ఎంపోరియమ్
స్టేషన్ రోడ్, పవర్‌పేట

### గుంటూరు

విజయ అండ్‌కో.
మెయిన్ రోడ్

పద్మ అండ్ కో.
మెయిన్ రోడ్

### విజయవాడ

విజయ అండ్ కో
ఏలూర్ రోడ్

సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్
ఏలూర్ రోడ్

### తణుకు

ఎలక్ట్రికల్
ఎంపోరియమ్
రాష్ట్రపతి రోడ్

### అనంతపూర్

వాసవి జనరల్ ట్రేడర్స్
సుభాన్ రోడ్

### శ్రీకాకుళం / అనకాపల్లి

వైజాగ్ రేడియో కో.
ట్రంక్‌రోడ్

### నెల్లూరు

సాయినాథన్ అండ్ కో
ట్రంకురోడ్

బాబు ఎలక్ట్రానిక్స్
కావు వీధి

### గుంతకల్

వాసవి జనరల్ ట్రేడర్స్
పోస్ట్ బాక్స్ 22

### కడప

మునగ ఏజన్సీస్
యస్ ఎఫ్ సాహెబ్ వీధి

CAS PR 6 TE 78

THE INSTITUTE OF ENGLISH STUDIES

మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాక్కం, మద్రాసు 600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)

## "ఆంగ్లము స్వర్గద్వారము"

మరణము (Death), ఉన్నతులు-అధములు (The high and low) చిన్నవారు-పెద్దవారు (The young and the old) అను ఏ విధమైన వ్యత్యాసమును చూడకుండ ఎవరినైననూ ఏ సమయములోను తన చల్లని చేతులలో ఇముడ్చుకొనును దాని పిదప, వారి పుణ్య పాప కృత్యములకు తగినట్లు "స్వర్గము, నరకము" మొదలగు స్థలములకు గొనిపోబడుదురని తలంచుచున్నారు

స్వర్గము ఫలరకపు పం వృక్షములు (Orchards) ప్రకాశించువారు లేక విరివిగా పడియుండు స్థలము కంటికింపైన నందన వనములు (Colourful flower gardens) స్వచ్ఛమైన సెలయేళ్ళు (Streams), ఇటువంటి వానితో ఒక ఇంద్ర సభ అచట రంభ, తిలోత్తమ, ఊర్వశి అనెడు నాట్య సుందరాంగులు ఉండెదరు సోమపానము (అతి మత్తునెక్కించు మధుపానము - Highly intoxicating liquor) త్రాగుచూ, వారి నాట్యమును చూచి ఆనందించవచ్చునట నిజముగా ఇట్లే స్వర్గముండునేనిచో నేను మరణించిన పిదప ఈ స్వర్గము నాకు వలదు

నరకము చిత్రవధ చేయబడు స్థలము పాపాత్ములొకనిని విష సర్పములు కాటు వేయుచునే ఉండును మరొకనిని ఘోరాగ్నిలో కాల్చుచునే యుండురు ఇంకొకని కంఠమును కత్తితో కోయుచునే యుందురు అలవాటు పడినచో, ఇది చిత్రవధలగానే తోచవు ఇదియే నరకమనినచో ఈ భూలోకమున కంటెను నరకమే ఎంతో మేలై నదగుచున్నది ఈ భూలోకములో పాము ఒకసారి కాటేసిననే మనిషి లేడు ఒకసారి అగ్నిలో వేసిన మనిషియైనాశనమగుచున్నాడు కోసిన పిదప మరల కోయుటకు కంఠము ఉండునా?

స్వర్గమును, నరకమును గురించి ఇటులంతయు వాగుచున్నారే "ఇటులనే ఉన్నవి నేను చూచితిని" అని ఎవరైనను గుండెపై చేయివేసి చెప్పనిమ్ము చూచెదము.

పుణ్యకార్యమునకు సన్మానింపబడువారిని, పాప కార్యమునకు తగిన శిక్షననుభవించువారిని ఈ లోకములోనే కనులారా కాంచుచున్నాము అటులుండగా అపరిచిత స్థలములకు కొనిపోయే ఈ కార్యములను చేయ తీరవలెనను స్థితి భగవంతునికి లేదనుట తేటతెల్లము

ఆలోచనను పురికొల్పునట్లుగా, ఏదైన చెప్పిన ప్రజలు వాటిని ఒప్పుకొన లేరెల్లెదరు కావున దేశమునందు ప్రబలిన భావములను "భక్తి" అను ముసుగులో, సినిమా, కాలక్షేపమువంటి వానిద్వారా వ్యాపింపజేసిన ప్రజలు స్వాగతము పలికెదరు వారినుండి డబ్బు గుంజి ధనవంతులు కావచ్చును కావుననే, "సూది బెజ్జములో ఒంటెయు దూరవచ్చును కాని, ధనవంతులకు స్వర్గములో స్థలములేదు" అను భావము స్థిరపడినది (Biblical saying preaching socialism)

ఈ సందర్భములో ప్రాజ్ఞులు కొందరి జీవిత చరిత్రల నుండి (Biographies) ఒకటి, రెండు సంఘటనలను జ్ఞప్తికి తెచ్చుకొనుచున్నాను

"గ్రీకురాజు యుల్లిసిస్, నా ఆయువు ఇంకను ఒక నిమిషమే అనిన ఆ ఒక నిమిషములో ఏమి క్రొత్తగా తెలిసికొన వీలగునో దానిని తెలిసికొన ప్రయత్నించెదను, అనెను భారత దేశపు వాస్తుశాస్త్రవేత్త, డాక్టరు విశ్వేశ్వరయ్య తన 101-వ వయస్సులో, మరణించు సమయములో ఆంగ్లములో, అపుడు క్రొత్తగా అంగీకరించబడిన పదములలో తన ఏకాగ్రతను నిలిపెనట'

కావున, తెలివికి, ఆలోచనకు ఎచట స్థలమున్నదో, ఆ స్థలమునే, నేను, "స్వర్గము" అని అభిప్రాయపడెదను. ఆంగ్లభాష తనలో సకలశాస్త్ర గ్రంథములను కలిగియుండుటచే సంపూర్ణమైన ఆంగ్లభాషా జ్ఞానము, తెలివిని పెంపొందించుటతో, చక్కని ఆలోచనకు దారి తీయును

కావున, ఆంగ్లము "స్వర్గద్వారము"

G. SHANMUGASUNDARAM